సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 14 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 23
| పేజీలు 10+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్లపాడ్యమి మ.2.22, అనూరాధ తె.4.23 వర్జ్యం. ఉ.8.05 నుంచి ఉ.9.43 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.22 నుంచి 9.07 వరకు, తిరిగి రా.10.27 నుంచి 11.18 వరకు

# ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ తట్ట బుట్ట

● కాంగ్రెస్ నిష్క్రమించే సమయం ఆసన్నమైంది ● ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదు

● వారికీ ఆ విషయం తెలుసు ● బఘేల్‌కు సొంత స్థానంలోనే ఓటమి తప్పదు ● అబద్ధపు వాగ్దానాలతో జనాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ● ప్రధాని మోడీ నిశిత విమర్శలు



ఛత్తీస్‌గఢ్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో కసరత్తులు చేస్తోంది. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ఆ పార్టీపై బీజేపీ నేతలు ఎన్నో ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీ అయితే మొదటి నుంచే ప్రతి విషయంలోనూ కాంగ్రెస్ పార్టీని తప్పు పట్టుతూనే ఉన్నారు. తాజాగా ఆయన మరొకసారి కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ఛత్తీస్‌గఢ్‌లోని ముంగేలి జిల్లాలో నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ ప్రభుత్వంపై మోడీ నిప్పులు చెరిగారు.

6లో




# కాంగ్రెస్ వాగ్దానాలు బూటకం

## ఆ పార్టీ మాటలు నమ్మితే అధోగతే

● ధరణి స్కీంపై అసందర్భ ప్రేలాపనలు ● బంగాళాఖాతంలో వేస్తామని వెటకారమా ● బుద్ధిహీనుల మాటలు అవి ● గతంలో అధికారం వెలగబెట్టి ఒరగపెట్టింది ఏమిటి ● ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర ● అడ్డదారుల్లో అధికారం కోసం కుయుక్తులు ● ఓటు వేసే ముందు ఆలోచించండి ● ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

3లో



కూటమిలో భాగంగా ఎన్నికల సన్నద్ధతలో కీలక పాత్ర పోషించే మినీ మేనిఫెస్టోని ఇరు పార్టీలు ఇవాళ ప్రకటించాయి. 11 అంశాలతో కూడిన ఈ మేనిఫెస్టో ప్రజాకర్షకంగా ఉంది. వాటిల్లో టీడీపీ ప్రతిపాదించిన 6 పథకాలకుతోడు జనసేన సూచించిన 5 పథకాలను మేనిఫెస్టోలో చేర్చారు. టీడీపీ-జనసేన కూట మిలో భాగంగా ఎన్నికల సన్నద్ధతలో కీలక పాత్ర పోషించే మినీ మేనిఫె స్టోని ఇరు పార్టీలు ప్రకటించాయి.

2లో

# బీసీలకు రక్షణ చట్టం

● అమరావతే రాజధానిగా కొనసాగింపు ● సూక్ష్మ, చిన్న, మధ్య తరహా అంకుర సంస్థల ఏర్పాటుకు రూ. 10 లక్షల వరకూ రాయితీ ● 11 అంశాలతో టీడీపీ -జనసేన మినీ మేనిఫెస్టో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




రోజుకో గ్యారంటీ గురించి చెబుతారేమో...




3లో

# దాడి ఘటనలు కుట్రలో భాగమే

● ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా ఉన్న రాష్ట్రాల్లో ఇవి సాధారణమే ● రాజకీయ లబ్ధి కోసం ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కుట్రలు ● ఏపీలో కోడి కత్తి, బెంగాల్లో మమతా బెనర్జీ కాలికి గాయం, కొత్త ప్రభాకర్ రెడ్డి, గువ్వల బాలరాజుపై దాడి ఘటనలు కుట్రలో భాగమే ● కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడికి సంబంధించిన వివరాలు ఎందుకు వెల్లడించలేదు ● టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

# డిసెంబర్ 3న రాష్ట్రం పింక్ మయం




3లో

## తెలంగాణలో గులాబీ జెండా ఎగరబోతోంది

## ఈ గోల్ మాల్ కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

● కేసీఆర్‌కు అండగా నిలవాలని ప్రజలు నిర్ణయానికి వచ్చారు ● బ్యాలెట్ బాక్స్‌లో ఫలితాలు భద్రం ● బిఆర్ఎస్‌కే తీర్పు అనుకూలం ● గోల్ మాల్ కాంగ్రెస్‌ను జనం నమ్మరు ● ప్రజలు ఎప్పటికీ కేసిఆర్‌కి అండ ● కాంగ్రెస్ చేసిందేమి లేదు రాష్ట్ర మంత్రి కేటీఆర్

# తెలంగాణోళ్లను హేళన చేశారు




3లో

● అనేక విధాలుగా సూటి పోటి మాటలన్నారు ● తెలంగాణలో ధీటుగా నిలిపింది ఒకే ఒక్కడు కేసీఆర్ ● గట్టు రామచందర్‌రావు నాయకత్వంలో చేరిన పలువురు ● బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం వైయస్సార్‌టిపి క్యాడర్ కృషి చేయాలి మంత్రి హరీష్‌రావు పిలుపు

# సైకోలను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే

వైసీపీ నేతలు దాడులు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

2లో





2లో

# బీఆర్ఎస్‌కు కొప్పుల వెలమలు మద్దతు

● బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరిన అధ్యక్షుడు గొల్లు బాబురావు
● తెలంగాణలో అందరూ మావారే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



# బాలల హక్కుల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన హోంమంత్రి తానేటి వనిత

కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత చేతుల మీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. సోమవారం హోం మంత్రి క్యాంవు కార్యాలయంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాలల హక్కులను పరిరక్షించాలని ఉద్దేశంతో అమ్మ ఒడి, నాడు నేడు, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, గోరుముద్ద, సంపూర్ణ పోషణ, కళ్యాణమస్తు, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ క్లాసులు వంటి అనేక సంక్షేమ, అభివృఎద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా బాలల కొరకు మాత్రమే అమలు చేస్తున్నారని తెలిపారు.

వివిధ సంక్షేమ కార్యక్రమాలు బాల బాలికలు అందరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించి తద్వారా జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.

నవంబర్ 14 నుండి 20 వరకు కూడా రాష్ట్రవ్యాప్తంగా సుస్థిర అభివృఎద్ధి లక్ష్యాలు సాధిద్దాం బాలల హక్కులను పరిరక్షిద్దాం అన్న నినాదంతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా అవి పొందే విధంగా కృఎషి చేస్తామని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు రక్షణ చట్టం

- అమరావతే రాజధానిగా కొనసాగింపు ● సూక్ష్మ, చిన్న, మధ్య తరహా అంకుర సంస్థల ఏర్పాటుకు రూ. 10 లక్షల వరకూ రాయితీ ● 11 అంశాలతో టీడీపీ -జనసేన మినీ మేనిఫెస్టో



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమిలో భాగంగా ఎన్నికల సన్నద్ధతలో కీలక పాత్ర పోషించే మినీ మేనిఫెస్టోని ఇరు పార్టీలు ఇవాళ ప్రకటించాయి. 11 అంశాలతో కూడిన ఈ మేనిఫెస్టో ప్రజాకర్షకంగా ఉంది. వాటిల్లో టీడీపీ ప్రతిపాదించిన 6 పథకాలకుతోడు జనసేన సూచించిన 5 పథకాలను మేనిఫెస్టోలో చేర్చారు. టీడీపీ-జనసేన కూటమిలో భాగంగా ఎన్నికల సన్నద్ధతలో కీలక పాత్ర పోషించే మినీ మేనిఫెస్టోని ఇరు పార్టీలు ఇవాళ ప్రకటించాయి. 11 అంశాలతో కూడిన ఈ మేనిఫెస్టో ప్రజాకర్షకంగా ఉంది. వాటిల్లో టీడీపీ ప్రతిపాదించిన 6 పథకాలకుతోడు జనసేన సూచించిన 5 పథకాలను మేనిఫెస్టోలో చేర్చారు. మాజీ మంత్రి, టీడీపీ నేత యనమల రామకృఎష్ణుడు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా స్టార్టప్ సంస్థల ఏర్పాటుకు రూ. 10లక్షల వరకూ రాయితీ, ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు, అమరావతే రాజధానిగా కొనసాగింపు, పేదలకు ఉచిత ఇసుక, కార్మిక సంక్షేమం వంటివి కొత్తగా మినీ మేనిఫెస్టోలో చేర్చారు. దీనిని సూపర్ సిక్సా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం - జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ తొలి భేటీ సోమవారం ముగిసింది. సంక్షేమంతో కూడిన అభివృఎద్ధే ప్రధాన అజెండాగా టీడీపీ -జనసేన మేనిఫెస్టోపై భేటీలో కమిటీ చర్చించింది. మేనిఫెస్టో కమిటీ సభ్యులుగా టీడీపీ నుంచి యనమల రామకృఎష్ణుడు, అశోక్ బాబు, పట్టాభి, జనసేన నుంచి వరప్రసాద్, ముత్తా శశిధర్, శరత్ కుమార్ ఉన్నారు. భేటీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఇరు పార్టీల నేతలు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నుంచి 6 అంశాలు, జనసేన నుంచి ప్రతిపాదించిన 5 అంశాలను చేర్చి ఉమ్మడిగా 11 అంశాలతో కూడిన మినీ మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు తీసుకుని పూర్తి స్థాయి మేనిఫెస్టోను రూపొందించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తెలుగుదేశం - జనసేన ఉమ్మడి మేనిఫెస్టో అంటే తప్పనిసరిగా అమలవుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని ఇరు పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పించే పథకాల ద్వారా యువతకు నమ్మకం కలిగించి ధైర్యం చెప్పే అంశాలను మినీ మేనిఫెస్టోలో ప్రతిపాదించామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం - జనసేన కూటమి ఘన విజయం సాధిస్తుందని నేతలు ధీమా వ్యక్తం చేశారు.

**మినీ మేనిఫెస్టోలో చేర్చిన అంశాలివే :** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా అంకుర సంస్థల ఏర్పాటుకు రూ. 10 లక్షల వరకూ రాయితీ. ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు. అమరావతే రాజధానిగా కొనసాగింపు. పేదలకు ఉచిత ఇసుక, కార్మిక సంక్షేమం. అసమానతలు తొలిగిపోయి ఆర్థిక వ్యవస్థ బాగుపడేలా ప్రణాళికల రూపకల్పన. బీసీలకు రక్షణ చట్టం తీసుకురావడం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి బయటకు తీసుకువచ్చే విధానాలపై నిర్ణయం. రద్దు చేసిన సంక్షేమ పథకాలపై పునఃపరిశీలన వంటివి ఉన్నాయి.

**కమిటీ ఏర్పాటు చేసిన పవన్ :** జనసేన తెలుగుదేశం పార్టీల మధ్య నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణకు జనసేన పక్షాన పవన్ కళ్యాణ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఉభయ పక్షాల సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణను- 'పాయింట్ ఆఫ్ కాంటాక్ట్' గా నియమితులైన వారు సమన్వయపరచాలని ఆయన సూచించారు. క్షేత్ర స్థాయిలో చేపట్టే కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకువెళ్లడంపై చర్చించారు. ఇరు పక్షాల నేతలు నియోజకవర్గ ఆత్మీయ సమావేశాలలో శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 17వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయిలో జరగబోయే ఇంటింటికీ కార్యక్రమం విస్తృతం గా చేపట్టాలని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారంటీ, ఓటర్ లిస్ట్ పరిశీలన అంశాలను విజయవంతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించామన్నారు.

# సంక్షేమంతో దూసుకెళ్తున్న జగనన్న ప్రభుత్వం

**: హెూంమంత్రి తానేటి వనిత**

కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి సంక్షేమం, అభివృఎద్ధిలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగ్రామిగా నిలిపిన సంక్షేమాభివృఎద్ధి సారధి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం 160వ రోజు కొవ్వూరు మండలం దొమ్మేరు, పెనకనమెట్ట గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులతో కలిసి హోంమంత్రి విస్తృఎతంగా పర్యటించారు. చిన్నారులు, మహిళలు, వృఎద్ధులు, వికలాంగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారి కుటుంబాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని కుటుంబ సభ్యులకు వివరించారు. గడప గడపకు కార్యక్రమంలో అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ.. హోంమంత్రికి హారతులతో ఆహ్వానాలు పలికారు. సోమవారం ఉదయం దొమ్మేరు లో జగనన్న లే అవుట్-1 లో ప్రారంభించగా రాత్ర పెనకనమెట్ట వరకూ కొనసాగించారు. పెనకనమెట్ట గ్రామంలో లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి గ్రామంలో గడప గడపకు కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి హోం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తానేటి వనిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా జరగనన్ని విద్యా సంస్కరణలు మన రాష్ట్రంలో జరిగాయన్నారు. వైద్య రంగంలో వినూత్న మార్పులు తీసుకొస్తూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబాన్ని కి ఉచితంగా వైద్యాన్ని అందించామన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.



ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొం దించారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా 100 శాతం సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

ఈ నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమంపై ముద్రించిన బుక్లెట్ అందిస్తూ ప్రతి కుటుంబానికి అంకెలతో సహా వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను హోంమంత్రి తానేటి వనిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెరవేరనున్న పల్నాడు ప్రజల కల వరికపూడిసెల ఎత్తిపోతల



- 15 న వరికాపూడిశాల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి
- ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి , ఎంపీ లావు. శ్రీ కృష్ణ దేవరాయలుని అభినందిస్తున్న పల్నాడు ప్రజలు ● ఎత్తిపోతల పనులు త్వరలో ప్రారంభం అవుతుండటంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న మాచర్ల, వెల్దుర్తి, బొల్లాపల్లి రైతులు

మాచర్ల, సూర్య బ్యూరో ప్రతినిధి : పల్నాడు జిల్లాకు చివరి ప్రాంతం తెలంగాణకు సరిహద్దు నియోజకవర్గం మాచర్ల నియోజకవర్గం వెనుకబడ్డ మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటికి కొన్ని మండలాలు కరువు కటాకలతో అల్లాడుతున్నాయి. మాచర్ల నియోజకవర్గంలోని మాచర్ల, వెల్దుర్తి, దుర్గి మండలంలోని కొన్ని ప్రాంతాలు గుక్కెడు నీటి కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి పొలాలు ఉన్న సాగునీరు లేక ఉన్న పొలాలను సైతం బిడుభూములుగా మారాయి ఈ ప్రాంతంలో వెయ్యి అడుగులు వేసిన ఒక్క బోరు కూడా ఈ ప్రాంతంలో పడనే పడదు ఇలాంటి కరువు ప్రాంతాన్ని శాస్యశ్యామలంగా మార్చాలన్న ఆలోచన మన పల్నాడు రామక్రిష్ణులకు తట్టింది ఎలాగైనా ఈ ప్రాంతాన్ని శాస్యశ్యామలం చేసి ఈ ప్రాంతంలో కరువుని పూర్తిగా అదిగమించాలని సిద్దపడ్డారు మన మాచర్ల శాసనసభ్యులు, పల్నాడు జిల్లా అభివృఎద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృఎష్ణరెడ్డి పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృఎష్ణదేవరాయలు. ఈ ప్రాంతంలో శాస్యశ్యామలంగా తాగునీరు సాగునీరు అందలి అంటే వరికపూడిసెల ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే రైతులు, ప్రజలు సైతం సుబిక్షంగా ఉంటారని భావించి వరికపూడిశాల ప్రాజెక్ట్ ఎత్తిపోతల విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి దృఎష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వరికవుడిశాల ఎత్తిపోతల పథకం ద్వారా పల్నాడు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని భావించిన ముఖ్యమంత్రి రామకృఎష్ణుల విజ్ఞప్తి మేరకు వెంటనే నిధులను ప్రాజెక్ట్ నిర్మాణానికి కేటాయించడం జరిగింది. దశాబ్దాల పల్నాడు ప్రజల రైతుల చిరాకల వాంఛ వరికవుడిశాల ఎత్తిపోతల నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం అవుతుండడంతో పల్నాడు ప్రాంతంలోని రైతులు ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 15న స్వయంగా రాష్ట్రా ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి మాచర్ల నియోజకవర్గంలో పర్యటించి ఈ ఎత్తిపోతల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని అనుమతులను ఇప్పటికే ఇటు రాష్ట్ర ప్రభుత్వం తరవున పిన్నెల్లి.

రామకృఎష్ణరెడ్డి కేంద్రప్రభుత్వానికి సంబంధించి పల్నాడు జిల్లా ఎంపీ లావు. శ్రీకృఎష్ణదేవరాయలు అన్ని అనుమతులను ఇప్పటికే తీసుకొని వచ్చి ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు గ్రీన్ సిగ్నల్ కూడా ఇవ్వడం జరిగింది. వాస్తవానికి పల్నాడు ప్రజల సధాకబాధాకలు తెలుసుకున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి గోదావరి, పెన్నా నదుల అనుసంధనంలో భాగంగా ప్రతిపదించిన దొమ్మర్ల గొంది ఎత్తిపోతల పథకానికి అప్పట్లో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి శంకుస్థాపన కార్యక్రమన్ని చేపట్టి ఈ ఎత్తిపోతల పథకానికి కొంత నిధులను కూడా కేటాయించడం జరిగింది. వైఎస్ఆర్ అకాల మరణం తరువాత ఈ ప్రాజెక్ట్ పనులు పట్టించుకున్న నాధుడే లేదు అంతకముందు 1996 లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన శిలఫలకం వేసారే తప్ప ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఎటువంటి ప్రక్రియ జరగలేదు. తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఈ ప్రాంతంలోని రైతులు, ప్రజల పరిస్థితి గురించి పిన్నెల్లి సోదరులు పిన్నెల్లి. రామకృఎష్ణరెడ్డి, పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి, పల్నాడు జిల్లా పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృఎష్ణదేవరాయలు ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి దృఎష్టికి తీసుకువెళ్లటంతో జగన్ ప్రభుత్వం స్పందించింది. గతంలో ఉన్న ప్రాజెక్ట్ పేరును మర్చి ఈ పథకానికి వైఎస్. జగన్ ప్రభుత్వం వైఎస్ఆర్ పల్నాడు కరువు నివారణ ప్రాజెక్ట్ గా నామకరణం చేసి ఈ మేరకు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది దీనికి సంబంధించి ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి జలవనరుల శాఖ ప్రధాన కార్యదర్శి ఆదిత్య నాథ్ దాస్ ఈ మేరకు జిఓను కూడా జారీ చేసి క్యాలెండర్ ను విడుదల చేశారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని నాగార్జున సాగర్ రిజర్వాయర్‌పై వరికవూడిసెల ఎత్తిపోతల నిర్మాణానికి ప్రభుత్వం వునుకోవడంతో ఈ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే మాచర్ల నియోజకవర్గంలో అదనంగా ముప్పై వేల హెక్టర్లకు సాగునీరు అందించవచ్చని ప్రభుత్వం భావిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ప్రజలకు అందుబాటులోకి వస్తే మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి, ప్రకాశం జిల్లాలోని వుల్లలచెరువు ప్రాంతాలు శాస్యశ్యామలం అవుతాయి. ఈ ప్రాంతాలలో సాగునీటి సమస్యతో పాటు ప్రజల దాహర్తి కూడా తీరే అవకాశం ఉంది. ఏది ఏమైనా పల్నాడు ప్రజల చిరకాల వాంఛ వరికవుడిశాల పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలు, రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# కొప్పుల వెలమలు బీఆర్ఎస్‌కు మద్దతు

- బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరిన అధ్యక్షుడు గొల్లు బాబురావు ● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందరివాడు
- ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అందరూ మావారే ● కొప్పు వెలుమలు మా బంధువులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ చెందిన కొప్పు వెలమ సామాజిక వర్గానికి చెందిన అసోసియేషన్ అసోసియేషన్ బీఆర్ఎస్ కు మద్దతు ప్రకటించింది. కొప్పు వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొల్లు బాబురావు నేతృఎత్వంలో కూకట్పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావుకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఐదో ఫేస్ లో ఏర్పాటు చేసిన కొప్పు వెలమ సంక్షేమ సంఘం ప్రధాన నాయకులు మాధవరం కృఎష్ణారావు కు పూర్తి మద్దతు ప్రకటించారు. కొప్పు వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొల్లు బాబురావు, గౌరవ అధ్యక్షులు సోనేని డి ఎల్ ఎన్ భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి వ్రీ ప్రభాకర్ రావు, కోశాధికారి చింతల అప్పారావు,పాపి నాయుడు, హరి, ప్రసాద్, నాయుడు పృఎద్వి సింహాచలం, మద్దు సురేష్ ల సమక్షంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొప్పు వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృఎష్ణారావును సత్కరించారు. ఈ సందర్భంగా కొప్పు వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొల్లు బాబురావు, ప్రధాన కార్యదర్శి వ్రీ ప్రభాకర్ రావులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ప్రాంతానికి విచ్చేసి హైదరాబాద్ నలుమూల ఉంటున్న కొప్పు వెలమలు అందరూ భారత రాష్ట్ర సమితికి మద్దతు ప్రకటించాలని కోరారు.



తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ ప్రత్యేక పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్ర ఏర్పడేంతవరకు అవిశ్రాంతంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృఎద్ధి చెందుతుందని అందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధి ఎంతో అభివృద్ధి చెంది ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వచ్చి హైదరాబాదులో నివాసం ఉంటున్న ప్రజానీకానికి రక్షణ కవచంగా ఉండే విధంగా వసతులు ఏర్పాటు చేశారని కొనియాడారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు ఆధ్వర్యంలో ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యాయని అందులో కొప్పు వెలమలకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు చేసిన కృఎషి ఎంతో గొప్పది అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నివాసం ఉండే కొప్పు వెలమలు బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృఎష్ణారావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు మాధవరం కృఎష్ణారావు అని కొనియాడారు. కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృఎష్ణారావు మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానం మొదలైనప్పటి నుండి కొప్పు వెలమలు తన వెంటే ఉన్నారని అన్నారు. కొప్పు వెలమల తోపాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారు ఎవరైనా వారి నేను అతిథులుగా గౌరవిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృఎద్ధి సంక్షేమ పథకాలు జరుగుతున్నాయని ఆ పథకాలను కొనసాగిస్తూ భవిష్యత్తులో తెలంగాణ మరింత అభివృఎద్ధి చెందడంతో పాటు హైదరాబాద్ మహానగరం ప్రపంచంలోనే ఓ అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ ఐటి వురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కృఎషి చేస్తున్నారని తెలిపారు. అభివృఎద్ధికి పూర్తి మద్దతు తెలిపే ఇతర ప్రాంతాల నా సోదరీ సోదరీమణులకు ప్రత్యేకించి కొప్పు వెలమ సామాజిక వర్గానికి ప్రత్యేకంగా కృఎతజ్ఞతలు తెలిపారు.

# సైకోలను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : కర్నూలు జిల్లా కొలిమిగుండ్లలో తెలుగు యువత అధికార ప్రతినిధి మంద విజయ్గోపాల్పై దాడిని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు దాడులు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. విజయ్ గోపాల్ను చెప్పులతో కొట్టిన వైసీపీ సైకోలను అవే చెప్పులతో ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. పాలక పార్టీ నేతలు ఫ్యాక్షనిస్టుల కంటే ఘోరంగా దాడులు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని లోకేశ్ నిలదీశారు. బాధితులపైనే రివర్స్ కేసులు బనాయించడం సిగ్గుచేటని ఈ సందర్భంగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇసుక టెండర్ల విధానం మరో పెద్ద కుంభకోణం

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో జరుగుతున్న ఇసుకు కుంభకోణంలో ఏపీ సీఎం జగన్ వాటా రూ.50వేల కోట్లయితే వెంకటరామిరెడ్డి వాటా ఎంత ? అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు. దొంగ వే బిల్లో రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్నారంటూ నక్కా ఆనంద్ బాబు ఆధారాలు బయటపెట్టారు. కలకత్తా నుంచి రహస్యంగా నడిపిన ఇసుక టెండర్ల విధానం మరో పెద్ద కుంభకోణమని నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల పొట్ట గొట్టి మరీ వేల కోట్లు ఇసుక ద్వారా దోచుకున్నారన్నారు. ఇసుక కుంభకోణం డబ్బుతోనే వచ్చే ఎన్నికలకు వెళ్లాలని జగన్ చూస్తున్నాడని పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై నోరు ఎందుకు మెదపడం లేదు?

**మాజీ మంత్రి కేఎస్ జవహర్**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎస్సీ వర్గీకరణపై సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎందుకు నోరు మెదపడంలేదని మాజీ మంత్రి కేఎస్ జవహర్ సూటిగా ప్రశ్నించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు జగన్ రెడ్డి పూర్తి వ్యతిరేకం. వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చినా ఎందుకు దానిపై జగన్ రెడ్డి స్పందించడం లేదు? దళితుల చిరకాల వాంఛ అయిన వర్గీకరణకు జగన్ అడ్డంకులు సృఎష్టిస్తున్నారు. ఈ అంశంపై నాలుగున్నరేళ్లలో ఒక్కరోజు కూడా స్పందించలేదు. సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యమవుతుంది. మాదిగ, మాల, రెల్లి కార్పొరేషన్ కు ఒక్క రూపాయి కూడా జగన్ ప్రభుత్వం కేటాయించలేదు.వచ్చే ఎన్నికల్లో జగన్ కు బుద్ధి చెప్పేందుకు ఎస్సీలు సిద్ధమయ్యారన్నారు.

# వీజేఎఫ్ సభ్యత్వ రెన్యువల్ గడువు పెంపు

- ఈ నెల 16వరకూ దరఖాస్తుల స్వీకరణ

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : వైజాగ్ జర్నలిస్టు ఫోరమ్ (వీజేఎఫ్) సభ్యత్వ రెన్యువల్ గడువు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మరో మూడు రోజులు పొడిగింపు చేస్తున్నట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ బాలకృఎష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16(గురువారం) సాయంత్రం ఐదు గంటల వరకూ దరఖాస్తుల స్వీకరణ వుంటుందని పేర్కొన్నారు. మరోసారి గడువు పొడిగించబడదని స్పష్టం చేశారు. ఇప్పటివరకూ సుమారు 430 మంది సభ్యులు రెన్యువల్ దరఖాస్తును సమర్పించారని తెలిపారు. మిగిలిన వారు ఈ మూడు రోజులలో తమ దరఖాస్తులను అందించాలని కోరారు.వైజాగ్ జర్నలిస్టు ఫోరమ్ (వీజేఎఫ్) సభ్యుల జాబితాను అక్టోబర్ 20 వ తేదీన డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ కార్యాలయం నోటీస్ బోర్డు లో ప్రదర్శించిన సంగతి సభ్యులకు తెలిసిన విషయమేనని పేర్కొన్నారు.సదరు జాబితా నందు వున్న సభ్యులు అందరూ బై-లా అనుగుణంగా వారి యొక్క సభ్యత్వాల వునరుద్ధరణకు గాను వారి పత్రములను జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారిచే నియమించబడిన కమిటీ సభ్యుల పరిశీలన నిమిత్తము తే 16-11-2023 ది లోవుగా వీజేఎఫ్ నందు సమర్పించగలరని విజ్ఞప్తి చేశారు.

# జగనన్న ప్రగతి పథం పోస్టర్ విడుదల

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : స్థానిక బ్రాహ్మణ వీధిలో గల మాజీ మంత్రి వెలంపల్లి శ్రీ ని వా స రా వ్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఐటి విభాగం అధ్వర్యంలో ఈ నెల 18న సాయంత్రం 4గంటలకు విజయవాడలో జరగనున్న జగనన్న ప్రగతి పథం ర్యాలీ పోస్టర్ ను మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ఐటి విభాగం అధ్వర్యంలో ఈనెల 18న విజయవాడ జగనన్న ప్రగతి పథం పేరుతో గత టీడీపీ హయాంలో జరిగిన పాలన కి ప్రస్తుత జగనన్న హయాంలో జరిగిన పాలన మధ్య తేడాను ప్రజలకు తెలియచేసేందుకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారని, నగరంలో ఉన్న వైసీపీ శ్రేణులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ వింగ్ కో ఆర్డినేటర్ వేములకొండ తిరుపతి రావు, ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం అధ్యక్షులు నల్లమోతు ప్రసన్న బోస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కృఎష్ణాజిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు దోవారి పూర్ణ సాగర్, ఐటీ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతో నియోజకవర్గ స్థాయి సమావేశాల నిర్వహణ

**సంప్రదింపులకు బాధ్యుల నియామకం**

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన తెలుగుదేశం పార్టీల మధ్య నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణకు జనసేన పక్షాన బాధ్యులను నియమించారు. వీరి నియామకానికి జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆమోదం తెలిపారు. ఉభయ పక్షాల సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణను- 'పాయింట్ ఆఫ్ కాంటాక్ట్' గా నియమితులైన వీరు సమన్వయపరుస్తారు. ఈ నెల 14వ తేదీ నుంచి మూడు రోజులపాటు ఉభయ పక్షాల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి.

ఇటీవల విజయవాడలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఖరారు చేసిన అజెండా ప్రకారం క్షేత్ర స్థాయిలో చేపట్టే కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకువెళ్లడంపై ఇరు పక్షాల నేతలు నియోజకవర్గ ఆత్మీయ సమావేశాలలో శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. 17వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయిలో జరగబోయే ఇంటింటికీ కార్యక్రమం, భవిష్యత్తుకు గ్యారంటీ, ఓటర్ లిస్ట్ పరిశీలన తదితర అంశాలను విజయవంతం చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తారు.

# 15న వరికపూడిసెల ప్రాజెక్టుకు సీఎం జగన్ శంకుస్థాపన

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బుధవారం(నవంబర్ 15న) పల్నాడు జిల్లా మాచర్లకు వెళ్లనున్నారు. వరికపూడిసెల ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. షెడ్యూల్ ప్రకారం బుధవారం ఉదయం 9.45 గంటలకు సీఎం జగన్ తన తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరతారు. నేరుగా మాచర్లకు చేరుకుంటారు.

అక్కడ చెన్నకేశవ కాలనీ ఎదురుగా ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశం సభాస్థలి వద్దనే వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సభలో పాల్గొని ప్రసంగించి మధ్యాహ్నం తిరిగి తాడేపల్లి చేరుకుంటారు.



# తెలంగాణ ఎన్నికల పర్వం






# కాంగ్రెస్ వాగ్దానాలు బూటకం

**● ఆ పార్టీ మాటలు నమ్మితే అధోగతే ● ధరణి స్కీంపై అసందర్భ ప్రేలాపనలు ● బంగాళాఖాతంలో వేస్తామని వెటకారమా ● బుద్ధిహీనుల మాటలు అవి ● గతంలో అధికారం వెలగబెట్టి ఒరగపెట్టింది ఏమిటి ● ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర ● అడ్డదారుల్లో అధికారం కోసం కుయుక్తులు ● ఓటు వేసే ముందు ఆలోచించండి ● ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చే మోసపు వాగ్దానాలను నమ్మవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హెచ్చరించారు. గతంలో ఎన్ని అవకాశాలు ఇచ్చినప్పటికీ ప్రజలను మోసం చేస్తే ఇంటికి సాగనం పడం జరిగిందని అన్నారు.కొత్త కొత్త హామీలతో జనాన్ని చీటింగ్ చేయడానికి మళ్లీ ముందుకు వస్తున్నారని , వారితో జాగ్రత్త అంటూ హెచ్చరించారు.సోమవారం బూర్గంపాడు, పినపాక నియోజకవర్గాల ఆశీర్వాద సభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న హామీలన్నీ శుద్ధ అబద్ధమని, గతంలో అనేకసార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన హామీలను అప్పట్లో ఎందుకు అమలు చేయలేదని సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి దగుల్బాజీ హామీలను ,కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మవద్దని అన్నారు.తెలంగాణ సమాజానికి అనేక రకాలుగా కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిన చరిత్ర ఉందని, ఇలాంటి పార్టీని బంగాళాఖాతంలో వేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నది. తెలంగాణ వచ్చిన నాడు చాలా సమస్యలు ఉండే. కరెంటు సమస్యలు, తాగునీళ్లు లేవు. సాగునీరు అస్సలే లేదు. ప్రజలు బతుకేం దుకు వలసపోవడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేది. మహబూబ్నగర్లాంటి నుంచి 15లక్షల మంది బొంబాయి, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన పరిస్థితి. మెదక్, నల్గొండ జిల్లాల నుంచి వలసపోయి బతికిన పరిస్థితి ఉంది అంటూ గుర్తు చేశారు.రాష్ట్రంలో కరెంటు సమస్య లేదు.వాటన్నింటినీ బేరీసు వేసుకొని పద్ధతిగా రాష్ట్రాన్ని క్రమపద్ధతిలో ముందుకు తీసుకుపోతున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఇవాళ కరెంటు సమస్య రాష్ట్రం లేదు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ను రైతులు, పరిశ్రమలతో పాటు అన్ని రంగాలకు సరఫరా చేస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలోనూ 24గంటల కరెంటు ఇవ్వడం లేదు. తెలంగాణ రైతుల బాధలు తెలుసుకాబట్టి కరెంటు ఆవశ్యకత తెలుసు కాబట్టి.. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఇస్తున్నాం. ఈ ప్రాంతం, భద్రాచలం, పినపాకలో మంచినీటి సమస్య ఉండేది. గిరిజనులు చెలిమల్లో నీళ్లు తాగి అంటువ్యాధులకు గురయ్యేవారు. ఇవాళ మిషన్ భగీరథ ద్వారా మారుమూల గూడానికి, తండాకు బ్రహ్మాండంగా మంచినీటి సరఫరా చేసుకుంటున్నాం. ఆడబిడ్డలు నీళ్లు మోయకుండా నల్లాలు పెట్టి నీళ్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. గత పదేళ్లలో కులం, మతం లేకుండా అందరినీ సమానంగా చూస్తుండడంతో ఈ రాష్ట్రంలో అలజడులు లేవు. శాంతియుత పద్ధతిలో చక్కగా ముందుకు పోతున్నది. అభివృాఎద్ధిని సాధిస్తున్నది అని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు.ఏడాదిలోగా పది నియోజకవర్గాలు సస్యశ్యామలం అయ్యాయని పేర్కొన్నారు.గోదావరి నది తరతరాలుగా ఉన్నది,గోదావరి నదిపై సీతారామ ప్రాజెక్టును పాత ఖమ్మం జిల్లాకు నీళ్లు సమృాఎద్ధిగా ఇవ్వొచ్చు కానీ, ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు ఆలోచించలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సీతమ్మ సాగర్ నిర్మాణం జరుగుతున్నది అని, 75 శాతం పనులు పూర్తయ్యాయి అని, ఒక సంవత్సరంలోగా పాత ఖమ్మం లోని పది నియోజకవర్గాలన్నీ సస్యశ్యామలమవుతుంది అని పేర్కొన్నరు. ప్రగతి కాముకంగా, ప్రగతిశీలకంగా ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచిస్తూ పనులు చేస్తూ ముందుకెళ్తున్నాం అని ,రైతులు పల్లెసీమల్లో చాలా ముఖ్యం,ఆ రైతులు చల్లగా ఉంటే ప్రపంచం కూడా శాంతిగా ఉంటుంది అని పేర్కొన్నారు. రైతుల కోసం దేశంలో ఎక్కడా చేయని విధంగా రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చామని చెప్పారు.రైతు స్థితీకరించబడాలనే వ్యవస్థాయ స్థిరీకరణ జరగాలని కరుకుంటున్నట్లు తెలిపారు.

రైతుల అప్పుల భారం పోవాలి, సొంత పెట్టుబడి కలిగి ఉండాలనే ఉద్దేశంతో నాలుగైదు కార్యక్రమాలు తీసుకున్నాం అని. వాటర్ ట్యాక్స్ తెలంగాణలో లేదన్నారు. కాలువలు, చెరువుల ద్వారా నీటిని ఇస్తే గతంలో ట్యాక్స్ తీసుకునేదని, ఇప్పుడా ఆ పద్ధతి లేదని, కరెంటు చార్జీలు కూడా లేవన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతున్నదని, ధాన్యం కొనుగోళ్లు జరిపి ఐదారు రోజుల్లో ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామన్నారు. గతంలో అప్పులుంటే తలువులు తీసుకుపోయారు అని,గతంలో అప్పులుంటే తీర్చే పరిస్థితి లేకపోతే ఇండ్ల తలువులు, ఇంట్లోని సామాను తీసుకుపోయారు తప్పా,రైతులను ఆదుకోవాలని ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదన్నారు. దేశంలోనే తొలిసారి రైతుబంధు పథకాన్ని తీసుకువచ్చింది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని,సంవత్సరానికి రెండు పంటలకు ఎకరానికి రూ.10వేలు ఇస్తున్నాం అని ,ఈ సారి రూ.12వేలు చేస్తామని మొన్న ప్రకటించారు అన్నారు. పెంచుకుంటూ పెంచుకు రూ.16వేలకు పెంచుకుంటూ పోతాం, రైతు అదృాఎష్టం బాగాలేక చనిపోతే రైతుబీమా పెట్టుకున్నాం, రూ.5లక్షల ఆయా రైతుల కుటుంబాల ఖాతాల్లో జమవుతున్నాయన్నారు. వీటన్నింటిని మించి ధరణి పోర్టల్లు తీసుకువచ్చామని, ఈ పోర్టల్లో బ్రహ్మాండంగా ఉన్నయ్ అని ,గతంలో మాదిరిగా గోల్మాల్ తిపే పరిస్థితి లేదన్నారు. భూమిని మార్చాలంటే ఆ అధికారం మీకే ఉన్నదని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు.ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తావా? రైతులను వేస్తావా? నీ పాలసీ ఏంది? అంటూ ఎన్నిసార్లు అడిగినా కాంగ్రెస్ నుంచి సమాధానం రావడం లేదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు.

ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలేంటని నిశితంగా గమనించాలని ,ఈ జిల్లాకు చెందిన భట్టి విక్రమార్క, రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షుడు కంఠోపాఠంగా చెబుతున్నరని,ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తమని చెబుతున్నరన్నారు. అవసరం లేదని చెబుతున్నరు,మళ్లీ వీఆర్వోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మళ్లీ ఎమ్మార్వోలు,మీ భూములపై పెత్తనం వాళ్ల చేతుల్లోకి పోతుంది అంటూ హెచ్చరించారు.రైతుబంధు డబ్బులు హైదరాబాద్లో విడుదల చేస్తే సెల్ఫోన్లు మోగుతున్నయని ,ఆ డబ్బులను మీ ఇష్టంగా పెట్టుబడికి వాడుకుంటున్నరని , మంచి పంటలు పండిస్తున్నరు. పంటల డబ్బులు ఉన్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు.

## దాడి ఘటనలు కుట్రలో భాగమే

**● ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా ఉన్న రాష్ట్రాల్లో ఇవి సాధారణమే ● రాజకీయ లబ్ధి కోసం ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కుట్రలు ● ఏపీలో కోడి కత్తి, బెంగాల్లో మమతా బెనర్జీ కాలికి గాయం, కొత్త ప్రభాకర్ రెడ్డి, గువ్వల బాలరాజుపై దాడి ఘటనలు కుట్రలో భాగమే ● కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడికి సంబంధించిన వివరాలు ఎందుకు వెల్లడించలేదు ● టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అచ్చంపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజుపై దాడి అంశం మీద టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి కుట్రలు సాధారణమే అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఇలాంటి కుట్రలు చూశామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్లో కోడి కత్తి, పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ కాలికి గాయం వంటివి మనం ఇదివరకే చూశామన్నారు. అలాగే తెలంగాణలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజుపై దాడి ఘటనలు కూడా కుట్రలో భాగమే అన్నారు. సంచలనం కోసమే కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి జరిగిందని పోలీసులు కూడా చెప్పారని గుర్తు చేశారు. ప్రభాకర్ రెడ్డిపై దాడి చేసిన నిందితుడిని ఇప్పటి వరకు మీడియా ముందుకు తీసుకురాలేదన్నారు. ఈ దాడికి సంబంధించిన వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. నిందితుడు రాజు రిమాండ్ రిపోర్టును బహిర్గతపరచలేదని చెప్పారు. నిందితుడి కాల్ లిస్ట్ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మరో మూడు కుట్రలు జరుగుతాయని మంత్రి కేసీఆర్ కూడా చెప్పారన్నారు. వారికి అవి ఎలా తెలుసునన్నారు. ఫాక్స్కాన్ను బెంగళూరుకు తరలిస్తున్నట్లు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరిట తప్పుడు లేఖతో ప్రచారం చేశారని మండిపడ్డారు. కర్ణాటక నుంచి కిరాయి మనుషులను తెప్పించి ఇక్కడ ప్రదర్శనలు చేయిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్కు వ్యతిరేకంగా కుట్ర సాగుతోందన్నారు. దీనిపై ఎన్నికల సంఘం మౌనంగా ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఈసీకి ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదన్నారు.

# తెలంగాణోళ్లను అవహేళన చేశారు

**● అనేక విధాలుగా సూటి పోటి మాటలన్నారు ● తెలంగాణలో ధీటుగా నిలిపింది ఒకే ఒక్కడు కేసీఆర్ ● గట్టు రామచంద్రావు నాయకత్వంలో చేరిన పలువురు ● బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం వైయస్సార్ టిడిపి క్యాడర్ కృషి చేయాలి మంత్రి హరీష్‌రావు పిలుపు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : వైఎస్ఆర్ టిపి పార్టీ నుండి సీనియర్ నాయకుడు గట్టు రాంచందర్ రావు అధ్వర్యంలో ముఖ్య నాయకులు, అన్ని జిల్లా కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి హరీష్ రావు సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ వైయస్ఆర్టిపి పార్టీని బిఆర్ఎస్ పార్టీలో విలీనం చేయడానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం అని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ వాళ్లు పార్టీ పెట్టగలుగుతారా, పార్టీ నడపగలుగుతారా, తెలంగాణ వాళ్లకు అంత సీను ఉందా అనే అవహేళన మాటలు ఎన్నో విన్నామన్నారు.ఇలాంటి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని 14 సంవత్సరాలు పార్టీని నిలబెట్టి, రాష్ట్ర సాధన కోసం చావు అంచుల వరకు వెళ్లి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు ఒకే ఒక్కడు కేసీఆర్ అనే విషయాన్ని గుర్తు చేశారు.సమైక్య నాయకులు పార్టీ పెట్టడమంటే పాన్ డబ్బా పెట్టడం కాదు అని అవహేళన చేశారు, కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ చీకటి మయమై తుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయనలాంటి వాళ్ళందరికీ బుద్ధి చెప్పే లాగా ఈరోజు రాష్ట్రాన్ని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపాడు మన కెసిఆర్ అన్నారు.తెలంగాణ పథకాలను దేశమే ఆదర్శంగా తీసుకుని అమలు చేసేలా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని,తండ్రి సమానులైన కేసీఆర్ ని రాజకీయం కోసం నానా మాటలు తిట్టి ఈరోజు రాజకీయాల కోసం పార్టీని గాలికి వదిలేసిన నాయకురాలు షర్మిల అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు చేస్తామని చెప్తున్న కర్ణాటక మోడల్ ప్రజలకు అర్థమైందనీ, కర్ణాటకలో రైతులు రోడ్డు మీదకు వచ్చారని,మూడు గంటల కరెంటు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ రైతుల ఉసురు పోసుకుంటుందన్నారు.ఇప్పుడు కర్ణాటక కాంగ్రెస్ మోడల్ తెలంగాణలో పనికిరాదని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తోక ముడ్చుకుం దన్నారు. రైతులకు ఇస్తున్న రైతుబంధు దండగ అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారనీ, తెలంగాణ ఉద్యమాన్ని కూడా అవహేళన చేసేలా మాట్లాడు తున్నారు కాంగ్రెస్ నాయకులు అంటూ మండిపడ్డారు. తెలంగాణ నీళ్ళు, నిధులు ,నియామకాల నినాదాన్ని కూడా అవహేళన చేసే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు.తెలంగాణ అమరవీరులను అవహేళన చేసి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కించపరచేలా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. సీమాంధ్ర నాయకుల సూట్కేసులు మోయడానికి అలవాటు పడ్డ వెన్నెముక లేని నాయకులు తెలం గాణని సమైక్య పాలకుల పాదాల దగ్గర పెడుతున్నారని విమర్శించారు. ఈరోజు కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక రాష్ట్రానికి బియ్యం కావాలని తెలంగాణ రాష్ట్రాన్ని అడుగుతున్నారు అంటే అర్థం చేసుకోవచ్చన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ చేసింది ఏం లేదనీ,ఈరోజు దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను మార్చింది మన ముఖ్యమంత్రి కేసీఆర్ అనే విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి 50 పైన స్థానాల్లో అభ్యర్థులు లేని పరిస్థితి ఉన్నదని,

తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ, హ్యాట్రిక్ కొట్టేది కేసీఆర్ అన్నారు.వ్యవసాయం గురించి తెలవని రేవంత్ రెడ్డికి ఎంత హార్స్ పవర్ మోటర్ రైతులు ఉపయోగిస్తారో కూడా తెలియదని, 10 హెచ్. పి మోటర్ పెట్టి మూడు గంటలు కరెంట్ ఇస్తే చాలు అని చెప్పే అవగాహన లేని అధ్యక్షుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి రైతులకు ఏం చెప్పాలని అనుకుంటున్నారన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం వైఎస్ఆర్ టిపి నాయకులు, కార్యకర్తలు కృాఎషి చేయాలని కోరుకుంటున్నానని, వైయస్సార్ టిపి లో ఎదుర్కొన్న సూటిపోటి మాటలు, అవహేళనలు బీఆర్ఎస్ పార్టీలో ఉండవన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అందరం కలిసి పనిచేసి మరోసారి పార్టీ విజయానికి తోడు పడదామని అందరికీ మరోసారి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలువుతున్నట్టు మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## నాంపల్లి అగ్నిప్రమాదంపై గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి

**● తొమ్మిది మంది మృతి ● గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు కేసీఆర్ సూచన ● ప్రమాదానికి గల కారణాలు, తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని గవర్నర్ ఆదేశాలు**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: నాంపల్లి అగ్ని ప్రమాదంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని సీఎస్‌కు గవర్నర్ తమిళిసై సూచించారు. ఈ ప్రమాద ఘటనకు గల కారణాలు, తీసుకున్న చర్యలపై రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నాంపల్లిలోని బజార్‌ఘాట్‌లోని ఓ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగి, నాలుగు అంతస్తులకు వ్యాపించాయి. ఈ ఘటనలో నాలుగు రోజుల పసికందు, ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. ఫైరింజన్లతో మంటలను అదువులోకి తెచ్చారు.


తెలంగాణ ప్రభుత్వం
డైరెక్టర్ జనరల్ వారి కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన & అగ్నిమాపక సేవలు, హైదరాబాద్
ఈ-టెండర్ నోటిఫికేషన్
RC నెం. 1140/S1/e-Tender/2023/Fabrication-18 తేది: 09-11-2023
డిపార్ట్‌మెంటల్ స్పెసిఫికేషన్‌ల ప్రకారం 18 నంబర్ల మినీ వాటర్ టెండర్ల (UHP) ఫాబ్రికేషన్ సరఫరా కోసం తయారీదారులు మరియు టెండర్ నిర్దిష్ట అధీకృత డీలర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ ద్వారా టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండర్ సమర్పించుటకు ఆఖరి తేదీ:16-11-2023 సా॥ 5.00 గం॥లకు. ఇఎండి విలువ: రూ. 1,62,000/- వారంటీ:3 సం॥రాలు. ప్రీ-క్వాలిఫికేషన్ బిడ్ ప్రారంభ తేదీ & సమయం:17-11-2023 11.30 గం॥లకు. సంస్థ తనిఖీ తేదీ:18-11-2023 నుండి 20-11-2023 వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేదీ & సమయం: 20-11-2023 11.30 గం॥లకు. ప్రైస్ బిడ్ తెరచు తేదీ & సమయం: 21-11-2023 11.30 గం॥లకు. మరిన్ని వివరాలు 'tender.telangana.gov.in' సబ్ డొమైన్‌తో "eprocurement.telanagna.gov.in"లో చూడవచ్చు.
DIPR.RO.No.2147-DP/CL/Advt/1/2023-24, Dt : 13-11-2023
సం/- డైరెక్టర్ జనరల్,



HIL TOGETHER, WE BUILD.
HIL లిమిటెడ్
CK BIRLA GROUP
CIN: L74999TG1955PLC000656
రిజిస్టర్డ్ ఆఫీస్: ఆఫీస్ నెం. 1 & 2, L7 ఫ్లోర్, SLN టెర్మినస్, సర్వే నెం. 133, బొటానికల్ గార్డెన్స్ దగ్గర, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ
Ph. No.: +91 40 68249000; Website: cs@hil.in | www.hil.in

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్‌కు కంపెనీ యొక్క అన్‌క్లెయిమ్డ్ డివిడెండ్ అమౌంట్(లు) మరియు / లేదా అండర్‌లైయింగ్ షేర్ల బదిలీ కోసం ఈక్విటీ షేర్‌హోల్డర్‌లకు నోటీసు (IEPF)

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్)తో చదివిన కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 124 ('ది యాక్ట్') నిబంధనలకు అనుగుణంగా HIL లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క వాటాదారులకు నోటీసు ఇవ్వబడింది. ఏ డివిడెండ్‌కు సంబంధించి ఆ ఈక్విటీ షేర్‌లను IEPFకి బదిలీ చేయడానికి సంబంధించి ప్రస్తుతానికి అమలులో ఉన్న ('IEPF నియమాలు') చట్టబద్ధమైన సవరణ(లు) లేదా సవరణ(లు)తో సహా, 2016 రూల్స్, 2016 లు) వరుసగా ఏడు సంవత్సరాల పాటు చెల్లించబడని/క్లెయిమ్ చేయబడలేదు.

ఈ విషయంలో, 2016-17 ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన మధ్యంతర డివిడెండ్ బదిలీ తేదీ నుండి వరుసగా ఏడు సంవత్సరాల పాటు డివిడెండ్‌లు క్లెయిమ్ చేయని షేర్‌హోల్డర్ల షేర్లు మీ దృష్టికి తీసుకురావడమే. క్లెయిమ్ చేయని ఖాతాలు, ఫిబ్రవరి 17, 2024న IEPFకి బదిలీ చేయబడుతోంది.

దీని ప్రకారం, కంపెనీ నవంబర్ 10, 2023 న రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నవంబర్ 9, 2023 నాటి వ్యక్తిగత కమ్యూనికేషన్ వీడియో లెటర్‌ను ఫిబ్రవరి 17, 2024న IEPFకి బదిలీ చేయడానికి బాధ్యత వహించే షేర్‌హోల్డర్‌లకు వారి రిజిస్టర్డ్ చిరునామాలో పంపింది. కంపెనీ, ఫిబ్రవరి 7, 2024న లేదా అంతకు ముందు అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా ఫిబ్రవరి 17, 2024న లేదా అంతకు ముందు అటువంటి చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్(ల)ను క్లెయిమ్ చేయమని అభ్యర్థిస్తోంది. ఇంకా, పేర్కొన్న నిబంధనలలోని రూల్ 6(3) ప్రకారం, ప్రకటన పేరు, ఫోలియో నెం./డీమ్యాట్ ఖాతా సంఖ్య., చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్ మొత్తంతో పాటు బదిలీకి చెల్లించాల్సిన షేర్ల సంఖ్య వివరాలను కంపెనీ వెబ్‌సైట్ https://hil.in/wp-content/uploads/2023/11/List-of-shareholder-unclaimed-divindend.pdfలో సమాచారం మరియు వాటాదారుల ద్వారా అవసరమైన చర్య కోసం ఇన్వెస్టర్ రిలేషన్స్ విభాగంలో అందుబాటులో ఉంచారు.

ఈ విషయంలో, కంపెనీ లేదా రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ - వెంచర్ క్యాపిటల్ మరియు కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వెంటనే దరఖాస్తు చేయడం ద్వారా అటువంటి చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్(ల)ను క్లెయిమ్ చేయమని సంబంధిత వాటాదారులను మేము అభ్యర్థిస్తున్నాము. "AURUM", 4వ & 5వ అంతస్తులు, ప్లాట్ నెం.57, జయభేరి ఎన్‌క్లేవ్ ఫేజ్ - II, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500032, ఫోన్: 040 -23818475/35164940 ఇమెయిల్: info@vccipl.com ("RTA" "Registrar") ఫిబ్రవరి 17, 2024 గడువు తేదీకి కనీసం 10 రోజుల ముందు, అంటే, ఫిబ్రవరి 7, 2024న లేదా అంతకు ముందు. గడువు తేదీలో లేదా అంతకు ముందు చెల్లుబాటు అయ్యే క్లెయిమ్ అందకపోతే, కంపెనీ అటువంటి అన్‌క్లెయిమ్ చేయని మధ్యంతర డివిడెండ్‌ను బదిలీ చేయవలసి వస్తుంది. FY 2016-17 మొత్తాన్ని IEPFకి మరియు తత్ఫలితంగా, IEPF నిబంధనలలో అందించిన విధివిధానాలను అనుసరించడం ద్వారా, ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా, సంబంధిత వాటాదారులు కలిగి ఉన్న అంతర్లీన షేర్లను IEPFకి బదిలీ చేయండి. సంబంధిత షేర్లను IEPFకి బదిలీ చేసిన తర్వాత, భవిష్యత్తులో వచ్చే డివిడెండ్‌లతో సహా, ఏదైనా ఉంటే, IEPFకి క్రెడిట్ చేయబడుతుందని వాటాదారులు దయచేసి గమనించండి.

ఇంకా, షేర్‌హోల్డర్‌లు దయచేసి పైన సూచించిన బదిలీ చేసిన తర్వాత, IEPF నుండి వాపసులను IEPF నియమాలలోని రూల్ 7లోని నిబంధనలను పాటించడం ద్వారా మాత్రమే క్లెయిమ్ చేయవచ్చు, అంటే సూచించిన వెబ్ ఫారమ్ IEPF-5లో ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడం ద్వారా మాత్రమే. వెబ్‌సైట్ http://www.iepf.gov.in/IEPF/corporates.htmlలో అందుబాటులో ఉంది: మరియు వెబ్ ఫారమ్ IEPF - 5లో పేర్కొనబడిన అవసరమైన పత్రాలతో పాటుగా దాని భౌతిక కాపీని రిజిస్టర్డ్/కార్పొరేట్ కార్యాలయంలోని కంపెనీ నోడల్ అధికారికి పంపడం.

కంపెనీ తన వెబ్‌సైట్ www.hil.inలో అప్‌లోడ్ చేసిన క్లెయిమ్ చేయని డివిడెండ్‌లు మరియు సంబంధిత షేర్‌హోల్డర్(ల) యొక్క షేర్ల వివరాలను నకిలీ షేర్ సర్టిఫికేట్(ల) జారీకి సంబంధించి తగిన నోటీసుగా పరిగణించాలని వాటాదారులు గమనించవచ్చు. నిబంధనలకు అనుగుణంగా IEPFకి షేర్లను బదిలీ చేయడానికి కంపెనీ ద్వారా. IEPFకి చెల్లించని మరియు క్లెయిమ్ చేయని డివిడెండ్ మొత్తాన్ని మరియు షేర్లను బదిలీ చేసిన తర్వాత, IEPF నిబంధనల ప్రకారం నిర్దేశించిన విధంగా షేర్లతో పాటు చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్‌లను తిరిగి క్లెయిమ్ చేయడం మినహా కంపెనీకి వ్యతిరేకంగా ఎటువంటి క్లెయిమ్ ఉండదని దయచేసి గమనించండి.

ఈ నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.hil.inలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ www.bseindia.com మరియు www.nseindia.comలో అందుబాటులో ఉంచబడింది.

HIL లిమిటెడ్ కొరకు
సం/-
నిధి బిసారియా
కంపెనీ సెక్రటరీ & నోడల్ ఆఫీసర్
స్థలం: న్యూఢిల్లీ
తేది: 14.11.2023


## 9మంది మృతి అత్యంత బాధాకరం: భట్టి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: నాంపల్లి బజార్‌ఘాట్ అగ్నిప్రమాదంపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాంపల్లి బజార్ ఘాట్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 9 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. అగ్ని ప్రమాదంలో గాయపడిన వారికి యుద్ధ ప్రాతిపదికన మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే నాంపల్లి అగ్నిప్రమాద ఘటనను సందర్శించడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్‌ను ఎంఐఎం కార్యకర్తలు అడ్డుకోవడాన్ని భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు

## 17న తెలంగాణలో అమిత్ షా పర్యటన

### అదే రోజు బీజేపీ మేనిఫెస్టో విడుదల



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీజేపీ మేనిఫెస్టో విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 17న తెలంగాణలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటించ నున్నారు. అదేరోజు తెలంగాణ బీజేపీ మేనిఫెస్టోను అమిత్ షా విడుదల చేయనున్నారు. హోటల్ కత్రీయాలోని బీజేపీ మీడియా సెంటర్‌లో మేనిఫెస్టోను విడుదల చేస్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 17న రాష్ట్రంలో అమిత్ షా సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. నాలుగు నియోజకవర్గాల్లో అమిత్ షా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. నల్గొండ, వరంగల్, గద్వాల్, రాజేంద్రనగర్‌లో జరిగే ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా పాల్గొననున్నారు. ఇప్పటికే ప్రధాని మోదీ పలుమార్లు రాష్ట్రానికి వచ్చి ప్రచారం చేపట్టారు. మరోవైపు కేంద్రమంత్రులు, బీజేపీ పెద్దలు ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.

# డిసెంబర్ 3న రాష్ట్రం పింక్ మయం

**● బ్యాలెట్ బాక్స్‌లో ఫలితాలు భద్రం ● బిఆర్ఎస్‌కే తీర్పు అనుకూలం ● గోల్ మాల్ కాంగ్రెస్‌ను జనం నమ్మరు ● ప్రజలు ఎప్పటికీ కేసీఆర్‌కి అండ ● కాంగ్రెస్ చేసిందేమి లేదు : రాష్ట్ర మంత్రి కేటీఆర్**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాదు ,నవంబర్ 13: డిసెంబర్ మూడవ తేదీన రాష్ట్రం గులాబీమయం కాబోతున్నదని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ తెలంగాణలో గులాబీ జెండా ఎగరబోతున్నదని, ప్రజలు ఇప్పటికే కేసీఆర్ కు అండగా నిలవాలనే నిర్ణయానికి వచ్చేశారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎంత స్థితప్రజ్ఞత కలవారో తెలుసునని, అది గతంలో రెండుసార్లు ఎన్నికల్లో రుజువు కూడా అయ్యిందని తెలిపారు. కొనసాగుతున్న అభివృాఎద్ధి మరింత ముందుకు సాగాలంటే అది బీఆరెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమని ప్రజలకు బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందో, ఏం చేయగలదో, అంతా ప్రజలకు తెలుసునని కే.టీ.ఆర్.చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంకలనం చేసిన, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విశ్లేషణ కాంగ్రెస్ చేసిందేంది? అనే పుస్తకాన్ని సోమవారం నాడు కే.టీ.ఆర్. ప్రగతి భవన్ క్యాంపు ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే.టీ.ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఏం వెలగబెట్టిందో ఈ పుస్తకం బయటపెట్టిందన్నారు. తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ వల్ల కాదని, డిసెంబరు 3వ తేదీన తెలంగాణ అంతా పింక్ మయం కాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వానికి ఆత్మలాంటిదని, తెలంగాణకు కేసీఆర్ ప్రాణమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న తెలంగాణ పునర్నిర్మాణధారి కేసీఆర్ ను ప్రజలు గెలిపించుకుంటారని పేర్కొన్నారు.

తెలంగాణను ధ్వంసం చేసెందెవరో? తెలంగాణను పునర్నిర్మిస్తుందెవరో తెలంగాణ మట్టికి తెలుసునన్నారు. కాంగ్రెస్ ఎన్ని టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలను ప్రదర్శించినా, ఈ గోల్ మాల్ కాంగ్రెసును ప్రజలు నమ్మరన్నారు. తెలంగాణ కన్నీళ్ళను తుడిచి బీడు భూములపై గంగమ్మను ప్రవహింపచేస్తున్న కేసీఆర్ ను తెలంగాణ తన గుండెల్లో దాచుకుంటుందన్నారు. చెరువుల్ని చంపి, అడవుల్ని ధ్వంసం చేసి, ప్రగతి నిరోధకంగా మారి, గ్రామస్వరాజ్యాలను నిర్వీర్యం చేసి 60 ఏళ్ళు తెలంగాణను నిస్తేజంగా మార్చిన కాంగ్రెస్ అసలు రంగు ప్రజలకు బాగా తెలుసునని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు పన్నినా 30 వ తేదీన బ్యాలెట్ బాక్సుల్లో బీఆర్ఎస్ విజయం పదిలమన్నారు.

తెలంగాణను చీకట్లలో ముంచిన కాంగ్రెస్ ను, తెలంగాణను వలవలా ఏడ్పించిన కాంగ్రెసును ప్రజలు తిప్పికొడతారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఎండిన భూములు, రాష్ట్రం నుంచి లక్షల సంఖ్యలో వలసలు కొనసాగాయని, బీఆర్ఎస్ పాలన పసిడి పంటల తెలంగాణగా వర్ధిల్లుతుందన్నారు. కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణ మొత్తం సంక్షోభంలో కూరుకుపోగా బీఆర్ఎస్ అధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మించబడుతూ దేశానికే మోడల్ గా మారిందన్నారు. కాంగ్రెసు వ్యవహారాన్ని కళ్ళకు కట్టినట్లుగా పుస్తకాన్ని వెలువరించిన జూలూరు గౌరీశంకర్ ను కే.టీ.ఆర్. అభినందించారు. ఈ పుస్తకం కాంగ్రెస్ అసలు రూపాన్ని బయటపెడుతుందని ఆయన అన్నారు.

# సంపాదకీయం



అంతర్జాల ఆవిష్కరణతో భూమి కుగ్రామంగా మారింది. క్రెడిట్ కార్డులు, ఆన్లైన్ షాపింగ్స్, అమెజాన్/ఫ్లిప్కార్ట్ షాపింగ్ ఆర్డర్స్, పండుగ డిస్కౌంట్స్, ఆకర్షణీయ ఆఫర్లు, ఒకటి కొంటే రెండు ఉచితాలు లాంటి వ్యాపార జిమ్మిక్కులతో అనాలోచిత వినియోగదారులు తెలియకుండానే పర్యావరణానికి తీవ్రమైన విఘాతం కలిగిస్తున్నారు. ఇంట్లో కూర్చొని ఆన్లైన్ ఆర్డర్ల ద్వారా బండెడు అవసర/ అనవసర వస్తువుల కొనుగోళ్లు చేస్తూ కాలర్లు ఎగిరేస్తున్నాం. క్రెడిట్ కార్డులు గీకి అవసరం లేని వస్తువులను గుట్టలు గుట్టలుగా కొంటూ ఇంటిని చెత్త బుట్ట చేస్తున్నాం. ఆఫర్ల వలలో చిక్కి చవకైన వస్తువులను కొని కొద్ది రోజులకే బయట పడేస్తూ వ్యర్థాల గుట్టలను పెంచుతున్నాం. మెగా మాల్స్లోకి వెళ్లి విద్యుత్ వెలుగుల్లో ఒకటి కొనడానికి వెళ్లి 10 ప్రాధాన్యం లేని వినియోగ వస్తువులను కొంటున్నాం. పెద్ద పెద్ద మాల్స్ లోపల వెంటిలేషన్ సక్రమంగా లేనందున గాలి కలుషితం అవుతూ అనారోగ్యాల పాలవుతున్నాయి. టైంపాస్ షాపింగ్తో వాహన కాలుష్యం, ట్రాఫిక్ రద్దీ పెంచుతున్నాం. మనం చేసే ప్రతి షాపింగ్ వెనక పర్యావరణానికి ముప్పు అంటగడుతున్నాం. షాపింగ్ చేసిన నాలుగు వస్తువులకు నాలుగు ప్లాస్టిక్ కవర్స్ డిమాండ్ చేస్తూ భూమాత ఒడిని గరళ ప్లాస్టిక్తో నింపుతున్నాం.

## హరిత షాపింగ్ చేయలేరా..!

షాపింగ్ చేసే ముందు అత్యవసర సరుకులు లేదా ఐటమ్స్ లిస్టులను విచక్షణతో తయారు చేసుకోలేక పోతున్నాం. అందమైన ప్యాకేజీల్లో కనిపిస్తున్న అనవసర వస్తువులను ఆప్యాయంగా తెచ్చుకుంటున్నాం. వ్యాపార ప్రకటనలే మనల్ని దుకాణం వరకు లేదా ఆన్లైన్ ఆర్డర్ల వరకు తీసుకెళుతున్నాయి. న్యూ ఇయర్, క్రిస్మస్, దీపావళి, దసరా, సంక్రాంతి లాంటి పర్వదినాల్లో కంపెనీలు, వ్యాపార దిగ్గజాలు, దుకాణాదారులు పలు అసంబద్ధ ఆఫర్లతో వినియోగదారులను బుట్టలో వేసుకుంటున్నారు. అనవసర వస్తువులు, ఆహార పదార్థాలు, వస్త్రాలు కొంటూ డబ్బును వృథా చేయడమే కాకుండా పర్యావరణ కాలుష్యానికి ఊతం ఇస్తున్నాం. దుస్తులు ఖరీదు చేయడానికి ముందే మన అవసరాలను బేరీజు వేసుకుందాం. తక్కువ ధర లేదా ఆఫర్లలో కొన్న బట్టలు రెండుసార్లు వాడిన తర్వాత బయట పడేస్తూ తేలికగా తీసుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా అవసరం కన్న 60 శాతం అధికంగా దుస్తులను కొంటున్నట్లు తేల్చారు. వస్త్ర రవాణారంగ కాలుష్యం 29 శాతం ఉంటున్నది. 2030 నాటికి వస్త్ర రవాణాకు మాత్రమే 36 శాతం వాహనాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఆర్డర్ చేసిన లేదా వండిన వంటల్లో 30 – 40 శాతం వరకు వ్యర్థం చేస్తూ డస్బిన్లో వేస్తున్నాం. కాలక్రమంలో కొత్త కొత్త వస్తువులను తయారు చేస్తున్నారు, అమ్ముతున్నారు. సాలీనా 70 మిలియన్ల ప్లాస్టిక్ బాటిల్స్ను బయట పడేస్తున్నాం. ఒక జత జీన్స్ తయారీకి 998 గ్యాలన్ల నీటిని వాడుతున్నాం. ఫ్యాషన్ ఇండస్ట్రీతో 10 శాతం కార్బన్ ఉద్గారాలు పెరుగుతున్నాయి. లాండ్రీల ద్వారా మిలియన్ల మైక్రో ఫైబర్లను విడుదల చేస్తున్నాం. వాడదగిన వస్త్రాలను సహితం బయట పడేస్తూ కాలుష్యానికి కారణం అవుతున్నాం. వస్త్ర పరిశ్రమలు 10 – 20 శాతం పెస్టిసైడ్స్ను వాడుతున్నారు. ఏడాదికి 80 మిలియన్లకు పైగా ప్యాకేజ్ వస్తువులను చెత్తలో వేస్తున్నాం. అవసరం లేకపోయినా ఆకర్షణీయ ప్లాస్టిక్ వస్తువులను కొని వాడకుండా చెత్త బుట్టలో వేస్తూ వందల ఏండ్ల నేల/జల కాలుష్యానికి కారణం అవుతున్నాం. పర్యావరణ హిత సంచులను డిమాండ్ చేయడం లేదు, స్వంత బ్యాగులను తీసుకుపోవడానికి అలవాటు పడడం లేదు. హరిత షాపింగ్ చేయాలనే ఆలోచన కూడా రావడం లేదు. మనం కొనుగోలు చేస్తున్న ప్రతి వస్తువు వెనక కార్బన్ కాలుష్యం ఇమిడి ఉంది. నాణ్యతలేని చవక వస్తువులను కొనుగోలు చేస్తూ ధరణిని చెత్తబుట్టగా చేస్తున్నాం. వస్తువులు/ సరుకులు దుకాణానికి చేరడానికి రవాణా రూపంలో కార్బన్ ఉద్గారాలను గాలితోకి వదులుతున్నాం. నాణ్యమైన, అత్యవసరమైన షాపింగ్ను మాత్రమే చేయడం ద్వారా వ్యర్థాల గుట్టలు ఇంట్లో/ నేలలో/నీటిలో తగ్గించడానికి ప్రయత్నం చేద్దాం. హరిత షాపింగ్ కళను నేర్చుకుంటూ డబ్బు ఆదా చేయడం, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి కృషి చేద్దాం, అవగాహన కూడా కల్పిద్దాం. నిషేధిత ప్లాస్టిక్ లేదా పాలిథీన్ కవర్స్ను వాడవద్దు, వాడిన వారిని వదలవద్దు. మినరల్ వాటర్ బాటిల్స్, చాకొలేట్ లేదా తినుబండారాల ప్యాకేజీలు, స్టేషనరీ, సిథటిక్ వస్త్రాలు, లగ్జరీ ఐటమ్స్, సాండల్స్, రెడీమేడ్ దుస్తులు, బ్యాగులు, అలంకార వస్తువులు వంటి వస్తువుల కొనుగోలు విషయంలో బాధ్యతగల పౌరులుగా నడుచుకొందాం. వస్తువుల రవాణా, షిప్పింగ్, ఆన్లైన్ గూడ్స్ డెలివరీ రంగాల ద్వారా ప్రతి ఏట 4 శాతం ఉద్గారాలకు కారణం అవుతున్నది. రవాణా రంగంలో శిలాజ ఇంధనాల వాడకంతో పర్యావరణానికి, ముఖ్యం గా గాలి కాలుషితం అవుతుందని మరువరాదు. వస్తువుల తయా రీలో పరిశ్రమలు అతి ప్రధానమైన విద్యుత్, చమురు, నీరు లాంటి వనరులను వాడతారని మరువరాదు. పండుగ సీజన్లలో 25 శాతం వ్యర్థాలు పుట్టుకొస్తున్నాయి. 241 మిలియన్ టన్నుల ప్యాకేజ్ కార్టన్స్ తయారీకి 3 బిలియన్ల చెట్లను నరుకుతున్నాం. ప్యాకేజ్ పరిశ్రమతో కార్బన్–డై– ఆక్సైడ్ ఉద్గారాలను పెరుగుతూ భూతాప మంటలకు ఆజ్యం పోస్తున్నాం. ప్రతి ఏట తయారు చేయబడే 86 మిలియన్ టన్నుల ప్లాస్టిక్లో కనీసం 14 శాతం కూడా రీసైక్లింగ్ చేయడం లేదు. షాపింగ్ చేయుటకు పరిమిత బడ్జెట్ కేటాయిద్దాం. స్థానిక ఉత్పత్తులను కొందాం. సెకండ్ హాండ్ షాపిం గ్ను ప్రోత్సహిద్దాం. మనకు అక్కరలేని వస్తువులను పేదలకు పంచుదాం. ప్లాస్టిక్కు బదులు క్లాత్ డైపర్స్ వాడుదాం. కొనే ముందు ఒకటి రెండు సార్లు ఆలోచిద్దాం. బాధ్యతతో అత్యవసరాలను మాత్రమే ఖరీదు చేద్దాం. రీసైక్లింగ్ చేయగల వస్తువులను మాత్రమే కొందాం. మన డబ్బును విచక్షణతో ఖర్చు చేద్దాం. వ్యర్థాలను బయట పడేయడమంటే డబ్బును చెత్తలో వేయడమే అని గుర్తుంచుకోవాలి. డబ్బు మనది, భూమి మనది, గాలి/నేల/జలం మనది, మొత్తంగా పర్యావరణమే మనది. అలాంటి పర్యావరణాన్ని అడుగడుగున కాపాడాల్సిన కనీస ధర్మం ప్రతి పౌరుడిది. అందరం చేయి చేయి కలిపితేనే పర్యావరణ పరిరక్షణకు మానవ హారం సాధ్యపడుతుంది. హరిత షాపింగ్ చేస్తూ తెలివైన వినియోగదారుడిగా రుజువు చేసుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి హేట్రిక్ సాధ్యమేనా?

● విభిన్న రాజకీయాలు చేస్తున్న కేసీఆర్ ● వరుస పర్యటనలతో ప్రచారం జోరు
● విపక్షాలను ఉక్కిరి బిక్కిరి చేసేలా హామీల వర్షం ● చేసిన అభివృద్ధికి ఫలితం అందుతుందన్న నేతలు
● సరికొత్త డ్రామాలాడుతున్నారంటున్న విపక్షాలు

బి.వెంకటరమణ
9440740015



తెలంగాణ ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. అనేక మలుపులు తీసుకుంటోంది. కాంగ్రెస్ వర్సస్ బీఆర్ఎస్ గా మారిన ఎన్నికల పోరులో బీజేపీ తాజా ప్రకటనలతో ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే నామినేషన్ల ఘట్టం ముగిసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు నియోజకవర్గాల నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. ఇదే సమయంలో బీజేపీ, కాంగ్రెస్ తో పాటుగా పెద్ద సంఖ్యలో ఈ రెండు నియోజకవర్గాల నుంచి దాఖలైన నామినేషన్లు బీఆర్ఎస్ కు కొత్త సమస్యగా మారాయి.

భారత రాజకీయ వ్యవస్థలో ప్రత్యర్థులకు తన వ్యూహం ఏ మాత్రం అర్థం కాకుండా తన రాజకీయ చతురతను ప్రదర్శించే ఏకైక నాయకుడు కేసీఆర్. ఇండియన్ విజన్ ఆఫ్ పొలిటికల్ థింకింగ్ గా పేరుగాంచిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారతీయ రాజకీయ వ్యవస్థలో ఒక కీలకమైన శక్తి. తన ఆలోచన విధానం, పరిపాలన వ్యవహారాలు, రాజకీయ సంకల్పం, ఆర్థిక విధానం, సామాజిక సమానత్వం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగ ఇంజినీరింగ్ రూపకల్పన మిగిలిన అందరికంటే భిన్నంగా ఉంటాయి. ఆధునిక పారిశ్రామిక రంగానికి బాటలు వేసి ముందుచూపు వ్యవహారశైలితో నడవడికను రూపొందించే గొప్ప నాయకుడు కేసీఆర్! నూతన సంక్షేమ పథకాలన్నింటికో రూపశిల్పి సీఎం కేసీఆర్.పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారపక్షంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ తాజా ఎన్నికల్లో విజయం సాధించాలని తపిస్తోంది. హ్యాట్రిక్ విజయంతో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గద్దె మీద కూర్చోబెట్టేందుకు భారీ ఎత్తున ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా కాలికి బలపం కట్టుకొని మరీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు.. మంత్రి కేటీఆర్..హరీశ్ లో ప్రయత్నిస్తున్నారు. అయితే.. గతానికి భిన్నంగా ఈసారి గులాబీ పార్టీ ఎంచుకున్న ప్రతి ప్రయత్నం ఎదురు తిరుగుతోంది. దెబ్బ మీద దెబ్బ పడుతోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చడంలో తమను మించిన వారు లేరనీ, ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను మరోసారి గెలిపిస్తాయనీ, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్ రాజకీయ వ్యవహార శైలి ఎదుటి వ్యక్తి అందుకునేంత ఈజీ గా ఉండదు. అందుకే ఆయనను ఆధునిక చాణక్యుడిగా అభివర్ణి స్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ప్రవేశపెట్టిన పథకాలను ము ఖ్యంగా 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, వృద్ధాప్య పింఛన్, ఒంటరి మహిళల పింఛన్, వికలాంగుల పింఛన్, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటివి గతంలో అమలులో లేని పథకాలు. అంతేకాకుండా ఎడారి గా ఉన్న తెలంగాణను సస్యశ్యామలం చేయడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు అనేక రిజర్వాయర్లు నిర్మించిన ఘనత ఆయనకే దక్కింది. తాజాగా కరువు నేల, వలసల నేలగా పిలవబడే పాలమూరు, రంగా రెడ్డి జిల్లాలకు సాగు నీరు, తాగునీరు అందించాలనే సంకల్పంతో నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఇటీవలే ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇప్పటికే రిజర్వాయర్ల ద్వారా పాలమూరు కరువును తీర్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి చేస్తే రెండు జిల్లాల్లోనూ జలవనరులు పెరిగి కరువు మటు మాయమవుతుందనడంతో ఎలాంటి సందేహం లేదు.

ఇప్పటికే సీఎం కేసీఆర్ మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతి నిధులు ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ.. అభివృద్ధిలో ప్రజలను భాగ స్వామ్యం చేసిన విషయాన్ని ప్రజలముందుకు తీసుకువెళ్ళేలా ప్రచారం ఆరంభించారు. . ప్రభుత్వం విద్య, వైద్య రంగంలో ప్రవేశ పెట్టి అమలు చేసిన పథకాలు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని పల్లె ప్రగతి, మిషన్ భగీరథ, మనఊరు మన బడి లోనూ ప్రజల్లో మార్పు తీసుకొని రావడంపైనా ప్రచారం ప్రధానంగా కనిపిస్తోంది. రెండుసార్లు ప్రజలు నిండు మనసుతో ప్రజా ఆశీర్వాదం అందించారని మూడోసారి కూడా ప్రజలు భారత రాష్ట్ర సమితికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్న ధీమా కనిపిస్తోంది. డిసెంబర్ 3న వచ్చే ఎన్నికల ఫలితాల ద్వారా సబ్బండ వర్గాలకు సంక్షేమాన్ని అందించిన సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అవుతారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు ఆ పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్న కార్యకర్తలు చెవుతున్నారు. గత ప్రభుత్వాలు చేయని విధంగా వంద శాతం సబ్సిడీ తో ఆర్థిక సాయం చేయటం మైనార్టీల అభివృద్ధి పట్ల కేసీఆర్కు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని పేర్కొన్నారు.

మైనార్టీ బంధు కోసం దరఖాస్తులు చేసుకున్న వారందరికీ విడతలవారీగా ఆర్థిక సాయం చేసేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మనోళ్లు ముగ్గురు కేసీఆర్ సర్కారు గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి.. మేడిగడ్డ కుంగిపోవటంపై గులాబీ పార్టీ పెద్ద ఎత్తున ఇరుకున పడింది. దీంతో.. ఎదురుదాడికి దిగారు. కుట్ర కోణం ఉంటుందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. దీంతో.. కొంత అలజడి మొదలైనా.. కుట్ర కోణం ఎస్టాబ్లిష్ కాకపోవటం ఒక ఎత్తు అయితే.. నిపుణుల టీం మాత్రం డిజైన్ లోపమని చెప్పటంతో కేసీఆర్ అండ్ కో గతుక్కుమనే పరిస్థితి. దీంతో.. మేడిగడ్డ మీద మాట్లాడటాన్ని తగ్గించటం కనిపిస్తుంది.

అందులోనే ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడి ఎపిసోడ్ లోనూ.. నింద కాంగ్రెస్ పార్టీ మీద వేయటం.. అయితే అలాంటిదేమీ లేదన్న విషయం ప్రూవ్ అయ్యింది. ఈ అంశంపై కాంగ్రెస్ మాట్లాడుతూ.. కొత్త మీద జరిగిన దాడికి సంబంధించిన విచారణ రిపోర్టును ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఒక సంచలన కేసుకు సంబంధించిన విచారణలో ఏం తేలిందని ప్రశ్నించటంతో పాటు.. ఆ వివరాల్ని తమకు ఇవ్వాలని టీపీసీసీ రేవంత్ అడుగుతున్నారు. దీనిపై బదులు రాని పరిస్థితి.

ఇదిలా ఉంటే.. తాజాగా గువ్వల బాలరాజు పేరుతో సాగుతున్నదంతా ఉత్త డ్రామాగా రేవంత్ ఫైర్ అయ్యారు. గువ్వల డబ్బులు పంచుతున్నారన్న విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులకు చెబితే.. వారు తమ వాళ్ల మీదనే కేసులు పెట్టారంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కీలకమైన ఎన్నికల వేళ ఏదో ఒక భావోద్వేగ అంశాన్ని తెర మీదకు తీసుకొచ్చి తుది ఫలితాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలన్నదే కేసీఆర్ ప్లాన్ అంటూ మండిపడుతున్నారు రేవంత్. కాసేపు టీపీసీసీ చీఫ్ మాటల్నిపక్కన పెడితే.. ఎన్నికలు మొదలైన నాటి నుంచి అధికార పార్టీకి ఒకటి తర్వాత ఒకటి చొప్పున ఎదురుదెబ్బలు తగులుతున్నాయని.. ఇలాంటివి గతంలోఎప్పుడూ ఎదురు కాలేదన్న వాదన వినిపిస్తోంది. అందులో నిజం ఎంతన్న విషయం ఎన్నికల ఫలితాల్ని చూస్తేనే ప్రజల తీర్పు ఎలా ఉందన్నది అర్థమయ్యేది.

# ఏపీలో బీసీలపై భౌగోళిక పరిమితుల్లేవు

● 21 కులాలు, ఉపకులాలకు భౌగోళిక పరిమితుల తొలగింపు ● 138 కులాలకు బిసీలుగా ప్రభుత్వ గుర్తింపు
● ఎక్కడున్నా వారికి బీసీ కుల ధృవీకరణ పత్రాలు ● కీలక ఆదేశాలు జారీ చేసిన జగన్మోహన్ సర్కారు
● రాయలసీమ కల్లుగీతపై ఆధారపడిన శెట్టి బలిజ కులానికి నోచాన్స్

– బి . రవికుమార్
విశాఖపట్నం




ఏపీ ప్రభుత్వం బీసీ ఉపకులాలకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే బీసీలుగా పరిగణించే 21 కులాలు, ఉపకులాలకు భౌగోళిక పరిమితులను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రాంతం, భౌగోళిక పరిమితులు లేకుండా ఆ 21 కులాలు, ఉపకులాలను రాష్ట్ర వ్యాప్తంగా బీసీలుగా పరిగణించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఏపీలో 138 కులాలను వెనుకబడిన తరగతులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వీటిలో 21 కులాలపై భౌగోళిక పరిమితులు ఉన్నాయి. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల వారీగా ఈ 21 కులాలను బీసీలుగా పరిగణిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో బీసీలుగా పరిగణించడంలేదు.

ఆంధ్రప్రదేశ్లోని 21 కులాలను కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో బీసీలుగా పరిగణిస్తున్నారు. ఈ విషయంలో వచ్చిన అనేక అభ్యర్థనలను పరిశీలించిన ప్రభుత్వం ఈ 21 కులాలకు ప్రాంతం, భౌగోళిక పరిమితిని తొలగించడం ద్వారా రాష్ట్రం అంతటా బీసీలుగా గుర్తించే అవకాశం దక్కింది. ఆ కులాలకు ఇకపై రాష్ట్రవ్యాప్తంగా బీసీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

ఇకపై బీసీ సర్టిఫికేట్

దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ 21 కులాలకు ప్రాంతం, భౌగోళిక పరిమితిని తొలగించాలని నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రమంతటా వీరిని బీసీలుగా గుర్తించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ 21 కులాలు, ఉపకులాలకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. అయితే రాయలసీమ ప్రాంతంలో కల్లుగీతపై ఆధారపడిన శెట్టి బలిజ కులానికి మాత్రం ఇది వర్తించదని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయంపై ఆయా వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతుంది

ఆ 21 కులాలివే!ఇవే ఆ 21 కులాలు

భౌగోళిక పరిమితులు తొలగించిన వాటిలో బీసీ ఏ గ్రూప్లో 6 కులాలు, వాటి ఉపకులాలు ఉన్నాయి. కురకుల, పొందర, సామాంతుల (సామంత, సౌంటియా), పాల ఏకరీ, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నయనివారు, పాలేగారు, తొలగరి, కవలి, ఆసాదుల, కెవుట (కెవుటో, కెవిటి) కులాలు ఉన్నాయి.

బీసీ బీ గ్రూపులో 4 కులాలు, వాటి ఉప కులాలు ఉన్నాయి. అచ్చుకట్లవాండ్లు, గౌడ (ఈడిగ, గౌడ, గమల్లా), కలాలీ, గౌండ్ల, శెట్టి బలిజ (రాయలసీమ మినహా అంతంటా), కుంచిటి వక్కలింగ (వక్కలింగ, కుంచిటిగ), గుడ్ల (గుడ్లయ) కులాలు ఉన్నాయి.

బీసీ డీ గ్రూపులో 11 కులాలు, వాటి ఉప కులాలు ఉన్నాయి. వాటిలో మున్నూరు కాపు, పోలినాటి వెలమ, సదర, అరవ, అయ్యరక, నగరాలు, ముదలర్, ముదిలియర్, బెరి వైశ్య (బెరి శెట్టి), అతిరాస, కుర్మి, కలింగ కోమటి(కలింగ వైశ్య) కులాలు ఉన్నాయి.

నిజానికి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన అనేక కులాలకు కొన్ని ప్రాంతాల్లో బీసీ రిజర్వేషన్లు పొందేలా 2008లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్రెడ్డి అవకాశం కల్పించారు.

ప్రస్తుత వైసిపి ప్రభుత్వ నిర్ణయచంపై ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు బిజి నేత ఆర్ కృష్ణయ్య హర్షం వ్యక్తం చేసారు. దేశంలో 56 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగపరమైన హక్కులు ఇంకా లభించలేదు. 45 ఏళ్ల పోరాటం ఫలితంగా విద్యాహక్కు సాధించాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విద్యా రంగానికి పెద్దపీట వేశారని, ఇప్పుడు అన్ని బిసీ కులలకు ఒకే విధంగా చూస్తారని ఆయన చెప్పారు. కాగా చాలా కాలంగా విమర్శలకు అతీతంగా ఫీజురీయింబర్స్మెంట్తో 30 లక్షల మంది బీసీ విద్యార్థులకు ప్రయోజనం కలిగింది.

అయితే బీసీలకు కూడా దేశ జనాభా ప్రకారం 56 శాతం రిజర్వేషన్ను పెంచాలి. దేశంలో 16 రాష్ట్రాల నుండి కనీసం ఒక్క ఎంపీ కూడా లేదు. బీసీల బిల్లు ఆమోదానికి దేశంలో అన్ని పార్టీలు పార్లమెంట్లో మద్దతివ్వాలి. బీసీలు భరత మాత ముద్దు బిడ్డలు. జనాభా ప్రాతపదికన మా వాట మాకు కావాలి. ఈ నెల 24 ఛలో ఢిల్లీకి పిలువునిస్తున్నాము. దేశంలోనే బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్రం ఏపీనే. దేశంలో ఎక్కడా లేని పథకాలు బీసీలకు ఇచ్చారు . మంత్రి పదవులు ఇచ్చారు. 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారాయన.

# ఏకాకిగా మారిన షర్మిల

● కాంగ్రెస్తో పొత్తు ఉండదని ఒకసారి ● కాంగ్రెస్తో విలీన చర్చలు జరుగుతున్నాయంటూ మరో ప్రకటన
● షర్మిల రాకను అడ్డుకున్న కాంగ్రెస్ సీనియర్లు, నేతలు ● దీంతో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటన
ఎన్నికలలో పోటీకి దూరమంటూనే కాంగ్రెస్కి మద్దతు ● ఆగ్రహించిన పార్టీ శ్రేణులు
● పార్టీ నుంచి షర్మిలను బహిష్కరించినట్టు ప్రకటన ● తాజాగా వైఎస్ఆర్టిపిని బిఆర్ఎస్లో విలీనం

విద్య వెంకట్,
తెలంగాణ బ్యూరో 9391618181



తెలంగాణలో రాజన్న రాజ్యాన్ని స్థాపిస్తానని ప్రకటన చేసి తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన వైఎస్ షర్మిల ఏకాకిగా మారింది. వైఎస్ఆర్టిపి ప్రారంభించిన ప్రారంభంలోనే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి అందరిని ఆకర్షించే ప్రయత్నం చేసింది వైఎస్ షర్మిల. తాను రాజన్న బిడ్డనని తెలంగాణ కోడలినని తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని తిరిగి తెస్తానని ప్రకటించి అధికారపక్షంపై దుమ్మెత్తి పోసింది. తెలంగాణలో వైఎస్ షర్మిల పర్యటన సందర్భంగా అధికార పక్షం నుండి మంత్రి నిరంజన్ రెడ్డి వైఎస్ షర్మిలను ఉద్దేశించి మంగళవారం మరదలంటూ మాట్లాడడంతో తీవ్రదుమారమే జరిగింది.

ఆ తదుపరి ఇటు వైఎస్ షర్మిల అటు అధికార పక్షం మధ్య మాట యుద్ధం జరిగింది. అంతేగాక నర్సంపేట నియోజకవర్గం లో పర్యటన చేస్తున్న సందర్భంగా వైఎస్ షర్మిల ప్రచార వాహనాన్ని అధికార పక్షం కార్యకర్తలు పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య దుమారం రేగి చివరకు రాష్ట్ర రాజధాని లో నిరసనకు దిగింది వైఎస్ షర్మిల. ఈ సందర్భంగా సైతం పోలీసులు ఆమె నిరసనను చేయకుండా అడ్డుకొని ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆ తదుపరి జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైఎస్ఆర్టిపి ప్రారంభించినప్పటి నుండి అండగా ఉన్న ప్రముఖ గాయకుడు, కవి ఏపూరి సోమన్న ను తుంగతుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని మొదటి అభ్యర్థిగా ప్రకటించారు.

ఆ తదుపరి ఖమ్మం జిల్లా పాలేరు నుండి తాను పోటీ చేస్తానని షర్మిల ప్రకటించిన నేపథ్యంలో రాజకీయ విమర్శలు ప్రతి విమర్శలు ప్రారంభమయ్యాయి. ఈ పరిస్థితుల్లో వైఎస్ షర్మిల వ్యూహాత్మకంగా వ్యవహరించడం కప్పుకోవడంతో తెలంగాణలో రెబల్ కళాకారునిగా పేరున్న గాయకుడు ఏపూరి సోమన్న అధికార భారత రాష్ట్ర సమితిలో చేరారు. దాంతో ఆ పార్టీకి డౌన్ ఫాల్ ప్రారంభమైంది. ఆ తదుపరి జరిగిన పరిణామాలలో ఎందరో నాయకులు ఆ పార్టీని విడి ఇతర పార్టీల్లో చేరిపోయారు. వైఎస్ఆర్టిపి కాంగ్రెస్ పొత్తుతో పోటీ చేసిందని ప్రకటించినప్పటికీ నాయకుల్లో నమ్మకం సన్నగిల్లింది. అంతేగాక కాంగ్రెస్ పార్టీ వారు షర్మిల రాకను కొందరు వ్యతిరేకించడంతో వైఎస్ షర్మిల కాంగ్రెస్ తో పొత్తును విరమించుకుంది. దీంతో పార్టీ శ్రేణులు నిరాశ నిస్పృహలకు గురయ్యారు.

బేషరతుగా తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు సిద్ధమయ్యారు వైఎస్ షర్మిల. అదేసమయంలో ఆమె రాకకు బ్రేకులు వేయాలని చూసిన రేవంత్ రెడ్డి కూడా వెనక్కు తగ్గారు. మరోవైపు షర్మిలకు ఎలాంటి హామీ ఇవ్వకుండానే విలీనానికి మాత్రం గ్రీన్సిగ్నల్ ఇచ్చేశారు హస్తం పార్టీ పెద్దలు. ఇక విలీనమే తరువాయనుకున్న దశలో మరికొందరు ఆమె రాకను అడ్డుకోవటంతో ఇక చేసేదిలేక తెలంగాణలో ఒంటరి పోరాటానికి నిర్ణయిర్చారు.

119 నియోజకవర్గాలలో అభ్యర్థులను నిలబెట్టనున్నట్టు ప్రకటించారు. అయితే ఆ తదుపరి తెరవెనుక ఏం జరిగిందో తెలియదు కానీ అసలు తన పార్టీ ఎన్నికలలో పోటీ చేయటం లేదంటూ ప్రకటించి సంచలనం సృష్టించారు షర్మిల. దీంతో షర్మిల నిర్ణయం రుచించని చాలా మంది ఆ పార్టీ నేతలు కార్యకర్తలు ఆమె నివాసం ముందు నిరసనలు దిగగా... ఆ పార్టీ నేత గట్టు రామ చంద్ర రావు ఓ అడుగు ముందుకు వేసి ఏకంగా షర్మిలనే పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు.

ఈ క్రమంలోనే పొత్తులకో, విలీనం చేయడం కోసం తాను వైఎస్ఆర్టీపీని ఏర్పాటు చేయలేదన్న షర్మిల మాటలను చాలా మంది నమ్మి ఆ పార్టీలో చేరారు.

ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం 3850 కి.మీ. పాదయాత్ర నిర్వహించి, చాలా కష్ట పడి పార్టీని నిలబెట్టుకునే ప్రయత్నం చేసిన ఆమె నేను పడిన కష్టాన్ని తక్కువ చేయవద్దంటూ షర్మిల విజ్ఞప్తి చేయటంతో పాటు పొత్తులు అనేది రేపటి అంశంగా షర్మిల పేర్కొన్నారు. 2018 లో కాంగ్రెస్ 19 సీట్లు గెలుస్తే 14 మందిని కేసీఅర్ కొనుగోలు చేశారని ఆమె ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కేసీఅర్ కి ఓటు వేసినట్లేనని ఆమె అభిప్రాయపడ్డారు. కేసీఆర్ కు అమ్ముడు పోయే కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముందన్నారు.

ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి కాంగ్రెస్ కు ఓటేస్తే మీ లీడర్లు బయటకు పోకుండా కట్టిపెట్టే న్యాయకత్వం ఉందా అని కాంగ్రెస్ కు షర్మిల ప్రశ్నించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో వైఎస్ఆర్టీపీ ఒంటరిగా పోటీ చేస్తుందని. ఎన్నికల్లో బరిలో దిగే అభ్యర్థులను తయారు చేసుకుంటున్నామంటూ చేసిన ప్రకటనలు జారీ చేసింది. పోటీ చేస్తామని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ప్రకటనలతో ఆ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం బైనాక్యులర్ గుర్తును కేటాయించింది.

ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం గుర్తు ను కేటాయించిన , కాంగ్రెస్తో పొత్త గురించి షర్మిల పదే పదే మాట్లాడటాన్ని కూడా వ్యతిరేగించారు గట్టుతో సహా అనేక మంది నేతలు. 119 స్థానాలలో లో పోటీలో ఉండేందుకు టిక్కెట్ రావటమే తరువాయి అన్న చందంగా తాము చేసిన అనేక ప్రయత్నాలు ఫలించి నట్టేనని ప్రకటించుకున్నారు. తీరా షర్మిల కాంగ్రెస్ పొత్తులో కనీసం 10 స్థానాలైనా అందుకుంటుందని అంతా భావించారు.

చివరాఖరికి ఎన్నికల షెడ్యూలు వెలువడిన తరువాత తన పార్టీల పోటీలో ఉండటం లేదంటూ చేసిన ప్రకటన వారందరి ఆశలపై నీళ్లు చల్లింది. ఓట్ల చీలిక ఇష్టం లేదంటూ కాంగ్రెస్తో అంటకాగటం సరికాదంటూ ఆ పార్టీ నేతలు ఉవ్వెత్తున షర్మిల పై ధ్వజమెత్తారు. పార్టీ నేతలతో చర్చించకుండా పోటీ అంశంపై షర్మిల ఎలా నిర్ణయం తీసుకుంటారని మండిపడుతున్నారు.

ఇకపై పార్టీకి షర్మిలమ్మకు ఎటువంటి సంబంధం లేదని, పార్టీ తమదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలోనే షర్మిలమ్మను బహిష్కరిస్తున్నామన్న గట్టు రామచందర్రావు భవిష్యత్ కార్యాచరణను రెండు మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలోని గట్టు రాంచందర్ రావు అధ్వర్యంలో ముఖ్య నాయకులు, అన్ని జిల్లా కోఆర్డినేటర్లు, కార్యకర్తలు సమావేశమై బిఆర్ఎస్ పార్టీలో పార్టీని విలీనం చేయాలని నిర్ణయించారు. తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ వాళ్లు పార్టీ పెట్టగలుగుతారా పార్టీ నడపగలుగుతారా తెలంగాణ వాళ్లకు అంత సీను ఉందా అనే అవహేళన మాటలు ఎన్నో విన్నామమని.. ఇలాంటి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని పార్టీని నిలబెట్టినా ఫలితం దక్కకుండా పోయిందన్న ఆవేదనలో తమ కార్యక్రతలు ఉన్నట్టు గట్టు ఈ సందర్భంగా మాట్లాడటం గమనార్హం. నిజానికి సమైక్య నాయకులగా పేరున్న వైఎస్ కుటుంబం నుంచి షర్మిల వచ్చి పార్టీ పెట్టడమంటే ఆషామాసి వ్యవహారం కాదు కానీ వైఎస్ మద్దతుదారుల అండతో షర్మిల పార్టీని నిలపారు. తీరా తండ్రి సమానులైన కేసీఆర్ ని రాజకీయం కోసం నానా మాటలు తిట్టి ఈ రోజు రాజకీయాల కోసం పార్టీని గాలికి వదిలేసిన నాయకురాలు షర్మిల అంటూఆగ్రహావేశాలతో ఊగిపోవటం విశేషం.

సీమాంధ్ర నాయకుల సూట్ కేసులు మోయడానికి అలవాటు పడ్డ వెన్నెముక లేని నాయకులని, తెలంగాణని సమైక్య పాలకుల పాదాల దగ్గర పెడతారని ఆరోపించిన వారు ఇప్పుడు ఏం చేస్తున్నారో షర్మిలను చూస్తే అర్థమవుతోందన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాజకీయ పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్లకుండానే పార్టీని స్థాపించిన వైఎస్ షర్మిల జరిగిన అవమానం మరొకరికి జరగకూడదని మనం కోరుకుందాం.

# సాక్‌లపై ఎంపిక జాగ్రత్తలు తప్పనిసరి

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్లో ముహూరత్ ట్రేడింగ్ మా భాగస్వామ్య ఆర్థిక ఆకాంక్షలకు నిదర్శనం. ఈ శక్తివంతమైన మార్కెట్ప్లేస్లో, దీపావళి వెలుగులు విరజిమ్ము తున్నప్పుడు, మనం జాగ్రత్తగా ఎంపికలు చేసుకోవటంతో పాటుగా వ్యూహాత్మక పెట్టుబడులతో కూడిన ప్రయాణాన్ని ప్రారంభిస్తామన్నారు ఆశిష్కుమార్ చౌహాన్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎండి సీఈఓ , నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ . ఈ శుభ సమయంలో జరిగే ప్రతి ట్రేడ్ వృద్ధిని మరియు పెట్టుబడిదారుల మధ్య ఐక్యత యొక్క స్ఫూర్తికి వాగ్దానం చేస్తుందని, పెట్టుబడిదారులను నమోదిత మధ్యవర్తులతో మాత్రమే తమ ట్రేడ్ సంబంధిత వ్యవహారాలు చర్చించేలా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రోత్సహిస్తుంది మరియు క్రమబద్ధీకరించబడని ఉత్పత్తులతో ఎలాంటి సంబంధం పెట్టుకోవద్దన్నారు.. స్టాక్ మార్కెట్ దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం ఉద్దేశించబడింది. ఒక ఇబ్బందికరమైన అనుభవం ప్రభావితమైన పెట్టుబడిదారులను మళ్లీ స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించడానికి నిరుత్సాహపరుస్తుంది. డెరివేటివ్స్లో రిస్క్ ఎక్కువగా ఉన్నందున రిటైల్ ఇన్వెస్టర్లు డెరివేటివ్లలో ట్రేడ్ను నివారించాలి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులుగా ఉండాలని సెలవిచ్చారు.. భారతదేశ వృద్ధి కథనంలో పాల్గొనడానికి ఇది ఉత్తమ మార్గం. ట్రేడ్ అనుకూలంగా ఉండనివ్వండి, పెట్టుబడులు చక్కటి ఫలితాలనూ ఇస్తాయి. సమృద్ధి మరియు ఆర్థిక విజయం వైపు మనల్ని దీపావళి స్ఫూర్తి నడిపిస్తుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్లో ముహూరత్ ట్రేడింగ్ శుభాకాంక్షలు అందచేస్తూ, ఇక్కడ ప్రతి లావాదేవీ బలమైన, సంపన్నమైన రేపటిని నిర్మించాలనే మన సామూహిక సంకల్పాన్ని సూచిస్తుందని అని అభిప్రాయపడ్డారు.

# ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకంతో విస్తరిస్తోన్న డైకిన్

న్యూఢిల్లీ: 2023 సంవత్సరం చివరి నాటికి, భారతదేశంలో తమ మూడవ అత్యాధునిక తయారీ కేంద్రం వద్ద కార్యకలాపాలను డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించనుంది. దాదాపు 75 ఎకరాల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్లోని శ్రీ సిటీలో ఈ కొత్త ఫ్యాక్టరీ ఉంది. ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత పట్ల డైకిన్ యొక్క అంకితభావానికి నిదర్శనంగా ఇది నిలుస్తుంది. దేశీయంగా మరియు అంతర్జాతీయంగా భారతదేశంలో తయారు చేయబడిన అత్యాధునిక ఎయిర్ కండిషనింగ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి ఇది వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడినది. ఎయిర్ కండిషనింగ్ విభాగంలో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ ప్రోగ్రామ్లో డైకిన్ ప్రధాన పెట్టుబడిదారు, ఎయిర్ కండిషనర్ల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వంచే అమలు చేయబడుతున్న పథకాలలో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ ప్రోగ్రామ్ ఒకటి. ఈ కొత్త ఫ్యాక్టరీ స్థాపన డైకిన్ యొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది, తద్వారా భారతదేశం విదేశాలలో బ్రాండ్ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఈ విస్తరణ భారతదేశంలో డైకిన్ యొక్క నిరంతర విజయానికి గణనీయమైన సహకారం అందించడానికి ఉంచబడింది. రెసిడెన్షియల్ ఎయిర్ కండీషనర్ ) వాల్యూమ్ పెరుగుదల 2025 నాటికి గణనీయంగా పెరుగుతుందని అంచనా వేయబడింది, పరిశ్రమ నివేదికల ప్రకారం, గణనీయమైన వృద్ధి సామర్థ్యాన్ని ఇది సూచిస్తుంది. మొత్తంగా పట్టణ భారతీయ కుటుంబాలలో ప్రస్తుతం తక్కువగా ఉన్న స్వీకరణ రేటు 7-8% గా వుంది. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో గమనించిన 90% రేటు కంటే చాలా తక్కువగా ఉంది. అంతేకాకుండా, మొత్తం యాజమాన్యం ఖర్చు తగ్గించే, శక్తి-సమర్థవంతమైన ఉత్పత్తులను ఇష్టపడే ధోరణి వినియోగదారుల మధ్య పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఎయిర్ కండీషనర్ల వేగవంతమైన విస్తరణను గమనించిన ఫలితంగా, డైకిన్ మూడవ తయారీ కేంద్రాన్ని నిర్మించడానికి భారతదేశంలో తన పెట్టుబడులను పెంచింది.

భారతదేశం అంతటా కొత్త డైకిన్ సౌకర్యాల స్థాపన సంస్థ యొక్క అపూర్వమైన నిబద్ధతను మాత్రమే కాకుండా, దాని సుదూర ప్రపంచవ్యాప్త వ్యూహంలో గుర్తించదగిన విజయాన్ని కూడా సూచిస్తుంది. వ్యక్తులు, ప్రక్రియలు, సాంకేతికత, మరియు నైపుణ్యాభివృద్ధిలో ఈ దీర్ఘకాలిక పెట్టుబడులతో, భారతదేశం మరియు విదేశాలలో ఎయిర్ కండిషనింగ్ పరికరాలు, శీతలీకరణ, శుద్ధీకరణ కంప్రెషర్ల యొక్క ప్రముఖ ఉత్పత్తిదారు మరియు విక్రయదారుగా తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని డైకిన్ ఇండియా భావిస్తోంది. మా అత్యాధునిక కర్మాగారం ఉత్పత్తి ప్రమాణాలు 2050 సంవత్సరం నాటికి నికర జీరో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను సాధించాలనే డైకిన్ లక్ష్యానికి అనుగుణంగా, పర్యావరణ నిర్వహణ మరియు సుస్థిరతకు సంస్థ యొక్క అంకితభావాన్ని ఉదహరిస్తున్నాయి. భవిష్యత్ కర్మాగారాలు తూర్పు ఆఫ్రికా, పశ్చిమ ఆఫ్రికా, శ్రీలంక, భూటాన్, నేపాల్ మరియు బంగ్లాదేశ్, అలాగే మిడిల్ ఈస్ట్ మరియు సౌత్ అమెరికాలకు పర్యావరణ స్థిరమైన ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్స్ పరిశోధన మరియు అభివృద్ధికి కట్టుబడి ఉంటాయి అని డైకిన్ ఇండియా చైర్మన్ ఎండి కె జె జావా అన్నారు. అనుకూలమైన విధానాలు, సాహసోపేతమైన ప్రభుత్వ సంస్కరణలు మరియు సులభంగా వ్యాపారం చేయడం వంటి అంశాల కారణంగా భారతదేశం నమ్మకమైన ఉత్పాదక గమ్యస్థానంగా హోదాను పొందడంతో, డైకిన్ ఇండియా రాబోయే 5-10 సంవత్సరాలలో ఊహించిన ఎయిర్ కండిషనింగ్ డిమాండ్ యొక్క ప్రయోజనాన్ని పొందేందుకు సిద్ధంగా ఉంది. పెంపొందించిన ఉత్పత్తి సామర్థ్యం మరియు నిరంతర పెట్టుబడులు సహాయంతో డైకిన్ ఇండియా తమ ఉత్పత్తులు, సాంకేతికత, బ్రాండ్ పంపిణీ ద్వారా ఏసీ పరిశ్రమలో అత్యున్నత నాయకుడిగా ఆధిపత్యం చెలాయించనుంది.



## అతిపెద్ద హైటెక్ ఆఫ్‌లైన్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించిన జిటిఎఫ్




జైపూర్ : భారతదేశంలోని ప్రముఖ స్టాక్ మార్కెట్ విద్యా సంస్థ, గెట్ టుగెదర్ ఫైనాన్స్ , స్టాక్ మార్కెట్ విద్యను విప్లవాత్మకరిస్తూ కొత్త కేంద్రాన్ని ప్రారంభించింది. విద్యార్థులకు జీవితకాల మార్గదర్శకత్వాన్ని అందించడం మరియు వారిని వృత్తిపరమైన వ్యాపారులుగా మార్చడం జిటిఎఫ్ వద్ద అతి కీలకాంశం గా నిలుస్తుంది. గెట్ టుగెదర్ ఫైనాన్స్ ఉపయోగించే అద్భుతమైన పద్ధతిని పక్కన పెడితే, స్టాక్ మార్కెట్ తరగతులకు సబ్స్క్రయిబ్ చేసే విద్యార్థుల సంఖ్య పెరిగింది. గెట్ టుగెదర్ ఫైనాన్స్ వద్ద ఉన్న ప్రస్తుత కేంద్రం అత్యాధునిక సాంకేతికతలతో విశాలమైనదిగా ప్రసిద్ధి చెందింది, అయినప్పటికీ, కొత్త సదుపాయం దానిని మరింత మెరుగుపరుస్తుంది.

గెట్ టుగెదర్ ఫైనాన్స్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అరుణ్ సింగ్ తన్వర్ మాట్లాడుతూ స్టాక్ మార్కెట్ గురించి విద్యార్థులు మరియు పెట్టుబడిదారులకు తెలిసిన విధానాన్ని జిఇఎఫ్లో మేము పునర్నిర్వచిస్తున్నాము. లైఫ్టైమ్ మెంటార్షిప్, స్టాక్ మార్కెట్ విద్యకు ప్రత్యేకంగా రూపొందించిన విధానం మరియు మా విద్యార్థుల విజయానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉండటం వంటి అంశాల పరంగా మేము కొత్త పరిశ్రమ ప్రమాణాలను నిర్దేశిస్తున్నాము. ఎక్సలెన్స్ సాధనలో, మేము మా విద్యార్థులకు అభ్యాస అనుభవాన్ని మార్చే అత్యాధునిక ఆన్-సైట్ ట్రేడింగ్ సిస్టమ్ను పరిచయం చేస్తున్నాము అని అన్నారు.

మార్జిన్ మరియు వాల్యూమ్ వంటి కొన్ని సాంకేతిక పదాలను పదేపదే ఉపయోగించడం స్టాక్ మార్కెట్ను సూపర్ కాంప్లికేషన్గా చేస్తుంది. ఇది విద్యార్థిని కూడా నేర్చుకోకుండా నిరుత్సాహపరుస్తుంది. మా వద్ద అత్యుత్తమ స్మార్ట్ మరియు టెక్నాలజీ హై-క్లాస్రూమ్లు ఉన్నాయి, మా విద్యార్థులు ఇంటరాక్టివ్ లెర్నింగ్ వాతావరణంలో విద్యను పొందేందుకు వీలు కల్పిస్తున్నాయి. 2025 ముగిసేలోపు భారతీయ నగరాల్లో 4-5 కేంద్రాల ఏర్పాటు చేయాలని చూస్తున్నాము అని గెట్ టుగెదర్ ఫైనాన్స్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సూరజ్ సింగ్ తెలిపారు.




## బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇండియా లైఫ్ గోల్స్ ప్రిపేర్డ్‌నెస్ సర్వే 2023

పూణే : ప్రముఖ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్లో ఒకటైన బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇండియా యొక్క లైఫ్ గోల్స్ ప్రిపేర్డ్నెస్ సర్వే 2023 యొక్క మిలీనియల్ ఎడిషన్ను ఆవిష్కరించింది. మిలీనియల్స్ పని-జీవిత సమతుల్యత, మానసిక మరియు శారీరక శ్రేయస్సు మరియు శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుంటాయి. వారి అగ్ర జీవిత లక్ష్యాలుగా ప్రయాణ సాహసాలను ప్రారంభించడం. జీవనశైలి లక్ష్యాలతో పాటు కుటుంబం మరియు పిల్లల విద్యకు ఆర్థిక భద్రత కూడా మిలీనియల్స్ యొక్క ప్రధాన ప్రాధాన్యతలలో ఒకటి అని సర్వే వెల్లడించింది. బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇండియా లైఫ్ గోల్స్ ప్రిపేర్డ్నెస్ సర్వే 2023, ఇతర ప్రతివాద విభాగాలలో భారతదేశం యొక్క శక్తివంతమైన మిలీనియల్స్ లక్ష్యాలపై అంతర్దృష్టులను అందించడానికి రూపొందించబడింది. సమగ్ర అధ్యయనం 40కి పైగా జీవిత లక్ష్యాలను మ్యాప్ చేస్తుంది మరియు భారతీయులు ఈ లక్ష్యాలను సాధించడానికి తమను తాము ఎలా సిద్ధం చేసుకుంటున్నారో అంచనా వేస్తుంది. సర్వే యొక్క మిలీనియల్ ఎడిషన్, పని-జీవిత సమతుల్యత, ఆరోగ్యం మరియు ప్రయాణ సంబంధిత జీవిత లక్ష్యాల వైపు దృష్టిని పెంచుతున్న సర్వేలోని 85% మిలీనియల్స్తో పరివర్తనాత్మక జీవనశైలి వైపు మిలీనియల్స్లో గణనీయమైన మార్పును నొక్కి చెబుతుంది. ఇంకా, కుటుంబం మరియు పిల్లల విద్య కోసం ఆర్థిక భద్రత మొదటి 10 లక్ష్యాలలో ఒకటి.ముఖ్యంగా, సర్వేలోని మిలీనియల్స్ ఇప్పుడు సగటున 12 జీవిత లక్ష్యాలను కలిగి ఉన్నాయి, ఇది 2019లో ఐదుతో పోలిస్తే రెట్టింపు అయింది. ఇది ముఖ్యంగా మిలీనియల్ జనాభాలో ఆకాంక్షల విస్తృత పరిధిని ప్రతిబింబిస్తుంది.మిలీనియల్స్ పూర్తి పని-జీవిత సమతుల్యత మరియు సంపూర్ణ శ్రేయస్సు యొక్క ఆకాంక్షల ద్వారా నడపబడుతున్నాయి. వారు ఒకదానికొకటి త్యాగం చేయవలసిన అవసరం లేకుండా అనేక ఇతర జీవిత లక్ష్యాలతో పాటు ఈ రెండింటినీ సాధించే ప్రయత్నంలో ఉన్నారు. మేము వారి లక్ష్యాలను భద్రపరచడానికి మరియు సాధించడానికి జీవిత బీమా యొక్క ప్రాముఖ్యతను వారు గుర్తించడం ప్రోత్సాహకరంగా ఉంది, వారి వద్ద చాలా సమాచార సంపద ఉన్నప్పటికీ, వారు తమ బహుళ జీవిత లక్ష్యాలను సాధించడానికి సరిపోని దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికను గుర్తించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. మా ఫ్లెక్సిబుల్ మరియు డిఫరెన్సియేటెడ్ ప్రొడక్ట్ సొల్యూషన్స్తో పాటు డిజిటల్-సెంట్రిక్ సులభ అనుభవంతో ఈ లైఫ్ మాక్సిమైజర్ల కోహోర్ట్కు బలమైన ప్రతిపాదనను అందిస్తున్నామని నమ్ముతారు. అని బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ చంద్రమోహన్ మెహ్రా తెలిపారు. కాంతర్ బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇండియా లైఫ్ గోల్స్ ప్రిపేర్డ్నెస్ సర్వే 2023ని మెట్రోలు, టైర్ 1 మరియు ఎమర్జింగ్ టైర్ 2 సిటీలతో సహా 13 నగరాల్లో 1936 మందితో నిర్వహించింది. ఉత్తరం: న్యూఢిల్లీ, లూధియానా మరియు బరేలీ, తూర్పు: కోల్కతా, పాట్నా మరియు భువనేశ్వర్, పశ్చిమం: ముంబై, సూరత్ మరియు అమరావతి, దక్షిణం: చెన్నై, బెంగళూరులు ఉన్నాయి.




## అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో బాలీవుడ్ సూపర్‌స్టార్ రన్‌బీర్‌కపూర్

తెలుగు ప్రేక్షకులకు తిరుగులేని వినోదాన్ని అందిస్తోన్న తెలుగు ఓటీటీ ఆహా లో బ్లాక్ బస్టర్ టాక్ షో అన్స్టాపబుల్ విత్ ఎన్బీకే గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు... రేటింగ్స్ పరంగానూ టాప్లో కొనసాగుతున్న ఈ షో ఇప్పుడు మరిన్ని అదనపు హంగులతో ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైంది. అందులో భాగంగా బాలీవుడ్ సూపర్ స్టార్ రణ్బీర్ కపూర్ ఈ టాక్షోకు అతిథిగా రాబోతున్నారు. అన్స్టాపబుల్ విత్ ఎన్బీకే తొలి సీజన్కి వచ్చిన రెస్పాన్స్ ఇచ్చిన ఇన్స్పిరేషన్తో ప్రారంభించిన రెండో సీజన్ మరింతగా దూసుకెళ్లింది. ఓ వైపు సినీ అగ్ర తారలు, ప్రముఖ పొలిటికల్ లీడర్స్ కాంబినేషన్లో ఈ టాక్ షో ప్రేక్షకులకు తిరుగులేని ఎంటర్టైన్మెంట్ను అందించింది. ఈ టాక్ షో సెకండ్ సీజన్ ఊహించిన దాని కంటే ఎక్కువ స్పందనను రాబట్టుకోవటమే కాదు 850 స్ట్రీమింగ్ మినిట్స్ను సాధించి ఓటీటీ హిస్టరీలోనే సరికొత్త చరిత్రను సృష్టించింది. అందులో భాగంగా బాలీవుడ్ స్టార్స్ సైతం ఈ షోలో పాల్గొనటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సెన్సేషనల్ టాక్ షోలో బాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానాన్ని సంపాదించుకున్న సూపర్స్టార్ రణ్బీర్ కపూర్ పాల్గొనబోతున్నారు. ఆయనతో పాటు హీరోయిన్ రష్మిక మందన్న, విజనరీ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కూడా పాల్గొంటున్నారు. ఈ స్టార్స్ నటించిన యానిమల్ సినిమాను ప్రమోట్ చేయటంలో భాగంగా అన్స్టాపబుల్ స్పాట్ లైట్లో భాగమవుతున్నారు. మరచిపోలేని టాలెంట్, చర్మిష్మా, ఎంటర్టైన్మెంట్ల కలయికలో హద్దులను చేరిపేసేలా, సరికొత్త ప్రమాణాన్ని సృష్టించేలా ఈ అద్భుతమైన టాక్ షో ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధంగా ఉంది.

## కోల్ ఇండియాకు లాభాల పంట



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202324) రెండో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ ఇంధన దిగ్గజం కోల్ ఇండియా పటిష్ట ఫలితాలు సాధించింది. జూలైసెప్టెంబర్ (క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 13 శాతం వుంజుకుని రూ. 6,800 కోట్లను తాకింది. అధిక అమ్మకాలు ఇందుకు సహకరించాయి. గతేడాది(202223) ఇదే కాలంలో రూ. 6,044 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ. 15.25 చొప్పున తొలి మధ్యంతర డివిడెండును బోర్డు ప్రకటించింది. కాగా.. మొత్తం అమ్మకాలు సైతం రూ. 27,539 కోట్ల నుంచి రూ. 29,978 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు 9 శాతం పెరిగి రూ. 26,000 కోట్లను దాటాయి. ఈ కాలంలో ఇంధన కొనుగోలు ఒప్పందం(ఎఫ్ఎస్ఏ)లో భాగంగా ఒక్కో టన్ను బొగ్గుకు సగటున దాదాపు రూ. 1,542 చొప్పున లభించినట్లు కంపెనీ వెల్లడించింది. దేశీ బొగ్గు ఉత్పత్తిలో 80 శాతం వాటాను ఆక్రమిస్తున్న కంపెనీ తాజా సమీక్షా కాలంలో 157.42 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేసింది. గతేడాది క్యూ2లో 139.23 ఎంటీ బొగ్గు మాత్రమే ఉత్పత్తయ్యింది. ఇక అమ్మకాలు సైతం 154.53 ఎంటీ నుంచి 173.73 ఎంటీకి జంప్ చేశాయి. ఈ ఏడాది 780 ఎంటీ విక్రయాలను కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే.

## మహీంద్రా 36 శాతం అమ్మకాల వృద్ధి

దేశీయ యుటిలిటీ వాహన తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా 2023 అక్టోబర్లో 43,708 వాహనాలను విక్రయించింది. గత ఏడాది ఇదే నెల గణాంకాలను పరిశీలిస్తే 32,186 యూనిట్ల విక్రయంతో 36 శాతం అమ్మకాల వృద్ధి నమోదైంది. కంపెనీ గత నెలలో 13,578 యూనిట్ల స్కార్పియో నేమ్ప్లేట్ను (స్కార్పియో ఎన్ + స్కార్పియో క్లాసిక్) విక్రయించగా, 2022 అక్టోబర్లో ఈ సంఖ్య 7438 యూనిట్లుగా ఉంది. ఇది కాకుండా అక్టోబర్ 2023లో 9,647 యూనిట్ల బొలెరో, 9,297 యూనిట్ల 700 విక్రయించబడ్డాయి. ఇక థార్ గురించి చెప్పాలంటే గత నెలలో 5,593 యూనిట్లు అమ్ముడయ్యాయి.

## సౌత్-ఇండియా నుండి మహేష్ దత్తా- సీమా పహ్వా




ఎన్ఎస్డితో సహా ఢిల్లీలోని అన్ని రెపర్టరీ థియేటర్ కంపెనీలలో పనిచేసిన ప్రముఖ నటి మరియు దర్శకురాలు సీమా పహ్వా 1970లో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించారు. భారతదేశపు మొదటి సోప్ ఒపెరా 'హమ్ లోగ్' (1984)లో కూడా నటించేందుకు థియేటర్ ఆమెను అనుమతించింది. ఆమె ఈ రోజు ప్రముఖ చలనచిత్ర, ఓటిటి మరియు టెలివిజన్ నటి అయినప్పటికీ, థియేటర్తో ఆమె అనుబంధం విడదీయబడలేదు. నాటక రచయిత మహేశ్ దత్తాని టెలిప్లే 'హస్ముఖ్ సాహబ్ కి వాసియాత్'లో నటించిన ఆమె, ఈ నాటకం ఇప్పుడు కన్నడ మరియు తెలుగులో ప్రసారం కానున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, మహేష్తో కలిసి పనిచేయడం చాలా అద్భుతంగా ఉంది. అతను కర్ణాటకకు చెందినవాడు అయినప్పటికీ, అతని కథలు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను కనుగొన్నాయి మరియు అతని నాటకాలలో ఒకటి ఇప్పుడు కన్నడ మరియు తెలుగులోకి అనువదించబడటం సముచితం అని అన్నారు. ఒక నిరంకుశ వ్యాపారవేత్త (మోహన్ అగాషే) చుట్టూ తిరిగే టెలిప్లేలో ఒక ముఖ్యమైన పాత్ర పహ్వా పోషించింది, అతను తాను మరణించిన తర్వాత కూడా వీలునామా ద్వారా తన కుటుంబాన్ని తారుమారు చేయడానికి ప్రయత్నిస్తాడు. దత్తాని సమర్థుడైన దర్శకుడే కాకుండా టెలిప్లే రచయిత కూడా అయినందున తన పాత్రను డీకోడ్ చేయడం తనకు సులభమైందని ఆమె చెప్పారు. ఆమె మాట్లాడుతూ థియేటర్పై అతని అవగాహన చాలా లోతైనది. అతను మాకు గిరీష్ కర్నాడ్ మరియు బివి కారంత్ వంటి మహోన్నత వ్యక్తులను అందించిన నాటక వాంశత్వం నుండి వచ్చారు అని అన్నారు. కన్నడ మరియు తెలుగు ప్రేక్షకులు 'హస్ముఖ్ సాహబ్ కీ వాసియాత్' హాస్యాన్ని ఆదరిస్తారా అని అడిగినప్పుడు, వినోదం లేదా భావోద్వేగాలకు భాష ఉందని అనుకోను. ఈ టెలిప్లే లేవనెత్తే సమస్యలు దక్షిణ భారతదేశంలో లేదా ప్రపంచంలోని మరే ఇతర ప్రాంతంలోనైనా బయటపడవచ్చు అని అన్నారు. మహేష్ దత్తాని చిత్రీకరించిన ఈ టెలిప్లేలో మోహన్ అగస్గే, అచింత్ కౌర్, మోనా వాసు మరియు గగన్ సేథి కూడా నటించారు. ఇది నవంబర్ 19న ఎయిర్టెల్ థియేటర్, డిష్ టీవీ రంగ్మంచ్ యాక్టివ్ మరియు డి2హెచ్ రంగ్మంచ్ యాక్టివ్లో ప్రసారం చేయబడుతుంది.

## స్పార్క్స్ శీతాకాల 23 కలెక్షన్



స్పోర్ట్స్ రంగంలో స్పార్క్స్ బ్రాండ్ గురించి అందరికి తెలిసిందే. ఎంతో అద్భుతమైన నాణ్యమైన ఉత్పత్తులు స్పార్క్స్ బ్రాండ్ లో ఉంటాయి. ఈ బ్రాండ్ రిలాక్స్ కంపెనీ ద్వారా మార్కెట్ లోకి వస్తాయి. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తుల ద్వారా అందర్నీ ఆకట్టుకున్న స్పార్క్స్ బ్రాండ్... ఇప్పుడు ఈ శీతాకాలం 23 కలెక్షన్ ను విడుదల చేసింది. సరికొత్త ఫ్యాషన్ తో ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అయ్యే నేటి యువత కోసం కంఫర్ట్ మరియు స్టైల్ ని పునర్నిర్వచిస్తూ ఈ శీతాకాల 23' కలెక్షన్ను ప్రారంభించింది. మీ వేడుకకు సరిగ్గా సరిపోయేటటువంటి విధానంతో, స్పార్క్స్ తన అథ్లెయిజర్ లైఫ్స్టైల్ కలెక్షన్ నుండి 100కి పైగా షూ డిజైన్ల యొక్క అద్భుతమైన శ్రేణిని కలిగి ఉన్న స్పార్క్స్ ఇట్స్ ఇన్ మీ క్యాంపెయిన్ ని ద్వారా ఈ కొత్త కలెక్షన్ ను పరిచయం చేసింది. శీతాకాల కలెక్షన్ అనేది ఆధునిక మరియు అత్యాధునిక సాంకేతికతతో రూపొందిన ఉత్పత్తులకు నిదర్శనం. ప్రతి జత స్పార్క్స్ ఫుట్ వేర్ అసమానమైన సౌలభ్యం, మన్నిక మరియు ఫిట్ని అందిస్తాయి. ఇవి ధృఢంగా అనిపించడమే కాకుండా ఉన్నతమైనదిగా కూడా అనిపిస్తాయి. తమ ఫుటే వేర్ ఎంపికలలో సౌలభ్యం, నాణ్యత మరియు వైవిధ్యాన్ని కోరుకునే యంగ్ మరియు డైనమిక్ వ్యక్తులు ఈ సరికొత్త కలెక్షన రేంజ్ ని చూసి ఆనందిస్తారు. స్పార్క్స్ శీతాకాల కలెక్షన్ యొక్క అద్భుతమైన డిజైన్, వివిధ రకాల ఉపరితలాలపై అసాధారణమైన ట్రాక్షన్ను అందించే కఠినమైన ఏకైక భాగాన్ని కలిగి ఉంది. తద్వారా వీటిద్వారా వినియోగదారులు గొప్పదైన కంఫర్ట్ అనుభూతి చెందుతారు. .

ఈ సందర్భంగా రిలాక్సో ఫుట్ వేర్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గౌరవ్ దువా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... స్పార్క్స్ ఆటమ్ వింటర్ 23' యొక్క లేటెస్ట్ కలెక్షన్ స్టైల్, కంఫర్ట్ మరియు క్వాలిటీ యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని సూచిస్తుంది. మొదటి రోజు నుండి మేము సరికొత్త కలెక్షన్ ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాము. వారి రోజువారీ పనులను మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు మరింత శక్తిని అందించేవి ఫుట్ వేర్. ఈ కొత్త కలెక్షన్ ఈ స్ఫూర్తిని అందిస్తుంది. అదే స్పార్క్స్ ఇట్స్ ఇన్ మి అని అన్నారు ఆయన.

## భారత్ రోడ్లపై కియా జోరు



మన దేశంలో హ్యుందాయ్ రెండో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ. అక్టోబర్ నెలలో 55,000 వాహనాలను విక్రయించడంలో కంపెనీ విజయం సాధించింది. ఎప్పటిలాగే మారుతీ సుజుకీ ఛార్టో మొదటి స్థానంలో ఉండగా, టాటా మోటార్స్ మూడో స్థానంలో ఉంది. దేశంలో మహీంద్రా కార్లకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా, టాటా మోటార్స్, మహీంద్రా మధ్య వ్యత్యాసం క్రమంగా తగ్గుతోంది. కియా గురించి చెప్పాలంటే గత నెలలో టాప్ కారు కంపెనీల జాబితాలో టయోటాను దాటి ఐదో స్థానాన్ని సాధించగలిగింది. కొరియన్ కార్ల బ్రాండ్ కియా 2023 అక్టోబర్లో మొత్తం అమ్మకాలను 24,351 యూనిట్లుగా నమోదు చేసింది. అయితే గత ఏడాది ఇదే నెలలో ఈ సంఖ్య 23,323 యూనిట్లుగా ఉంది. ఇది వార్షిక ప్రాతిపదికన నాలుగు శాతం పెరిగింది. గత నెలలో కియా కొత్త సెల్టోస్కు సంబంధించి 12,362 యూనిట్లు, కారెన్స్ ఎంపీవీకి సంబంధించి 5,355 యూనిట్లను విక్రయించగా, సోనెట్ 6,493 యూనిట్లు, ఈవీ6కి సంబంధించి 141 యూనిట్లు అమ్ముడుపోయాయి. ఈ దీపావళికి తమ కార్లపై భారీ తగ్గింపులను అందజేస్తున్న కంపెనీల్లో వోల్వో కూడా చేరింది. దీని కార్లపై ఏకంగా రూ.ఏడు లక్షల వరకు తగ్గింపును అందిస్తున్నారు. 'ఫెస్టివ్ డిలైట్' ఆఫర్లో భాగంగా వోల్వో... ఎక్స్సి40 రీఛార్జ్ ఈవీ, ఎక్స్సి60 ఎస్యూవీలపై భారీ తగ్గింపులను అందించింది.

## హ్యుందాయ్ 55,128 యూనిట్ల విక్రయాలు



కొరియన్ కార్ల కంపెనీ హ్యుందాయ్ 2023 అక్టోబర్లో మొత్తం 55,128 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. గత ఏడాది ఇదే నెలలో విక్రయించిన 48,001 యూనిట్లతో పోలిస్తే, వార్షిక ప్రాతిప దికన అమ్మకాలలో 15 శాతం పెరుగుదల సాధించింది. క్రెటా గత నెలలో 13,077 యూనిట్ల అమ్మకాలతో బ్రాండ్లో అత్యధికంగా అమ్ముడైన మోడల్గా నిలిచింది. గత ఏడాది ఇదే నెలలో 11,880 యూనిట్లను హ్యుందాయ్ విక్రయించింది. గతేడాదితో పోలిస్తే 10.08 శాతం అమ్మకాల వృద్ధిని నమోదు చేసింది. హ్యుందాయ్ వెన్యూ గురించి మాట్లాడితే 2023 అక్టోబర్లో 11,581 యూనిట్ల అమ్మకాలతో ఇది అత్యధికంగా అమ్ముడైన రెండో మోడల్గా నిలిచింది. గత సంవత్సరం ఇదే నెలలో 9,585 యూనిట్లను కంపెనీ విక్రయించింది.

ఇది కాకుండా ఇతర కార్ల గురించి చెప్పాలంటే 2023 అక్టోబర్ నెలలో ఎక్స్టర్ మైక్రో ఎస్యూవీ 8,097 యూనిట్లు, ఐ20 హ్యాచ్బ్యాక్ 7,212 యూనిట్లు అమ్ముడుపోయాయి. గత నెలలో కంపెనీ గ్రాండ్ ఐ10 నియోస్ 6,552 యూనిట్లు, ఆరా 4,096 యూనిట్లను విక్రయించింది. ఇది కాకుండా

# అధునాతన ఈవిగా వస్తున్న లాంబ్రెట్టా

1960, 1970ల దశకంలో లాంబ్రెట్టా భారతదేశంలో చాలా ప్రజాదరణ పొందిన స్కూటర్ బ్రాండ్. అయితే ఆధునిక, దేశీయ స్కూటర్ బ్రాండ్లు వచ్చిన తర్వాత ఈ ఇటాలియన్ బ్రాండ్ భారతదేశం నుంచి కనుమరుగు అయిపోయింది. యూరోపియన్ మార్కెట్లలో మాత్రం టూ వీలర్ విభాగంలో లాంబ్రెట్టా బలమైన బ్రాండ్గా మిగిలిపోయింది.

**లాంబ్రెట్టా ఎలెట్రా**

ఇప్పుడు ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు ప్రపంచం పెరుగుతోంది. లాంబ్రెట్టా కూడా ఈ విభాగంలోకి ప్రవేశించింది. కంపెనీ తన మొదటి బ్యాటరీ ఆపరేటెడ్ మోడల్ను కూడా పరిచయం చేసింది. ఈఐసీఎంఏ 2023లో లాంబ్రెట్టా తన మొదటి ప్రోటోటైప్ ఎలక్ట్రిక్ స్కూటర్ని ప్రదర్శించడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఎలెట్రా అనే ఈ ప్రోటోటైప్ క్లాసిక్ లాంబ్రెట్టా స్కూటర్కి అధునాతన వెర్షన్గా రానుంది.

**లాంబ్రెట్టా ఎలెట్రా స్టైలింగ్ ఎలా ఉంది?**

ప్రస్తుతం ఈ స్కూటర్ కాన్సెప్ట్ మోడల్ని కంపెనీ డిస్ప్లే చేసింది. దీన్నే ప్రొడక్షన్ మోడల్గా తీసుకువస్తామని కంపెనీ హామీ ఇచ్చింది. కొత్త లాంబ్రెట్టా దాని డిజైన్ వివరాలను లాంబ్రెట్టా 1, దాని సక్సెసర్ ఎల్ఐ-150 సిరీస్ 2తో సహా పాత మోడళ్ల నుండి తీసుకుంటుంది. అయినప్పటికీ ఇందులో చాలా కొత్తదనం ఉంది. అదనంగా లాంబ్రెట్టా హెక్సాగోనల్ ఎల్ఈడీ హెడ్ల్యాంప్ల వంటి అధునాతన టచ్లను కూడా కలిగి ఉంది. ఈ హెడ్ల్యాంప్ల కారణంగా 21వ శతాబ్దపు స్కూటర్గా మారింది.

ఉడెన్ 'రిట్రాక్టబుల్' బ్రేక్ లీవర్, 'హుక్డ్' హెడ్ల్యాంప్, డిజిటల్ ఇన్స్ట్రుమెంటేషన్ను దాచి ఉంచే హ్యాండిల్బార్లను కూడా ఇందులో చూడవచ్చు. రిమోట్ బటన్ను టచ్ చేసినప్పుడు మెయింటెనెన్స్, బ్యాటరీ కంపార్ట్మెంట్కి సులభంగా యాక్సెస్ని ఇస్తూ, మొత్తం వెనుక భాగం ఆటోమేటిక్గా పైకి లేస్తుంది. స్కూటర్ బాడీలో హెల్మెట్ కంపార్ట్మెంట్ను కూడా కలిగి ఉంటుంది.

**లాంబ్రెట్టా ఎలెట్రా స్పెసిఫికేషన్స్**

4.6 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్తో పెయిర్ అయిన 11 కేడబ్ల్యూ (15 హెచ్పీ) ఎలక్ట్రిక్ మోటార్ ఈ స్కూటర్కు శక్తిని ఇస్తుంది. ఇందులో ఎకో, రైడ్, స్పోర్ట్ అనే మూడు రైడ్ మోడ్లు ఉన్నాయి.

ఎలెట్రా ఎకో మోడ్లో ఒక్కసారి ఛార్జ్ చేస్తే 127 కిలోమీటర్ల రేంజ్ను అందించగలదని లాంబ్రెట్టా పేర్కొంది. పనితీరు గురించి చెప్పాలంటే ఎలెట్రా గరిష్టంగా 110 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు.

220వీ హోమ్ ఛార్జర్తో దీని బ్యాటరీని ఐదు గంటల 30 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్ చేయవచ్చు.

ఫాస్ట్ ఛార్జర్ని ఉపయోగించి కేవలం 35 నిమిషాల్లో 80 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చు. స్టీల్ ట్రెల్లిస్ ఫ్రేమ్పై నిర్మించిన ఎలెట్రా సిగ్నేచర్ ట్రైలింగ్ లింక్



ఫ్రంట్ సస్పెన్షన్ వెనుక వైపున మోనో- షాక్తో వస్తుంది. బ్రేకింగ్ కోసం రెండు చివర్లలో సింగిల్ డిస్క్ బ్రేక్ సెటప్ అందించారు. దీని సీటు ఎత్తు 780 మిల్లీమీటర్లుగా ఉంది.




# ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ తట్ట బుట్ట

● ఇక సర్దుకోవలసిందే ● వారికీ ఆ విషయం తెలుసు ● బఘేల్‌కు సొంత స్థానంలోనే ఓటమి తప్పదు ● అబద్ధపు వాగ్దానాలతో జనాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ● ప్రధాని మోడీ నిశిత విమర్శలు

రాయిపూర్ : ఛత్తీస్‌గఢ్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో కసరత్తులు చేస్తోంది. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ఆ పార్టీపై బీజేపీ నేతలు ఎన్నో ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీ అయితే మొదటి నుంచే ప్రతి విషయంలోనూ కాంగ్రెస్ పార్టీని తప్పు పట్టుతూనే ఉన్నారు. తాజాగా ఆయన మరొకసారి కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ఛత్తీస్‌గఢ్‌లోని ముంగేలి జిల్లాలో నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ ప్రభుత్వంపై మోడీ నిప్పులు చెరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి కాంగ్రెస్ నిష్క్రమించే సమయం ఆసన్నమైందని, ఇచ్చిన వాగ్దానాలను ఆ పార్టీ నెరవేర్చలేదని ఆయన విరుచుకుపడ్డారు. భూపేష్ బఘేల్, ఉప ముఖ్యమంత్రి టీఎస్ సింగ్ దేవ్ మధ్య కుదిరిన అధికార భాగస్వామ్య ఒప్పందాన్ని ప్రధాని మోడీ తప్పు పట్టుతూ, తమ సొంత సీనియర్ నేతలను కాంగ్రెస్ పార్టీ మోసం చేయగలిగినప్పుడు, ప్రజలను ఇది ఉపేక్షిస్తుందా అని ప్రశ్నించారు. అబద్ధపు వాగ్ధానాలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని, ఇప్పటి వరకు వారికి ఇచ్చిన హామీలను ఆ పార్టీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లో తమ సమయం ముగిసిందన్న విషయం కాంగ్రెస్ పార్టీకి కూడా అర్థమైందని మోడీ వ్యాఖ్యానించారు. ఈసారి భూపేష్ తన సొంత నియోజకవర్గంలోనే ఓడిపోతారని తనకు ఢిల్లీలోని జర్నలిస్ట్ స్నేహితులు, రాజకీయ విశ్లేషకులు చెప్పారని మోడీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనను ఎంతగానో ద్వేషిస్తుందని, మొత్తం ఓబీసీ వర్గాన్ని ఆ పార్టీ దూషిస్తోందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 'కాంగ్రెస్ పార్టీ మోడీని ద్వేషిస్తోంది. ఇప్పుడు వాళ్లు మోడీ కమ్యూనిటీనీ ద్వేషించడం ప్రారంభించారు. కొన్ని నెలలుగా మోడీ పేరుతో మొత్తం ఓబీసీ వర్గాన్ని కాంగ్రెస్ దూషిస్తోంది. అలా చేయవద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసినా, వాళ్లు క్షమాపణలు చెప్పడానికి నిరాకరించారు. ఓబీసీ కమ్యూనిటీ పట్ల వారికి ఎంత ద్వేషం ఉందో చెప్పడానికి ఇదే ఉదాహరణ' అని మోడీ వ్యాఖ్యానించారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సేనని, బాబాసాహెబ్ రాజకీయాలను అంతం చేయడానికి కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆయన ఆరోపణలు గుప్పించారు. వోటు బ్యాంకు, బుజ్జగింపుల కోసం కాంగ్రెస్ ఏమీ చేయడానికైనా సిద్ధపడుతుందని ప్రధాని మోడీ తూర్పారబట్టారు. ఇది ఇలా ఉండగా, ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.



ఈ నెల 7న 20 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగిలిన 70 స్థానాలకు 17వ తేదీన పోలింగ్ జరగనున్నది. కొన్ని సర్వేలు ఛత్తీస్‌గఢ్‌లో తిరిగి కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని తేల్చాయి. కానీ, బీజేపీ మాత్రం ఎటువంటి పరిస్థితుల్లోనూ అక్కడ అధికారం చేజిక్కించుకోవాలని సాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఛత్తీస్‌గఢ్ ఇచ్చింది తామేనని, సెంటిమెంట్‌తో వోటర్లను ఆకర్షించడానికి కూడా బీజేపీ వెనుకాడడం లేదు. మరి ఫలితాలు ఎలా వస్తాయో చూడాలి.

# అత్యద్భుతం

● అయోధ్య దీపోత్సవ్ ఫోటోలను షేర్ చేసిన ప్రధాని మోడీ ● 22.23 లక్షల దీపాలతో అయోధ్యలో దీపోత్సవ్ ● మరపురాని వేడుకగా అభివర్ణించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : దీపావళిని పురస్కరించుకుని ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్వహించిన దీపోత్సవ్ ఫోటోలను ప్రధాని నరేంద్ర మోడీ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. సరయూ నది తీరంలో నిర్వహిచిన ఆ వేడుకలో భాగంగా ఒకేసారి 22.23 లక్షలకు పైగా దీపాలు వెలిగించారు. నిరుటి కంటే 6.47 లక్షల దీపాలను అధికంగా వెలిగించారు. ఇది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. ఆ ఫోటోలను పంచుకున్న మోడీ దీపోత్సవాన్ని అత్యద్భుతమైన, మరపురాని వేడుకగా అభివర్ణించారు. నిరుడు 15 లక్షల దీపాలు వెలిగించి నెలకొల్పిన రికార్డును ఈసారి అంతకు మించిన దీపాలతో అయోధ్య తన రికార్డును తానే బద్దలు కొట్టింది. ఈ కార్యక్రమంలో 25 వేల మందికి పైగా వలంటీర్లు భాగస్వాములయ్యారు. ఈ ఏడాది దీపోత్సవ్‌కు 50 దేశాల రాయబారులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## తిరుమల సమాచారం

### శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా దీపావళి ఆస్థానం



తిరుమల మేజర్ న్యూస్ : శ్రీవారి ఆలయంలో ఆదివారం దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ అర్చకులు, తిరుమల జీయంగార్లు, టీటీడీ ఉన్నతాధికారుల సమక్షంలో బంగారువాకిలి చెంత ఆగమోక్తంగా ఆస్థాన వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా 'దీపావళి ఆస్థానాన్ని' శాస్త్రోక్తంగా నిర్వహించిట్లు తెలిపారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్టు చెప్పారు. ఈ దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఛైర్మన్ ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయంలో మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన పట్టు వస్త్రాలు సమర్పించి రూపాయి హారతి, ప్రత్యేక హారతులను నివేదించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. ఈ ఆస్థానంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, డిఎల్ ఓ వీర్రాజు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఎస్ ఈ -2 జగదీశ్వర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, విజివో నంద కిషోర్, పేష్కార్ శ్రీహరి, ఫార్పతేధార్ ఉమా మహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చట్టాలను అతిక్రమిస్తోంది

● భారత్‌పై మరోమారు కెనడా ప్రధాని ట్రూడో విమర్శలు ● చట్టాల అతిక్రమణ వల్ల అందరికీ ముప్పేనని హెచ్చరికలు ● కెనడా పౌరుడి హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని మరోమారు ఆరోపణ



ఒట్టావా : కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరొక సారి ఇండియాపై నోరు పారేసుకున్నారు. భారతదేశంపై ట్రూడో పరోక్షంగా విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయ చట్టాలను అతిక్రమిస్తోందని, పెద్ద దేశాలు ఇలా నిబంధనలను అతిక్రమించడం ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు స్మార్ట్ ఎనర్జీ గ్రిడ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ట్రూడో మీడియాతో మాట్లాడారు. భారత్‌తో సంబంధాలపై మీడియా అడిగిన ప్రశ్నలకు ట్రూడో జవాబు ఇస్తూ, ప్రపంచంలోని పెద్ద దేశాలు అంతర్జాతీయ చట్టాలను లెక్క చేయకుండా వ్యవహరించడం తీవ్ర ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. దీని వల్ల మిగతా దేశాలకు ముప్పు జరగవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశాడు. భారత్‌ను ఉద్దేశించి ట్రూడో పరోక్షంగా ఆరోపణలు గుప్పించారు. కెనడా పౌరుడిని విదేశీ ఏజెంట్లు కెనడా గడ్డ మీద హత్య చేయడం తీవ్రమైన విషయమని ఇయన అన్నారు. ఈ హత్య ఇండియన్ ఏజెంట్ల పనేనని ఆషామాషీగా చెప్పడం లేదని, తమ వద్ద సమాచారం ఉందని ఆయన చెప్పారు. ఈ అంశాన్ని తమ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని, బాధితుల విచారణకు సహకరించాలని భారత్‌కు విజ్ఞప్తి చేశామని ఆయన చెప్పారు. అయితే, భారత్ నుంచి సరైన సహకారం అందడం లేదని ఆయన విమర్శించారు. దీంతో ఈ అంశాన్ని అమెరికా సహా మిత్ర దేశాల దృష్టికి తీసుకువెళ్లినట్లు ట్రూడో వివరించారు.

**జైశంకర్ స్పందన**

కెనడా ప్రధాని ట్రూడో ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్పందిస్తూ, చట్టాలను అతిక్రమించడం భారతదేశ విధానం కాదని స్పష్టం చేశారు. ఒక దేశాన్ని ప్రత్యేకంగా వేలెత్తి చూపుతున్నవుడు నిర్దిష్టమైన ఆధారాలు ఉండాలని ఆయన హితవు పలికారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న అటువంటి ఆధారాలను చూపించాలని ట్రూడోను ఉద్దేశించి జైశంకర్ వ్యాఖ్యానించారు. వాటిని పరిశీలించిన తరువాత స్పందిస్తామని మంత్రి చెప్పారు.

# జానారెడ్డి సహా పలువురి నామినేషన్ల తిరస్కరణ




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. నల్లగొండ నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైంది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు కాగా.. వాటిలో చాలావరకు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు తెలుస్తోంది. నాగార్జున సాగర్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ నేత జానారెడ్డి తనయుడు జైవీర్రెడ్డి పోటీ చేస్తున్నారు. అయితే జానారెడ్డి నామమాత్రంగా నామినేషన్ దాఖలు చేశారు. ఇవాళ తెలంగాణలో ఎన్నికల నామినేషన్ల పరిశీలన జరగ్గా జానారెడ్డి దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీనితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ సంఖ్యలో నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడలో 2 నామినేషన్ల తిరస్కరణకు గురయ్యాయి. అటు కరీంనగర్ మానకొండూరులోనూ ఏడుగురి నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి 21మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేయగా.. 18మంది అభ్యర్థుల నామినేషన్ లు ఆమోదం పొందాయి. సరైన పత్రాలు లేకపోవడంతో ముగ్గురి నామినేషన్లను అధికారులు తిరస్కరించారు.

**మహబూబాబాద్ జిల్లా:**
మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి 22 నామినేషన్లు దాఖలు కాగా 7 నామినేషన్లు తిరస్కరణ
బరిలో 15 మంది అభ్యర్థులు

**కామారెడ్డి జిల్లా**
మొత్తం 19 మందికి గాను పరిశీలనలో 2 పోగా 17 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.
జుక్కల్ ఎన్నికల బరిలో 23 మంది అభ్యర్థులు.
పరిశీలనలో 5 గురు అభ్యర్థుల నామినేషన్ రిజెక్ట్ చేసిన అధికారులు.
28 నామినేషన్లకు గాను 23 మంది నామినేషన్లు ఆమోదించిన రిటర్నింగ్ అధికారి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**
ఇల్లందులలో 34 మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు
పరిశీలనలో నలుగురు అభ్యర్థుల తొలగింపు

**ఖమ్మం జిల్లా:**
పాలేరు నియోజకవర్గం నుంచి దాఖలైన నామినేషన్ లు 58
రిజెక్ట్ చేసినవి ఐదు
ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు 53 మంది అభ్యర్థులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
పినపాక నియోజకవర్గంలో మొత్తం దాఖలైన 25 మంది అభ్యర్థులు నామినేషన్లను
ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించిన అధికారులు
బరిలో 23మంది అభ్యర్థులు

**ఖమ్మం జిల్లా:**
సత్తుపల్లి నియోజకవర్గంలో మొత్తం 41నామినేషన్లు దాఖలు
తిరస్కరణకు గురైన 6 నామినేషన్లు
పోటీలో 25 మంది అభ్యర్థులు

**సూర్యాపేట జిల్లా :**
సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గానికి 42 మంది అభ్యర్థులు 81 నామినేషన్లు దాఖలు
నామినేషన్ల పరిశీలనలో భాగంగా 10 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ

**జోగులాంబ గద్వాల జిల్లా:**
గద్వాల అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా దరఖాస్తు చేసిన నామినేషన్లలో 20 దరఖాస్తులకు ఆమోదం,
5 నామినేషన్ లు సరైన డాక్యుమెంట్ లేని కారణంగా తిరస్కరించిన జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి

**నిర్మల్ నియోజకవర్గం:**
మూడు నామినేషన్లు తిరస్కరించిన రిటర్నింగ్ అధికారి
ఎన్నికల బరిలో పదేహేను మంది అభ్యర్థులు

**నారాయణపేట జిల్లా**
మక్తల్ లో మొత్తం 15 నామినేషన్లలో మూడు నామినేషన్లు తిరస్కరణ.
నామినేషన్ల పరిశీలనలో అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ
రాష్ట్ర వ్యాప్తంగా 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థుల తిరస్కరణ
స్టేషన్ ఘనపూర్, ఆలేరు, పాలకుర్తి, మధిర, భువనగిరి, బహదూర్ పుర, జనగామ సెగ్మెంట్ల అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరించిన లు

**ఆదిజలాబాద్ జిల్లా:**
ఖానాపూర్ నియోజకవర్గంలో నామినేషన్లు దాఖలు చేసిన 17 మంది
వివిధ కారణాలతో 4 గురు రిజెక్ట్
బరిలో మొత్తం 13 మంది అభ్యర్థులు

**కరీంనగర్ జిల్లా:**
చొప్పదండి నియోజకవర్గంలో 18మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు..
లింగాల లచ్చయ్య అనే స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరించిన ఎన్నికల అధికారులు.

**పెద్దపల్లి జిల్లా:**
మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్లు దాఖలు చేసిన 28 మంది అభ్యర్థులు..
నలుగురి నామినేషన్ల తిరస్కరణ.

**కరీంనగర్ జిల్లా:**
కరీంనగర్ అసెంబ్లీలో ఏడుగురి నామినేషన్ల తిరస్కరణ..
31 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం.
హుజూరాబాద్ అసెంబ్లీలో ఏడుగురి నామినేషన్ల తిరస్కరణ..
13 మంది అభ్యర్థుల నామినేషన్ల ఆమోదం.

**పెద్దపల్లి జిల్లా:**
పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పూర్తయిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ.
మొత్తం దాఖలైన నామినేషన్లు 30.
తిరస్కరణకు గురైన నామినేషన్లు 5.
పోటీలో నిలిచిన అభ్యర్థులు 25 మంది.

**కామారెడ్డి జిల్లా**
ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి 16 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఇద్దరి నామినేషన్లను తిరస్కరించిన ఎన్నికల అధికారులు

**కామారెడ్డి జిల్లా:**
కామారెడ్డి నియోజక వర్గంలో ఎన్నికల బరిలో 58 మంది అభ్యర్థులు.
6 గురు అభ్యర్థుల నామినేషన్ రిజెక్ట్ చేసిన అధికారులు.
64 నామినేషన్లకు గాను 58 మంది నామినేషన్లు ఆమోదించిన రిటర్నింగ్ అధికారి.

## మార్పులు, చేర్పులకు నో ఛాన్స్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో మహిళల ఓట్లు కూడా కీలకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అధికారం కోసం పోరాటం చేస్తున్న రాజకీయ పక్షాలు ఆ దిశగా దృష్టి సారించాయి. ఇప్పటికే తెలంగాణలో రాజకీయ వేడి రాజుకుంటోంది. కొన్ని చోట్ల బరిలో నిల్చున్న అభ్యర్థులపై దాడులు కూడా జరుగుతున్నాయి. ఈ సారి జరగనున్న ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య భీకర పోరు జరగనుంది. బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ ఏమేరకు క్యాష్ చేసు కుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే నేతల మధ్య మాటల తూటాలు హద్దులు దాటి పేలుతున్నాయి. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయినందున ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు ఉండవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. అంతే కాకుండా త్వరలోనే ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం కూడా జరుగుతుందని చెప్పారు. అయితే ఎన్నికల కమిషన్ లెక్కల ప్రకారం ఈసారి తెలంగాణలో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 3,26,18,205 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 1,62,98,418 మంది పురుష ఓటర్లు, 1,63,01,705 మంది మహిళా ఓటర్లున్నారు. పురుష ఓటర్లను సంఖ్యాపరంగా మహిళా ఓటర్లు మించిపోవడం ఇది తొలిసారి. అంతకుముందు జరిగిన ఎన్నికల్లో ఎప్పుడూ పురుష ఓటర్లే అధికంగా ఉండేవారు. ఇక ట్రాన్స్జెండర్ ఓటర్లు 2,676 మంది ఉన్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. ఇక ఈ ఎన్నికల నిర్వహణను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్నికల కమిషన్ ,ట్రాన్స్ జెండర్ల ఓటు నమోదు కోసం అన్ని జిల్లాల్లో క్యాంపులను నిర్వహించింది. మొత్తంగా జనవరి 2023 నుంచి ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకున్న వారి సంఖ్య 8.75 శాతం మేరా పెరిగింది. రాష్ట్రంలో 80 ఏళ్లకు పైబడిన ఓటర్లు 4,40,371 ఉండగా ఓటు హక్కు కలిగిన దివ్యాంగులు 5,06,921 మంది ఉన్నారు. ఇక ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్ ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు వెబ్సైట్కు లాగిన్ అవ్వాల్సిందిగా కోరారు. ఓటర్లు కూడా తమ పోలింగ్ స్టేషన్ను తెలుసుకోవచ్చని వివరించారు.

# శ్రీవారి సేవలో రేవంత్ రెడ్డి



తిరుమల మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంకు రాబోయే రోజుల్లో మంచి రోజులు రాబోతున్నాయని తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.. ఆదివారం ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి రేవంత్ రెడ్డి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.. దర్శనంతరం ఆలయ రంగనాయకులు మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.. ఆలయ వెలుపలుకు వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అభివృాఎద్ధి చెందాలని, ఆంధ్ర, తెలంగాణలో మానవ సంబంధాలు, ఆర్థిక, రాజకీయ సంబంధాలు మంచిగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర ప్రార్థించినట్లు తెలిపారు.. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసికట్టుగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు చెప్పారు.. రాబోయే రోజుల్లో తెలంగాణకు మంచి రోజులు రాబోతున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలియజేశారు.

## నన్ను ఓడించేందుకు రూ.200 కోట్లు ఖర్చు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నన్ను ఓడించేందుకు రూ. 200 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ములుగులో పోటీ చేస్తోంది నాగజ్యోతి కాదు.. కేసీఆర్, కేటీఆర్. దొంగ నోట్లు కూడా పంచుతున్నారు. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. సీతక్క మంత్రి అవుతుందంట అంటూ హేళన చేస్తున్నారు. బడుగు బలహీనవర్గాలు మంత్రులు కావద్దా?, ఇంకా దొరల చేతిలో బందీలుగా బతుకుదామా?, దొరల తెలంగాణ కావాలా..? ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలే తేల్చుకోవాలి. మనకు ఇల్లు, పోడు భూములకు పట్టాలు, మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వని బీఆర్ఎస్ నేతలు మన ఇళ్లల్లోకి వస్తే తిరగబడండి.. తరిమి కొట్టండి అని సీతక్క పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం మా పార్టీ పని చేస్తుంది



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అచ్చంపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజుపై జరిగిన దాడి ఘటన మీద విచారణ జరిపించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... బాలరాజుపై దాడి నెపాన్ని కాంగ్రెస్ పార్టీపై నెట్టడం సరికాదన్నారు. ఈ తొమ్మిదిన్నరేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ వైఫల్యాలే కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు అవుతున్నాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం తమ పార్టీ పని చేస్తుందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేస్తున్నారని, ఈ రెండు స్థానాల్లో అత్యధిక నామినేషన్లు దాఖలు అయ్యాయని గుర్తు చేశారు. ఆయన పోటీ చేసే స్థానాల్లో అత్యధిక నామినేషన్లు దాఖలయ్యాయంటే కేసీఆర్ ప్రజా వ్యతిరేక పాలనకు ఇది అద్దం పడుతోందన్నారు

# చంద్రబాబు రాసి ఇచ్చిన స్క్రిప్ట్ పురంధేశ్వరి చదువుతున్నారు

● బీజేపీ నాయకులకు మద్యం మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదు
● దేశంలో ఏ రాష్ట్రంలో లేని కార్యక్రమం మన రాష్ట్రంలో చేపట్టాం
● జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సందర్శించిన మాజీ మంత్రి వెలంపల్లి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 35,37,38,41,48 డివిజన్లలో 5 సచివాలయలలో పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్న ప్రజలకు మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ సచివాలయల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సందర్శించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ సచివాలయం పరిధిలో ఉన్న అందరికీ వైద్యం అందిస్తున్నారు. అధికారులు డాక్టర్లు సమన్వయంతో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఈ క్యాంపులు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో ప్రతి రోజు వేలాది మంది ప్రజలకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యం చేసి మందులు కూడా ఇస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని కార్యక్రమం మన రాష్ట్రం చేపట్టాం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.గతంలో బీజేపీ వాళ్ళు మద్యం స్కీమ్ పెడతానన్నారు ఒకసారి గుర్తుచేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర బీజేపీ నాయకులకు మద్యం మీద ఉన్న ప్రేమ రాష్ట్ర ప్రజల మీద లేదన్నారు. చంద్రబాబు రాసి ఇచ్చిన స్క్రిప్ట్ పురంధేశ్వరి చదువుతున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పురంధేశ్వరి కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ,ఆయా డివిజన్ల కార్పొరేటర్లు మండేపూడి చటర్జీ,షేక్ రెహముతున్నిసా,ఎండి ఇర్ఫాన్, అత్తులురి ఆదిలక్ష్మి, పెద్దబాబు, పోలిమెట్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పునాది పెంచుకుంటాం

● బిజెపి పాలనలో విలపిత భారత్ ● వైసిపి, టిడిపి, జనసేనలు బిజెపి విష కౌగిలినుండి బయటపడాలి
● ప్రజా ప్రణాళికను, ప్రజలకు వివరిస్తాం ● 15న ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయండి
● సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విజ్ఞప్తి




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను విస్మరించాయని, ఈ నేపథ్యంలో సిపిఎం ప్రజా ప్రణాళికను రూపొందించిందని, దీన్ని బుధవారం విజయవాడలో జరిగే బహిరంగసభలో ప్రజలకు వివరిస్తామని, దీని ద్వారా ప్రజా పునాదిని పెంచుకుంటామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.వి.కృష్ణ, దోనేపూడి కాశీనాథ్తో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజా పరిరక్షణ సభ సందర్భంగా రూపొందించిన క్లాత్ బ్యానర్లను ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఎజెండానూ ఈ సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళతామని తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతాలు నిర్వహించామని, ప్రజలు అనేక సమస్యలు వివరించారని తెలిపారు.

**బిజెపి పాలనలో విలపిత భారత్ :** కేంద్రంలో బిజెపి మోడీ ప్రచారం కోసం వికసిత భారత్ పేరుతో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో కేంద్ర పథకాలకు, ఆ పేరుతో మోడీకి ప్రచారం చేయిస్తూ ఆర్ఎస్ఎస్ ప్రచారకులుగా మారుస్తోందని విమర్శించారు. ఇప్పుడు దేశంలో వికసిత భారత్ లేదని, విలపిత భారత్ ఉందని ప్రజలు బాధల్లో ఉంటే విలాసవంతంగా ఉన్నట్లు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. ప్రజలు ఈ మోసాన్ని ప్రశ్నించాలని కోరారు. మోడీ పాలనలో మాటలు తప్ప చేతలు లేవని రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారని అన్నారు. కృష్ణా జలాల విషయంలో తీరని ద్రోహం చేస్తున్నా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష టిడిపి ప్రశ్నించడం లేదని విమర్శించారు. ప్రశ్నించడానికే పుట్టిందన్న జనసేన తెలంగాణాలో బిజెపితో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లోకి వెళుతోందని తెలిపారు. ఇక్కడ తెలుగుదేశంతో పొత్తు నడుపుతోందని వివరించారు. బిజెపి, కాంగ్రెస్కు సమాన దూరంలో ఉంటామని చెబుతున్న టిడిపి ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. ఈ నాలుగు పార్టీలు ప్రజల ఎజెండాను పక్కనబెట్టి సొంత ఎజెండాను నడుపుతున్నాయని తెలిపారు.

**నిజంగా పనులు చేస్తే జగన్ ప్రచారం ఎందుకు :** రాష్ట్రంలో వైసిపి వైఎపి నీడ్స్ జగన్ పేరుతో ప్రచారం చేస్తోందని, నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజలే నమ్ముతారని, ఇంటింటికీ పోయి ప్రచారం చేసుకోవాల్సిన అవసరం ఏమిటని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఒక వ్యక్తి మొత్తం వ్యవస్థను తలకిందుకు చేస్తారా అని ప్రశ్నించారు. చేసిన వాగ్దానాలు అమలు చేసి చెబితే ప్రజలు నమ్ముతారని తెలిపారు. సిపిఎం యాత్ర 26 జిల్లాల్లో పర్యటించిన సమయంలో అన్నిచోట్లా జగన్ పాలనలో అభివృద్ధి లేదని అన్నారు.

**రోడ్లు, తాగునీరు, పనీ ఏమీలేవు :** రాష్ట్రంలో రోడ్లు బాగోలేదని, తాగేందుకు మంచినీరు లేదని, ఉపాధి హామీ పని కూడా లేదని, అదే సమయంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కరెంటు ఛార్జీలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, మూడు నెలల్లో బిల్లులు రెట్టింపు అవుతున్నాయని పేర్కొన్నారు. దీనికి తోడు స్మార్ట్ మీటర్లు పెడతామని చెబుతున్నారని, ఇది మరింత భారమని పేర్కొన్నారు. అంబులెన్సులో పోయే రోడ్డులేదని, అదానీ కోసం రూ. 500 కోట్లతో అడవిలో హైవే వేస్తున్నారని విమర్శించారు. అదానీకి భూములు ఇచ్చేందుకు కనీసం గ్రామ సభలు కూడా నిర్వహించలేదని గిరిజనులను అమానవీయంగా భూముల నుండి గెంటేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కనీసం గౌరవించలేదని, అవమానించారని అంటే దేశ ప్రజలను అవమానించడమేనని తెలిపారు. కేంద్రం ట్రైబల్ సబ్ప్లాను అమలు చేయడం లేదన్నారు. ఈ నేపథ్యంలో అసమానతలు లేని అభివృద్ధి పేరుతో ప్రజా ప్రణాళికలను ప్రజల ముందు ఉంచుతున్నామని తెలిపారు.

**బూతులు తిట్టుకోవడమే వారి అజెండా :** రాష్ట్రంలో పాలకులు అభివృద్ధి మానేసి బూతులు తిట్టుకుంటున్నారని, వారి బూతులతో డిక్షనరీ తయారు చేయొచ్చని అన్నారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత తిట్లకు విమర్శలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఇక్కడ అవినీతిపై ఫిర్యాదు చేశానని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి చెబుతున్నారని, మరి కేంద్ర హోంశాఖ, సిబిఐ ఇప్పటి వరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బిజెపి నాయకులకే కేంద్రం స్పందించకపోతే సామాన్యులకు ఏం చేస్తుందని మండిపడ్డారు. ఇటువంటి బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన మద్దతు ఇవ్వడం పచ్చి అవకాశవాదమని అన్నారు. ఇప్పటికైనా ఆయా పార్టీలు బిజెపిని వదిలి బయటకు రావాలని కోరారు.

**10 గంటలకు ప్రదర్శన :** ప్రజారక్షణ భేరిలో ప్రదర్శనలో భాగంగా 15వ తేదీ ఉదయం 10 గంటలకు బిఆర్టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుండి ప్రదర్శన ప్రారంభమవుతుందని, 11 గంటలకు మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సభ ప్రారంభమవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తెలిపారు. సభ విజయవంతం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నగరంలో అన్నికూడళ్లలో తోరణాలు ఏర్పాటు చేశామన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే బహిరంగ సభలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, ఎస్.పుణ్యవతి, సీనియర్ నాయకులు పి.మధు ప్రసంగిస్తారని తెలిపారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి, సిహెచ్.బాబూరావు, కె.ప్రభాకరరెడ్డి, వి.వెంకటేశ్వర్లు, కె.లోకనాథం, కిల్లో సురేంద్ర ప్రసంగిస్తారని తెలిపారు.

# ఏపీలో అన్నీ కరవు జిల్లాలే

**మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో తీవ్రమైన కరవు నెలకొందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి ఆరోపించారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలన తీరుపై విమర్శలు గుప్పించారు. ఏపీలో 470 కరవు మండలాలు ఉంటే 103 మాత్రమే ప్రకటించారని విమర్శించారు. వరి సేద్యం తగ్గిపోయిందని.. రైతులు ఇతర పంటలు కూడా వేయట్లేదని చెప్పారు. రాష్ట్రంలో కరవు లేని జిల్లానే లేదన్నారు. జగన్ సీఎం అయ్యాక 9 విపత్తులు వచ్చాయని సోమిరెడ్డి మండిపడ్డారు.

# వెలంపల్లిని సత్కరించిన నగరాల సంఘం నాయకులు

**అన్ని జిల్లాలో ఉన్న నగరాలను బీసీ-డి లో చేర్చేందుకు**
**అవిశ్రాంత కృషి చేసిన వెలంపల్లి ప్రత్యేక ధన్యవాదాలు**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : స్థానిక భవాని పురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావును సోమవారం పలువురు నగరాల సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఉన్న నగరాలను బీసీ–డి లుగా పరిగణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిఓ జారీ చేయడం సంతోష దాయకమన్నారు.అన్ని జిల్లాలో ఉన్న నగరాలను బీసీ–డి చేర్చేందుకు అవిశ్రాంత కృషి చేసిన వెలంపల్లి శ్రీవాసరావుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి కి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎన్ వి రావు, పిళ్ళా రవి, శీరం వెంకట్రావు, మజ్జి శ్రీనివాస రావు, బాయన శేఖర్ బాబు, రాంపిళ్ల వాసు, నాగోతి శ్రీనివాసరావు, కొరగంజి చక్రవర్తి, ఇద్దిపిల్లి పవన్, పొట్నూరి శివ నాగేశ్వరరావు, అడ్డురి రాము, నాగోతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల జీవో సవరించండి

**మంత్రి అమర్‌నాథ్‌కు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ వినతి**

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ విడుదల చేసిన జీవో ను సవరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ కు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. జీవో నంబర్ 395/2023లో ఉన్న కొన్ని నిబంధనలు కారణంగా అత్యధిక శాతం మంది జర్నలిస్టులు ఎటువంటి లబ్ధి పొందలేరని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. మంత్రి నివాసంలో సోమవారం ఆయనను కలిసిన సొసైటీ ప్రతినిధులు జీవోలో ఉన్న కొన్ని నిబంధనలను సడలించాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి రీత్యా 60 : 40 ప్రాతిపదికన రూపొందించిన నిబంధనను అందరికీ అనువుగా ఉండేలా 90:10 నిష్పత్తిలో చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గతంలో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకి ఇచ్చిన నిబంధనలు పరిగణలోకి తీసుకొని ఇప్పుడు వాటిని వర్తింప చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు పొందిన వారిని మినహాయించవచ్చనీ ..కానీ భార్య పేరున గాని భర్త పేరున గాని ఇళ్ల స్థలం, ఫ్లాట్ ,ఇల్లు ఉంటే అనర్హులని ప్రకటించడం వలన ఎనభై శాతానికి పైగా జర్నలిస్టులు నష్టపోతారని వివరించారు.

ఈ నిబంధనను తొలగించేలా కృషి చేయాలని కోరారు. 2023లో అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు సీనియార్టీ ప్రాతిపదికన ఇళ్ల స్థలాల కేటాయింపునకు అర్హులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి వీలుగా దరఖాస్తు చేసుకునే సమయాన్ని ఆరువారాల నుంచి మూడు వారాలకు తగ్గించాలని కోరారు. విశాఖ నగరానికి దగ్గర్లో , నివాసయోగ్యం ఉన్నచోట స్థలాల కేటాయింపు జరిగేలా చూడాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 నిబంధన అమల్లో ఉన్నందున అక్కడ పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న అడ్డంకుల నేపథ్యంలో మైదాన ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి అమర్నాథ్ ను కోరారు. సొసైటీ ప్రతినిధులు తీసుకువచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 395లో ఎదురవుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు జి .జనార్దన్ రావు, అధ్యక్షుడు బి. రవికాంత్, సహాయ కార్యదర్శిలు ఎం.చిట్టిబాబు, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రంగులు మార్చే నైపుణ్యం పురంధేశ్వరి సొంతం

● బీజేపీలో ఎన్నాళ్లు ఉంటారో చెప్పగలరా పురందేశ్వరి? ● సెలెక్టివ్ అటెన్షన్ అనే మానసిక భ్రాంతిలో ఉన్న పురందేశ్వరి ● చంద్రబాబుపై లిక్కర్ స్కాం ఆధారాలు పురంధేశ్వరి సీఐడీకి అందజేయాలి ● వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ పెద్ద కూతురిగా పుట్టి ఆయన్నే వెన్నుపోటు పొడిచి, ఆయన వ్యతిరేక కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవి అనుభవించి అనంతరం కాంగ్రెస్ క అధికారం దక్కదని బీజేపీలో చేరి, ఆ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలి పదవి చేపట్టిన పురందేశ్వరి రాజకీయ రంగులు మార్చడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. టీడీపీ అధ్యక్షుడైన తన మరిది చంద్రబాబు కోసం, అది కూడా తెలంగాణాలో కాంగ్రెస్ తో జతకట్టిన బావ సారూప్య పార్టీ (టీడీపీ) కోసం ఆమె ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా కొమ్ముకాస్తున్నారని, ఇన్ని రంగులు మార్చగల ఆమె నైపుణ్యాన్ని ఏమని పిలవాలో తెలియడం లేదని అన్నారు.

బీజేపీలో ఎన్నాళ్లు ఉంటారో చెప్పగలరా పురందేశ్వరి? : ప్రస్తుత బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గతంలో టీడీపీలో ఎన్నాళ్లు ఉన్నారో, కాంగ్రెస్ కు ఎందుకు వెళ్లారో, కాంగ్రెస్ నుంచి బయటకు ఎందుకు వచ్చారో, బీజేపీలో ఎందుకు చేరారో అన్న ఏ ఒక్క ప్రశ్నకూ ఆమె వద్ద సమాధానం చెప్పలేకపోయారని, కనీసం ఇప్పుడున్న బీజేపీలోనైనా ఎంతకాలం ఉంటారో ధైర్యంగా చెప్పగలరా అని విజయసాయి రెడ్డి ప్రశ్నించారు.

**సెలెక్టివ్ అటెన్షన్ అనే మానసిక భ్రాంతిలో ఉన్న పురందేశ్వరి :** పురందేశ్వరి సెలెక్టివ్ అటెన్షన్ అనే మానసిన భ్రాంతిలో ఉన్నట్లు అనిపిస్తోందని, తనకు కావాల్సిన వాటినే నమ్ముతున్నారని, కళ్లముందు వాస్తవం స్పష్టంగా కనిపిస్తున్నా పట్టించుకోవడం లేదని విజయసాయి రెడ్డి అన్నారు. ఆమె దృష్టంగా బావ సారూప్య పార్టీ, తన కుటుంబానికి మేలు చేయడం మీదనేనని అన్నారు. పచ్చ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిర్ధారించుకోకుండా రిపీట్ చేయడం సెలెక్టివ్ అటెన్షన్ లక్షణమేనని అన్నారు. చంద్రబాబుపై లిక్కర్ స్కాం ఆధారాలు **పురందేశ్వరి సీఐడీకి అందజేయాలి :** చంద్రబాబు ఏ–3గా కేసు నమోదైన లిక్కర్ స్కాంపై తన దగ్గర ఉన్నాయంటున్న ఆధారాలను పురందేశ్వరి దర్యాప్తు సంస్థ సీఐడీకి అందజేయాలని విజయసాయి రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి తప్పుడు సమాచారంతో తమపై బురద జల్లడం సరికాదని అన్నారు. వాస్తవాలు బయటపడాలంటే సాక్షిగా తన వాంగ్మూలం ఇచ్చి నిందితులకు శిక్ష పడేలా చేయాలని అన్నారు.

**దీనమైన స్థితిలో టీడీపీ :** అనుకుల మీడియా పెద్దలు, సొంత సామాజిక వర్గ హితులు, ఇతర పార్టీల్లోని స్లీపర్ సెల్స్ ప్రయోజనాల కోసమే తెలంగాణాలో టీడీపీ పోటీ నుంచి తప్పుకుందని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ విధానాన్ని జెండా పీకేయడం అని ఎందుకు అనకూడదో బాకా మీడియా క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఏపీలో కూడా మిత్రపక్షాలకు సీట్లు పంచాల్సి ఉండడంతో టీడీపీ 100 స్థానాల్లో కూడా పోటీ చేసే పరిస్థితి కనిపిన్నారు.

## కృష్ణాజలాల పునఃపంపిణీ, రాష్ట్రంలో కరువు పరిస్థితులపై
# 20, 21 తేదిలో విజయవాడలో సీపీఐ 30 గంటల దీక్ష

● అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, రైతు సంఘాలను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడి
● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న కృష్ణాజలాల పునఃపంపిణీ గెజిట్ నోటిఫికేషన్కు వ్యతిరేకంగా రాష్ట్రంలో కరువు పరిస్థితులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఈ నెల 20, 21 తేదిలలో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో 30 గంటల నిరసన దీక్ష చేయనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక చుట్టుగుంటలోని చంద్రం బిల్డింగ్ నుంచి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జూమ్ పద్ధతిలో నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. అనంతరం రామకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరువు పరిస్థితులు దారుణంగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. 440 మండలాల్లో కరువు తాండవిస్తుంటే కేవలం 103 మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిందన్నారు. జగన్ ప్రభుత్వం కరువు పరిస్థితిపై కేంద్రానికి నివేదిక పంపించలేదన్నారు. కేంద్ర బృందాలను ఆహ్వానించి కరువు పరిస్థితిని కేంద్రం దృష్టికి తీసురాలేదని మండిపడ్డారు. ఆయకట్టు ప్రాంతాలలో కూడా సాగునీరు లేక లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రకాల రైతు రుణాలను మాఫి చేసి ఆదుకోవాలని కోరారు. వలసల నివారణకు గ్రామీణ ఉపాధి హామి పనులను తక్షణం ప్రాంభించాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితిపై రాష్ట్ర మంత్రులు, వైసీపీ నాయకులు నోరెత్తకపోవటం దారుణం అన్నారు.

కృష్ణానది జలాల పునఃపంపిణీపై కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవటాన్ని రామకృష్ణ తప్పుబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ఎన్నికల్లో లబ్ధిపొందటానికి చేసిన కుట్ర కృష్ణాజలాల పునఃపంపిణీ అంశాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. కర్నాటక ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు బీజేపీ ఆనాడు ఎగువ భద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి రూ.5,300 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నవంబరు 20, 21 తేదిలలో 30 గంటల నరసన దీక్షలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. 21వ తేది అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరై మద్దతు ప్రకటించనున్నట్లు తెలిపారు.

మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: ఈ నెల 17, 18, 19తేదిలలో నంద్యాలలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన మహాధర్నా సందర్భంగా ఈ నెల 27, 28 తేదిలలో విజయవాడలో నిర్వహించతలపెట్టిన మహాధర్నాకు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజలతో పాటు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష వాహనంపై
# శ్రీ రాజమన్నార్ అలంకారంలో సిరుల తల్లి



తిరుపతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం అమ్మవారు శ్రీ రాజమన్నార్ అలంకారంలో చర్నాకోలు, దండం ధరించి కల్పవృక్ష వాహనంపై భక్తులను కటాక్షించారు. పాలకడలిని అమృతం కోసం మథించినవేళ లక్ష్మీదేవికి తోబుట్టువైంది కల్పవృక్షం. ఈ ఉదారదేవతావృక్షం అన్ని కోరికలనూ తీరుస్తుంది. ఖడ్గాన్ని, యోగదండాన్ని ధరించే గోపకిశోరుడిలా గోసంపదను పరిరక్షించే మంగళదేవత అలమేలుమంగ. మంగమ్మ పాదాలు కల్పతరువు చిగురును తలపిస్తున్నాయని అన్నమయ్య కీర్తించారు. కోర్కెలను ఈడేర్చే కల్పవృక్షంపై విహరిస్తున్న అలమేలుమంగ ఆశ్రీతభక్తులకు లేముల్ని తొలగించే పరిపూర్ణశక్తి. మధ్యాహ్నం 12.30 గంటల నుండి శ్రీ కృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో పసువు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్సేవ వైభవంగా జరగనుంది. అలాగే రాత్ర 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు హనుమంత వాహనంపై భక్తులను కటాక్షించనున్నారు. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, జేఈవో వీర్రబహ్మం దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, విఎస్వో బాలి రెడ్డి, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, గణేష్ పాల్గొన్నారు.

**కల్పవృక్ష వాహన సేవలో ఆధ్యాత్మిక పుస్తకాల ఆవిష్కరణ**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం జరిగిన కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను టీటీడీ జేఈవో శ్రీ వీర్రబహ్మం ఆవిష్కరించారు. శ్రీ వేంకటేశ్వర సుచిత్ర సుప్రభాతం (ఇంగ్లీష్, హిందీ) : తిరుమల శ్రీవారి ఆలయం తెరచినప్పటి నుండి జరిగే సేవలలో సుప్రభాత సేవ ఎంతో విశిష్టత మైనది. సుప్రభాత సేవలో ప్రతి శ్లోకం రామాయణంలోనిది. పరమాత్మను సుప్రభాతంతో మేల్కొల్పడం ఒక అద్భుత ఫలితాన్ని ఇచ్చే వైదిక కర్మ. ఎందుకంటే స్వామి వారిది మిగతా జీవుల నిద్ర కాదు, అది యోగనిద్ర. ప్రతిరోజు శ్రీవారి ఆలయంలో పఠింపబడే ఈ సుప్రభాతాన్ని నేటి బాలబాలికలకు, యువకులకు అర్థమయ్యే రీతిలో ఆకర్షణీయమైన తైలవర్ణ చిత్రాలతో తాత్పర్య సహితంగా టీటీడీ ఇంగ్లీష్, హిందీ భాషల్లో అందిస్తున్నది.

**తిరుమల శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా దీపావళి ఆస్థానం**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ అర్చకులు, తిరుమల జీయంగార్లు, టీటీడీ ఉన్నతాధికారుల సమక్షంలో బంగారువాకిలి చెంత ఆగమోక్తంగా ఆస్థాన వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా 'దీపావళి ఆస్థానాన్ని' శాస్త్రోక్తంగా నిర్వహించిట్లు తెలిపారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్టు చెప్పారు. ఈ దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఛైర్మన్ ఆకాంక్షించారు. అంతకు ముందు ఆలయంలో మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన పట్టు వస్త్రాలు సమర్పించి రూపాయి హారతి, ప్రత్యేక హారతులను నివేదించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. ఈ ఆస్థానంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, డిఎల్ ఓ వీర్రాజు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఎస్ ఈ –2 జగదీశ్వర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, విజివో నంద కిషోర్, పేష్కార్ శ్రీహరి, ఫార్పతేధార్ ఉమా మహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శన**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన ఆదివారం ఉదయం ముత్యపుపందిరి వాహనసేవలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాబృందాలు చక్కటి ప్రదర్శనలిచ్చాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12 కళాబృందాల్లో కళాకారులు సంగీత, నృత్య ప్రదర్శనలతో అలరించారు. తిరుపతి ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులు పలు అన్నమయ్య సంకీర్తనలకు చక్కటి నృత్య ప్రదర్శన చేశారు. కూచిపూడికి చెందిన శ్రీ వైష్ణవి నృత్యాలయం కళాకారులు కూచిపూడి నృత్యం, చెన్నైకి చెందిన నృత్యగిరి పాఠశాల కళాకారులు శ్రీ చాముండేశ్వరి పాహిమాం అంశాన్ని నృత్యప్రదర్శనతో కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించారు.



# ప్రపంచకప్‌లో భారత్ జైత్రయాత్ర

## వరుస విజయాలతో దూకుడు

## అజేయంగా నిలిచి నయా రికార్డ్

స్వదేశంలో జరుగుతున్న ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో టీమ్ ఇండియా జైత్ర యాత్ర కొనసాగుతోంది. పసికూనలుగా భావిస్తున్న జట్లపైనే కాకుండా అగ్ర శ్రేణి జట్లపై కూడా విజయాలతో భారత జట్టు ప్రస్థానం అప్రతిహతంగా సాగిపోతోంది. ఈ దఫా పది జట్లతో లీగ్ ప్రాతిపదికన నిర్వహించిన టోర్నమెంట్‌లో ప్రతి జట్టు తొమ్మిది మ్యాచ్‌లు ఆడాయి. బెంగళూరులో భారత్– నెదర్లాండ్స్ మ్యాచ్ లీగ్ దశ ఆదివారం ముగిసింది. అయిదు సార్లు ప్రపంచ చాంపియన్ ఆస్ట్రేలియాతో మొదలైన భారత జైత్రయాత్ర నెదర్లాండ్స్ వరకు నిరాటంకంగా సాగింది. లీగ్ దశలో భారత్ ఆడిన తొమ్మిది మ్యాచ్‌లు అన్నీ ఏకపక్షంగా సాగాయంటే ఈ టోర్నమెంట్‌లో భారత్ దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒకసారి భారత్ మ్యాచ్‌లు అవలోకనం చేసుకుంటే...

వన్డే వరల్డ్ కప్ చరిత్రలో అరుదైన ఒక రికార్డును భారత్ నమోదు చేసింది. ఈ టోర్నీలో మొత్తం పది జట్లు పాల్గొనగా రౌండ్ రాబిన్ పద్ధతిలో మ్యాచులు జరిగాయి. ఒక్కో జట్టు మిగతా 9 టీమ్‌లతో మ్యాచులు ఆడాయి. అయితే అన్ని మ్యాచ్‌లలోను టీమిండియా గెలుపొందింది. వన్డే ప్రపంచ కప్ చరిత్రలో ఇలా భారత్ వరుసగా ఒక ఎడిషన్‌లో 9 మ్యాచ్‌లు గెలవడం ఇదే తొలిసారి. అంతకుముందు 2003 టోర్నీలో భారత్ వరుసగా 8 మ్యాచ్‌లలో గెలిచింది. మొత్తంగా ఈ జాబితాలో ఆస్ట్రేలియా తొలి స్థానంలో ఉంది. 2003, 2007 టోర్నీల్లో వరుసగా 11 మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ఓటమి అనేది ఎరగకుండా కప్పును సొంతం చేసుకుంది. ఒక ఎడిషన్‌లో వరుసగా అత్యధిక విజయాలు సాధించిన జట్ల జాబితాలో ఐదవ స్థానంలో న్యూజిలాండ్ ఉంది. 2015 ఎడిషన్‌లో కివీస్ వరుసగా 8 మ్యాచ్‌లలో గెలిచింది. ఇక ప్రస్తుతం 9 వరుస విజయాలతో ఉన్న భారత్ దానిని 11గా మార్చి మూడవ వరల్డ్ కప్‌ను సొంతం చేసుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఆస్ట్రేలియా రికార్డును సమం చేసి కప్పు గెలవాలని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. టోర్నీలో భాగంగా ఈ నెల 15, 16 తేదీల్లో సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి సెమీస్‌లో భారత్– న్యూజిలాండ్, రెండవ సెమీస్‌లో దక్షిణాఫ్రికా– ఆస్ట్రేలియా తలపడతాయి. వాటిలో గెలిచిన జట్లు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. 19న జరిగే తుది పోరుతో ఈ ఎడిషన్ విజేత ఎవరో తేలిపోనుంది.

### తొలి మ్యాచ్ ఆస్ట్రేలియాతో



ఈ టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై ఆరు వికెట్లతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 199 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం భారత్ 41.2 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. 1999 తరువాత ఆస్ట్రేలియాను ప్రపంచ కప్ టోర్నమెంట్ మొదటి మ్యాచ్‌లోనే భారత్ ఓడించింది. కేఎల్ రాహుల్ (97 నాటౌట్) విరాట్ కోహ్లీ (85) పరుగులతో భారత్‌కు విజయం అందించారు.

### అఫ్గాన్‌పైన అలవోకగానే...



ఈ టోర్నమెంట్‌లో అద్భుతాలు సృష్టించిన అఫ్గానిస్తాన్‌పైనా భారత్ సునాయాస విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో భారత్ గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లు నష్టపోయి 272 పరుగులు చేసింది. అనంతరం టీమిండియా కేవలం 35 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయం అందుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ (131: 84 బంతుల్లో, 16 ఫోర్లు, ఐదు సిక్సర్లు)తో విధ్వంసం సృష్టించాడు. చేజ్ మాస్టర్ విరాట్ కోహ్లీ (55 నాటౌట్: 56 బంతుల్లో, ఆరు ఫోర్లు) అర్థ శతకం సాధించాడు.

### చిరకాల ప్రత్యర్థి చిత్తు



టోర్నమెంట్‌లో దాయాదుల పోరులో టీమిండియా మరొక సారి పాక్‌ను చిత్తు చేసింది. గత 7 వన్డే ప్రపంచ కప్ మ్యాచ్‌లలో పాక్‌పై గెలిచిన భారత్ ఇప్పుడు కూడా అదే ఆనవాయతీ కొనసాగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ కనీసం 50 ఓవర్లు కూడా పూర్తిగా ఆడలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి 42.5 ఓవర్లలో 191 పరుగుల స్కోర్‌కే కుప్పకూలింది. పాక్ జట్టు కేవలం 36 పరుగులు జోడించి చివరి 8 వికెట్లు కోల్పోయింది. అనంతరం ఈ లక్ష్యాన్ని టీమిండియా సునాయాసంగా ఛేదించి మూడవ విజయం నమోదు చేసింది.

### బంగ్లాదేశ్‌పై పోరు



బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్ రోహిత్ సేన మరొక ఏకపక్ష విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో టాస్ గెలిచి బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 256 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు సునాయాసంగా ఛేదించింది. అద్భుత శతకంతో కోహ్లీ టీమిండియాకు మరొక విజయం అందించాడు. 97 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సులతో విరాట్ 103 పరుగులు చేశాడు. దీంతో టీమిండియా 41 ఓవరల్లో కేవలం మూడు వికెట్ల కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

### కివీస్‌కు చావు దెబ్బే



టోర్నమెంట్‌లో టీమిండియా జైత్రయాత్రకు న్యూజిలాండ్ కూడా బ్రేక్ వేయలేకపోయింది. అప్పటికి వరుస విజయాలు సాధించి మంచి ఊపు మీద ఉన్న కివీస్ జట్టులో మహా సంగ్రామంలో భారత్ వరుసగా అయిదవ విజయం నమోదు చేసింది. 2019 సెమీస్‌లో ఎదురైన పరాజయానికి టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం 274 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా మరి 12 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ కోహ్లీ 104 బంతుల్లో 8 ఫోర్లు 2 సిక్సులతో 95 పరుగులు చేసి టీమిండియాకు చిరస్మరణీయ విజయం అందించాడు.

### డిఫెండింగ్ చాంపియన్‌కు షాకే



స్కోరింగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌ను రోహిత్ సేన మట్టి కరిపించింది. బౌలర్లకు అనుకూలిస్తున్న పిచ్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. అనంతరం 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌ను భారత్ బౌలర్లు చుట్టేశారు. కేవలం 34.5 ఓవర్లలో 129 పరుగుల స్కోర్‌కే బ్రిటీష్ జట్టు కుప్పకూలింది. దీంతో 100 పరుగుల భారీ తేడాతో రోహిత్ సేన ఘన విజయం సాధించింది.

### లంకను సునాయసంగా దాటేసి...



ఈ టోర్నమెంట్‌లో శ్రీలంకపై ఏకంగా 302 పరుగుల భారీ తేడాతో భారత్ విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. అనంతరం శ్రీలంక 19.4 ఓవర్లలో 55 పరుగుల స్కోర్‌కు కుప్పకూలింది. దీంతో భారత్ వరుసగా ఏడవ మ్యాచ్‌లో విజయం సాధించింది.

### దక్షిణాఫ్రికాకు తప్పని ఓటమి



ఈ టోర్నమెంట్‌లో అత్యద్భుతంగా ఆడుతున్న దక్షిణాఫ్రికాను 243 పరుగుల తేడాతో టీమిండియా చిత్తు చేసింది. ఆ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 326 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం దక్షిణాఫ్రికా 27.1 ఓవర్లలో కేవలం 83 పరుగుల స్కోర్‌కే కుప్పకూలింది. కింగ్ విరాట్ కోహ్లీ (101 నాటౌట్: 121 బంతుల్లో, 10 ఫోర్లు) 49వ సెంచరీతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

### పాయింట్ల పట్టిక – ఏ స్థానంలో ఏ జట్టు

1. ఇండియా – 9 విజయాలు (+2.570)
2. దక్షిణాఫ్రికా – 7 విజయాలు (+ 1.261)
3. ఆస్ట్రేలియా – 7 విజయాలు (+ 0.841)
4. న్యూజిలాండ్ – 5 విజయాలు (+ 0.743)
5. పాకిస్తాన్ – 4 విజయాలు (– 0.199)
6. ఆఫ్ఘనిస్తాన్ – 4 విజయాలు (– 0.336)
7. ఇంగ్లండ్ – 3 విజయాలు (– 0.572)
8. బంగ్లాదేశ్ – 3 విజయాలు (– 1.087)
9. శ్రీలంక – 2 విజయాలు (– 1.419)
10. నెదర్లాండ్స్ – 2 విజయాలు (– 1.825)

### నెదర్లాండ్స్‌పైనా అదే ఊపు... అదే గెలుపు



ఈ టోర్నమెంట్‌లో అప్రతిమత విజయాలతో దూసుకుపోతున్న భారత్ మరొక ఘన విజయాన్ని ఖాతాలో వేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన నెదర్లాండ్స్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు శ్రేయస్ అయ్యర్, రాహుల్ శతకాలు చేయడంతో నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 410 పరుగుల భారీ స్కోరు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ 47.5 ఓవర్లలో 250 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో టీమిండియా 160 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

## సెమీస్‌లో కాలుపెట్టాక రోహిత్ శర్మ కీలక వ్యాఖ్య




బెంగళూరు : ఆదివారం నెదర్లాండ్స్‌పై గెలుపుతో వరుస విజయాల పరంపరను కొనసాగిస్తూ టీమిండియా వరల్డ్ కప్ టోర్నమెంట్ సెమీ ఫైనల్‌లో కాలు పెట్టింది. లీగ్ దశలో ఓటమి అనేదే లేకుండా నాకౌట్‌కు జట్టు చేరింది. శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ శతకాలు, విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్ అర్ధ శతకాలతో ఆదివారం మ్యాచ్‌లో భారత్ సునాయసంగా విజయ తీరాలకు చేరింది. కానీ, లీగ్ దశలో టీమ్ ఆట తీరుపై కెప్టెన్ రోహిత్ శర్మ మురిసిపోయాడు. క్రీడాకారులు అద్భుతంగా రాణించారంటూ అతను పొగడ్తల్లో ముంచెత్తాడు. 'టోర్నమెంట్ మొదలైన నాటి నుంచీ ఒక్కొక్క గేమ్ ఆడుకుంటూ వెళ్లాం. ఇది సుదీర్ఘ టోర్నమెంట్ కనుక మొత్తం టోర్నమెంట్ గురించి ఒకేసారి ఆలోచించకుండా ఆడే మ్యాచ్‌పైనే ప్రధానంగా దృష్టి పెట్టాం. విజయం కోసం పోరాడాం. టీమ్ సభ్యులు ప్రతి ఒక్కరూ ఇదే చేశారు. పలు మైదానాల్లో, వివిధ ప్రత్యర్థులతో మ్యాచ్‌లు ఉన్నప్పుడు సందర్భానికి తగినట్లు మనల్ని మనం మలచుకోవలసి ఉంటుంది. మేము సరిగ్గా ఇదే చేశాం. ఇలా ఆడిన 9 మ్యాచ్‌లలోను గెలవడం ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. న్యూజిలాండ్ మ్యాచ్‌లోనూ మేము చక్కని ప్రదర్శన ఇచ్చాం. అది టీమ్‌కు శుభసూచకం. ప్రతి ఒక్కరు తమ బాధ్యత నెరవేరుస్తూ టీమ్ కోసం శ్రమించారు. తొలి నాలుగు మ్యాచ్‌లను ఛేదనతో ప్రారంభించాక, తదుపరి మ్యాచ్‌లలో బ్యాటర్లు అద్భుత స్కోరు చేసి ఆపై బాధ్యతను సీమర్లు, స్పిన్నర్లకు అందించారు. ఇక డ్రెస్సింగ్ రూమ్ వాతావరణంలో ఉత్సాహం తొణికిస లాడాలంటే మైదానంలో మంచి ఫలితాలు రాబట్టాలి. మా నుంచి అభిమానులు అత్యద్భుత ప్రదర్శన ఆశిస్తున్నా, ఆ ఆలోచనలన్నీ పక్కన పెట్టి ఆటపైనే దృష్టి పెట్టాలనుకున్నాం. అదే చేశాం' అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

## ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి

# డాషింగ్ ఓపెనర్ సెహ్వాగ్





- ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ముగ్గురు క్రికెటర్లు
- వీరేంద్ర సెహ్వాగ్, డయానా ఎడుల్జీ, అరవింద డిసిల్వాలకు చోటు
- ఇప్పటి వరకు 9 మంది భారత క్రికెటర్లకు చోటు

దుబాయి : టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) హాల్ ఆఫ్ ఫేమ్‌లో ఈ నజఫ్‌గఢ్ నవాబుకు చోటు దక్కింది. వీరేంద్ర సెహ్వాగ్‌తో పాటు భారత మాజీ మహిళా క్రికెటర్ డయానా ఎడుల్జీ, శ్రీలంక దిగ్గజం అరవింద డిసిల్వాలకు ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో స్థానం దక్కింది. ఈ విషయాన్ని ఐసీసీ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించింది. టీ20 క్రికెట్ ఇంకా పురుడు పోసుకోక ముందే తన ఆటతీరుతో క్రికెట్ ప్రేమికులకు ఆ మజా పంచినవాడు వీరేంద్ర సెహ్వాగ్. ఎదుట ఉన్నది ఎంతటి బౌలరైనా లెక్క చేయకుండా 90 పైచిలుకు స్ట్రైక్ రేటుతో బ్యాటింగ్ చేయడం ఒక్క నజఫ్‌గఢ్ నవాబుకే చెల్లింది. టీమిండియా 2007 టీ20 ప్రపంచ కప్‌తో పాటు 2011 ప్రపంచ కప్ సాధించిందంటే అందులో ఈ డాషింగ్ ఓపెనర్ పాత్ర ఎంతో కీలకం. 1999 నుంచి 2013 మధ్య 104 టెస్ట్ మ్యాచ్‌లు, 251 వన్డే మ్యాచ్‌లు, 19 టీ20 మ్యాచ్‌లలో వీరేంద్ర సెహ్వాగ్ టీమిండియాకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్ట్ మ్యాచ్‌లలో10,441 పరుగులు, వన్డే మ్యాచ్‌లలో 7,929 పరుగులు, టీ20 మ్యాచ్‌లలో 271 పరుగులు సాధించాడు. టెస్ట్ మ్యాచ్‌లలో 23 సెంచరీలు చేసిన సెహ్వాగ్ ఆరు డబుల్ సెంచరీలు చేశాడు. ఒక ట్రిపుల్ సెంచరీ కూడా సెహ్వాగ్ పేరు మీద ఉంది. ఇక వన్డే మ్యాచ్‌లలో 15 సెంచరీలు చేసిన వీరూ ఒక డబుల్ సెంచరీ కూడా బాదేశాడు. జట్టు అవసరాల కోసం అప్పుడప్పుడూ ఆఫ్ స్పిన్నర్ పాత్ర పోషిస్తూ వచ్చిన సెహ్వాగ్ టెస్ట్ మ్యాచ్‌లలో 40, వన్డే మ్యాచ్‌లలో 96 వికెట్లు పడగొట్టాడు. మరొక వైపు, మహిళలు క్రికెట్ గురించి కనీసం కలలో కూడా ఊహించని సమయంలోనే డయానా ఎడుల్జీ ఇండియాకు ఆడుతూ అద్భుత ప్రదర్శన చేశారు. 1976 నుంచి 1993 వరకు టీమిండియాకు ప్రాతినిధ్యం వహించిన డయానా ఎడుల్జీ తన అంతర్జాతీయ కెరీర్‌లో 109 వికెట్లు పడగొట్టారు. ఆమె తన ఆట తీరుతో అనేక మంది బాలికలు క్రికెట్ వైపుఆకర్షితులయ్యేలా చేశారు. క్రికెటర్ కావాలని యువత కలలు కనేందుకు ఆమె కారణమయ్యారు. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్న తొలి భారతీయ మహిళా క్రికెటర్‌గా డయానా రికార్డు సృష్టించారు. శ్రీలంక క్రికెట్‌లో తొలి సూపర్ స్టార్‌గా పేరొందిన అరవింద డిసిల్వా సైతం ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్నారు. వన్డే క్రికెట్‌కు పవర్ హిట్టింగ్ పరిచయం చేసిన డిసిల్వా శ్రీలంకకు 93 టెస్ట్ మ్యాచ్‌లు, 308 వన్డే మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించారు. తన అంతర్జాతీయ క్రికెట్‌లో 15645 పరుగులు చేసిన డిసిల్వా కెరీర్‌లో 31 సెంచరీలు, 86 హాఫ్ సెంచరీలు సాధించారు.అతను 135 వికెట్లు కూడా పడగొట్టాడు.

# రోహిత్ వంటి ఆటగాడు మరొకరు లేరు

- హిట్ మ్యాన్‌పై పాక్ దిగ్గజం అక్తర్ ప్రశంసలు
- కోహ్లి, కేన్ వంటి ఆటగాళ్లు ఉన్నా రోహిత్ ప్రత్యేకం
- రోహిత్ దెబ్బకు ప్రత్యర్థి బౌలర్లు వెనుకంజ
- హిట్ మ్యాన్‌ను కొనియాడిన వసీమ్ అక్రమ్






లాహోర్ : కెప్టెన్ రోహిత్ శర్మ వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో భారత జట్టును ముందు ఉండి నడిపిస్తున్నాడు. టోర్నీలో ఇప్పటికే 500 పైగా పరుగులు చేసిన హిట్ మ్యాన్ వరుసగా రెండు వరల్డ్ కప్ టోర్నమెంట్‌లలో 500 పైగా పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డ్ క్రియేట్ చేశాడు. ఎటువంటి పిచ్ మీదైనా సరే, బౌలర్ ఎవరైనా సరే దూకుడుగా ఆడడమే లక్ష్యంగా రోహిత్ బ్యాటింగ్ చేస్తుంటాడు. జట్టు కోసం హిట్ మ్యాన్ నిస్వార్థంగా ఆడుతున్నాడంటూ పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ ఇప్పటికే రోహిత్ ఆటను కొనియాడాడు. భారత జట్టు వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఒక్కొక్క మ్యాచ్ ఆడుతున్న కొద్దీ టీమిండియాపై, రోహిత్ శర్మపై పాకిస్తాన్ మాజీలు ప్రశంసలు గుప్పిస్తున్నారు. టీమిండియా ప్రత్యర్థులపై ఆధిపత్యం చెలాయిస్తున్న తీరు గురించి వారు చర్చిస్తున్నారు. నెదర్లాండ్స్‌తో మ్యాచ్ అనంతరం పాక్ దిగ్గజ క్రికెటర్ వసీం అక్రమ్ రోహిత్ శర్మ వంటి ఆటగాడు మరొకరు లేరంటూ హిట్ మ్యాన్‌ను ప్రశంసల్లో ముంచెత్తాడు. 'రోహిత్ శర్మ వంటి ఆటగాడు మరొకరు లేరు. మనం కోహ్లి, విలియమ్సన్, రూట్, బాబర్ గురించి ఎప్పుడూ మాట్లాడుతుంటాం. కానీ రోహిత్ భిన్నమైన ఆటగాడు. అతను బ్యాటింగ్‌ను ఎంతో తేలికగా కనిపించేలా చేస్తాడు. పరిస్థితులు ఎలా ఉన్నా సరే, బౌలింగ్ అటాక్ ఎటువంటిదైనా సరే అతను అలవోకగా షాట్లు కొడతాడు. రోహిత్‌కు బంతి వేయాలంటే బౌలర్లు, ప్రత్యర్థులు తొలి బంతి నుంచే వెనుకడుగు వేస్తున్నారు' అని రోహిత్ ఆట తీరు గురించి వసీం అక్రమ్ గొప్పగా చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ అలవోకగా సిక్స్‌లు కొడుతున్న తీరుకు పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగా రోహిత్ రికార్డ్ క్రియేట్ చేశాడు. వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై డకౌట్ అయిన రోహిత్ శర్మ తరువాత అఫ్ఘాన్‌తో జరిగిన మ్యాచ్‌లో శతకం బాదాడు. పాకిస్తాన్ (86), ఇంగ్లాండ్‌లపై (87) హాఫ్ సెంచరీలు చేసిన హిట్ మ్యాన్ కొద్దిలో సెంచరీలు చేసే అవకాశం కోల్పోయాడు. అలాగే బంగ్లాదేశ్, న్యూజిలాండ్, సౌతాఫ్రికాతో మ్యాచ్‌లలో 40ల్లో ఔటయ్యాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో 54 బంతుల్లో 61 పరుగులు చేసిన రోహిత్ సుదీర్ఘ కాలం తరువాత బౌలింగ్ చేసి ఒక వికెట్ పడగొట్టాడు. 'ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో రోహిత్ మెల్లగా ఆడి ఉంటే ఐదు సెంచరీలు చేసేవాడు. కానీ అతను జట్టు కోసం నిస్వార్థంగా ఆడుతున్నాడు' అని షోయబ్ అక్తర్ ఇటీవలే ప్రశంసలు గుప్పించాడు.

# ఒకే ఒక్క మ్యాచ్‌తో పలు రికార్డులను చెరిపేసిన రోహిత్



- గంగూలీ రికార్డు బద్దలు, సచిన్ రికార్డు సమం!
- నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో 61 పరుగులు చేసిన రోహిత్
- ఆ ఘనత సాధించిన కెప్టెన్‌గా గంగూలీ రికార్డును అధిగమించిన టీమిండియా స్కిప్పర్
- ప్రపంచ కప్ టోర్నీలలో రెండుసార్లు 500 పైగా పరుగులు సాధించిన సచిన్‌తో సమానం
- ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా మరో రికార్డు

బెంగళూరు : నెదర్లాండ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్‌కు మరొక విజయాన్ని అందించి పెట్టిన టీమిండియా సారథి రోహిత్‌శర్మ పలు రికార్డులను తన పేర రాసుకున్నాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు 160 పరుగుల తేడాతో విజయం సాధించి ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో వరుసగా తొమ్మిదవ విజయం నమోదు చేసింది. రోహిత్ 54 బంతుల్లో 61 పరుగులు చేశాడు. దీనితో ఒక ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఇండియన్ కెప్టెన్‌గా సౌరవ్ గంగూలీ రికార్డును రోహిత్ బద్దలుగొట్టాడు. కెప్టెన్‌గా గంగూలీ 2003 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో 465 పరుగులు చేశాడు.

2019లో విరాట్ కోహ్లి 443, 1992లో మహమ్మద్ అజహరుద్దీన్ 332, 1983లో దేశానికి తొలి ప్రపంచ కప్ అందించిన కపిల్ దేవ్ 303 పరుగులు చేశారు. రోహిత్ శర్మ 500 పైగా పరుగులతో ఇప్పుడు వారిని వెనుకకు నెట్టేశాడు.

సచిన్ రికార్డు సమం

ప్రపంచ కప్ టోర్నమెంట్‌లలో రెండు సార్లు 500 పైగా పరుగులు సాధించిన రెండవ ఇండియన్‌గానూ రోహిత్ రికార్డులకు ఎక్కాడు.

ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్ రికార్డును రోహిత్ సమం చేశాడు. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లలో రెండు సార్లు 500 పైగా పరుగులు సాధించిన రికార్డు ఇప్పటి వరకు టెండూల్కర్ పేరున ఉండగా ఇప్పుడు అతని సరసన రోహిత్ చేరాడు. సచిన్ 1996, 2003 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లలో ఆ ఘనత సాధించగా, రోహిత్ 2019 ప్రపంచ కప్ టోర్నమెంట్‌తో పాటు ప్రస్తుత ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఆ ఘనత అందుకున్నాడు. వరుస ప్రపంచ కప్ టోర్నమెంట్‌లలో ఆ ఘనత అందుకున్న తొలి క్రికెటర్‌గా మరొక రికార్డును సొంతం చేసుకున్నాడు రోహిత్ శర్మ.

వన్డేల్లో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు

వన్డేల్లో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన మరొక రికార్డు కూడా టీమిండియా సారథి వశమైంది. ఇప్పటి వరకు ఆ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరున ఉంది. 2015లో ఆ సౌతాఫ్రికా స్టార్ 58 సిక్సర్లు బాదాడు. నెదర్లాండ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో మరి రెండు సిక్సర్లు బాదిన రోహిత్ ఆ రికార్డును అధిగమించాడు. అంతే కాదు. ఈ ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఇప్పటి వరకు 503 పరుగులతో అత్యధిక పరుగుల వీరుడిగా రోహిత్ కొనసాగుతున్నాడు.

## కివీస్‌తో సెమీస్ కోసం ముంబయికి

# టీమిండియా ఆటగాళ్లు



ముంబయి : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టీమిండియా సెమీఫైనల్ చేరుకోవడం విదితమే. బుధవారం (15న) జరిగే తొలి సెమీఫైనల్‌లో రోహిత్ సేన న్యూజిలాండ్‌తో తలపడనున్నది. ఈ మ్యాచ్‌కు ముంబయిలోని వాంఖెడే స్టేడియం వేదికగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో, టీమిండియా సోమవారం ముంబయి చేరుకుంది. ఆటగాళ్లు విమానాశ్రయం నుంచి నేరుగా ప్రత్యేక బస్సులో తమకు కేటాయించిన హోటల్‌కు వెళ్లిపోయారు. ఈ మెగా టోర్నీ లీగ్ దశలో టీమిండియా రికార్డు స్థాయిలో మొత్తం 9 మ్యాచ్‌లలో గెలిచింది. తద్వారా 18 పాయింట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్ 9 మ్యాచ్‌లలో 5 విజయాలు నమోదు చేసింది. తద్వారా నాలుగవ స్థానంలో నిలిచి సెమీస్ బెర్తు దక్కించుకుంది. వరల్డ్ కప్ టోర్నీ లీగ్ దశలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్‌లో ఆడతాయి. అగ్ర స్థానంలో నిలిచిన జట్టు నాలుగవ స్థానంలో నిలిచిన జట్టుతో, రెండవ స్థానంలో నిలిచిన జట్టు మూడవ స్థానంలో ఉన్న జట్టుతో సెమీస్ మ్యాచ్‌లు ఆడతాయి. 16న జరిగే రెండవ సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా తలపడనున్నాయి.

# నెదర్లాండ్స్ ఆటగాడికి కోహ్లి గిఫ్ట్



బెంగళూరు : టీమిండియా, నెదర్లాండ్స్ జట్ల మధ్య ఆదివారం వరల్డ్ కప్ చివరి లీగ్ మ్యాచ్ జరిగిన సంగతి విదితమే. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ పోరులో టీమిండియా 160 పరుగుల తేడాతో నెగ్గింది. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లి అర్ధ సెంచరీ సాధించడమే కాదు, బౌలింగ్ చేసి ఒక వికెట్ కూడా తీశాడు. కాగా, మ్యాచ్ ముగిసిన తరువాత మైదానంలో ఆసక్తికర దృశ్యం కనిపించింది. నెదర్లాండ్స్ ఆటగాడు రైలోఫ్ వాన్ డెర్ మెర్వ్‌కు కోహ్లి ఒక కానుక ఇచ్చాడు. తన సంతకంతో కూడిన జెర్సీని వాన్ డెర్ మెర్వ్‌కు అతను బహూకరించాడు. కోహ్లి జెర్సీని గిఫ్ట్‌గా అందుకున్న ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ మురిసిపోయాడు. కోహ్లికి అతను కృతజ్ఞతలు తెలిపాడు. వాన్ డెర్ మెర్వ్ గతంలో దక్షిణాఫ్రికా జట్టు తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. ఆ తరువాత అవకాశాలు తగ్గడంతో అతను నెదర్లాండ్స్ తరపున ఆడుతున్నాడు.

## వరల్డ్ కప్ ఘోర వైఫల్యం తరువాత

# ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం




లండన్ : వన్డే వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగు పెట్టిన ఇంగ్లండ్ జట్టు తన దారుణ ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. ఎంతో బలంగా కనిపించిన జట్టు వరుస ఓటములతో పసికూనల కన్నా దారుణంగా ఆడింది. లీగ్ దశలో 9 మ్యాచ్‌లలో కేవలం 3 మ్యాచ్‌లలో విజయం సాధించి 6 గేమ్‌లలో ఓటమిపాలైంది. తద్వారా టోర్నీ నుంచి ఇంగ్లండ్ ఘోర పరాభవంతో నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఇసిబి) కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల వెస్టిండీస్ పర్యటనకు ఇంగ్లండ్ జట్టు వెళ్లనున్నది. ఆ టూర్‌కు సీనియర్లను పక్కన పెట్టిన సెలెక్టర్లు యువతకు పెద్ద పీట వేశారు. జానీ బెయిర్‌స్టో, జో రూట్, డేవిడ్ మలన్ వంటి సీనియర్లపై వేటు వేసింది. మోకాలికి సర్జరీ చేయించుకోబోతున్న బెన్ స్టోక్స్‌ను కూడా జట్టు నుంచి తప్పించింది. మరి ఏడు నెలల్లో టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ ఉన్న నేపథ్యంలో, విండీస్ సీరీస్‌కు యువ క్రికెటర్లకు అవకాశం కల్పించింది. జోస్ బట్లర్ కెప్టెన్సీలో వన్డే, టీ20 జట్లను ప్రకటించింది.వన్డే జట్టు: జోస్ బట్లర్ (కెప్టెన్), జాక్ క్రాలే, సామ్ కరన్, బెన్ డకెట్, టామ్ హార్ట్లే, విల్ జాక్స్, హ్యారీ బ్రూక్, లివింగ్‌స్టోన్, ఓలీ పోప్, ఫిల్ సాల్ట్, జోష్ టంగ్, జాన్ టర్నర్, బ్రాడన్ కర్సే, రెహాన్ అహ్మద్, గస్ అట్కిన్సన్.

టీ20 జట్టు: జోస్ బట్లర్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, మొయిన్ అలీ, అట్కిన్సన్, హ్యారీ బ్రూక్, సామ్ కరన్, బెన్ డకెట్, విల్ జాక్స్, లివింగ్‌స్టోన్, టైమల్ మిల్స్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టంగ్, రీసే టాప్లే, జాన్ టర్నర్, క్రిస్ వోక్స్.

## ప్రపంచ కప్ టోర్నీలో విజయవంతమైన

# స్పిన్నర్‌గా రవీంద్ర జడేజా



బెంగళూరు : ఈ ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో బంతితో ఇరగదీస్తున్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అరుదైన రికార్డు సాధించాడు. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో విజయవంతమైన ఇండియన్ స్పిన్నర్‌గా జడేజా రికార్డులకు ఎక్కాడు. ఆదివారం నెదర్లాండ్స్‌పై రెండు వికెట్లు తీసిన జడేజా ఈ ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఇప్పటి వరకు 16 వికెట్లు తీసుకున్నాడు. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో అతను 5 వికెట్లు సాధించాడు. 9 మ్యా,లలో 16 వికెట్లు సాధించిన జడేజా గతంలో అనిల్ కుంబ్లే సాధించిన రికార్డును తుడిచిపెట్టేశాడు. 1996 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో కుంబ్లే 15 వికెట్లు సాధించాడు. 2011 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో యువరాజ్ సింగ్ కూడా 15 వికెట్లు తీసుకోగా, ఈ ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో కుల్దీప్ యాదవ్ 14 వికెట్లు తీసుకుని జడేజా వెనుకే ఉన్నాడు.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
మంగళవారం
14 నవంబర్ 2023



సూర్య సినిమా

# ఈగల్ కాన్సెప్ట్ పోస్టర్



రవితేజ మోస్ట్ ఎవైటెడ్ ఇంటెన్స్ అండ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో సంక్రాంతి విడుదలకు సిద్ధమవుతోంది. సినిమా టీజర్ని విడుదల చేసి ప్రమోషన్స్ను ప్రారంభించి ఇప్పుడు దీపావళి పండగని పురస్కరించుకొని కాన్సెప్ట్ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ పోస్టర్ చాలా వైవిధ్యంగా, ఆసక్తికరంగా వుంది. పోస్టర్లో రవితేజ ఎప్పిరియన్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. పోస్టర్ కాన్సెప్ట్ సినిమా టైటిల్ ఈగల్ ని జస్టిఫికేట్ చేస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచుతోందనడంలో సందేహం లేదు. రవితేజ డిఫరెంట్ గెటప్స్, షేడ్స్, ఇంటెన్స్ స్క్రీన్ ప్రజెన్స్ తో అద్భుతంగా ఆలరించారు. అత్యుత్తమ సినిమా టోగ్రాఫర్లలో ఒకరైన కార్తీక్ ఘట్టమనేని తన అద్భుత మైన టేకింగ్తో డైరెక్షన్లో తన నైపుణ్యాన్ని చూపించారు.

# జోరుగా హుషారుగా సాంగ్



విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా పూజిత పొన్నాడ కథానాయిక. అను ప్రసాద్ దర్శకుడు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్పీ పతాకంపై నిరీష్ తిరువిధుల నిర్మిస్తున్నారు. యూత్ఫుల్ ఫ్యామిలీఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా రఫ్ఫా.. రఫ్ఫా.. రఫ్ఫాడిస్తే అనే పల్లవితో కొనసాగే ఎనర్జిటిక్ అండ్ ఎమోషనల్ సాంగ్ను ప్రముఖ కథానాయకుడు నేచురల్ స్టార్ నాని విడుదల చేశారు. రామజోగయ్య శాస్త్రి రచించిన ఈ పాటకు నకష్ అజీజ్ ఆలపించగా, సంగీత దర్శకుడు ప్రణీత్ బాణీలను అందించారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ యష్ మాస్టర్ నత్య దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా హీరో నాని మాట్లాడుతూ ఇప్పుడే సాంగ్, టీజర్ చూపించారు. సినిమాలో మంచి ఫన్ వైబ్ వుంది అన్నారు.

# 22న 'పవర్ ఆఫ్ సుబ్రమణ్యం'



హీరో సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్ సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్పై సుమంత్ జి నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి కావస్తోంది. సుధీర్ బాబుకు ఇది అత్యంత భారీ బడ్జెట్ మూవీ. ది రివోల్ట్ అనేది సినిమా ట్యాగ్లైన్. ఇప్పటివరకు సుధీర్ బాబు, సునీల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు, ది ఫస్ట్ ట్రిగ్గర్ అనే గ్లింప్స్ విడుదల చేసిన మేకర్స్ దీపావళికి కొత్త అప్డేట్తో వచ్చారు. నవంబర్ 22న 'పవర్ ఆఫ్ సుబ్రమణ్యం'ను విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. పోస్టర్లో సుధీర్ ఫెరోసియస్ అవతార్ లో కనిపించారు.

# 'హను-మాన్' నేడు విడుదల



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'హను-మాన్'. ట్యాలెంటెడ్ హీరో తేజ సజ్జా హీరోగా నటిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధంగా ఉంది. సినిమా థియేట్రికల్ విడుదలకు సరిగ్గా రెండు నెలల సమయం వుండగా మేకర్స్ కొత్త పాటకు సంబంధించిన అప్డేట్తో వచ్చారు. సూపర్ హీరో హనుమాన్ పాట బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 14న సాయంత్రం 5:04 గంటలకు విడుదల కానుంది. విజువల్ ప్రెజెంటేషన్ పరంగా ఇది ఎక్సయిటింగ్ ఫ్యాన్సీ నెంబర్ గా ఉంటుంది. సాంగ్ పోస్టర్లో తేజ సజ్జ షేడ్స్తో స్టైలిష్ అవతార్లో కనిపించారు. అతని నోటిలో క్రాకర్ వుంది. భుజంపై ఒక కోతి కూర్చుని ఉంది. పోస్టర్లో మాస్కు ధరిస్తూ కొందరు కనిపించారు. పోస్టర్లో పండుగ కళ ఉట్టిపడింది

# రజినీకాంత్ లాల్ సలామ్ టీజర్

ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. ఎన్నో మతాలు, కులాల వాళ్లు ఇక్కడ ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా ఆనందంగా జీవిస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో కొందరు స్వార్థ రాజకీయాలతో మనలో మనకు గొడవలు పెట్టారు. దీని వల్ల నష్టం జరిగింది. అయితే ఇలాంటి చెడు పరిమాణాల నుంచి ప్రజలను, దేశాలను కాపాడిన వారెందరో ఉన్నారు. అలాంటి ఓ హీరో మొయిద్దీన్ భాయ్. మంచి క్రికెటర్స్, ఫ్రెండ్స్ అయిన హిందూ, ముస్లిం యువకులు వారెంతగానో ప్రేమించే క్రికెట్ ఆటను మతం పేరుతో గొడవలు పడుతూ ఉంటే ఆ గొడవలను మొయిద్దీన్ భాయ్ ఎలా సర్దుబాటు చేశారు. ప్రజల మధ్య ఎలాంటి సఖ్యతను కుదిర్చారనేది తెలుసుకోవాలంటే లాల్ సలామ్ సినిమా చూడాల్సిందేనంటున్నారు లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు.





# సైంధవ్ ఫస్ట్ సింగిల్

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్మార్క్ చిత్రం సైంధవ్ 2024లో విడుదలవుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్టులో ఒకటి. వెరీ ట్యాలెంటెడ్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మేకర్స్ ఓ అప్డేట్ను అందించారు. నవంబర్ 21న సినిమా ఫస్ట్ సింగిల్-రాంగ్ యూసేజ్ని లాంచ్ ద్వారా మ్యూజికల్ జర్నీని కిక్ స్టార్ట్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. సాంగ్ పోస్టర్లో వెంకటేష్ డ్యాన్సర్లతో కలిసి మాస్ డ్యాన్స్ చేస్తున్నట్లు కనిపించారు. రాంగ్ యూసేజ్ సంతోష్ నారాయణన్ స్కోర్ చేసిన ఫుట్ ట్యాపింగ్ నంబర్ కానుంది. శైలేష్ కొలను, వెంకటేష్ని మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్లో ప్రెజెంట్ చేశారని ప్రశంసలు అందుకున్నారు.

# 'మంగళవారం' 45 నిమిషాల్లో ట్విస్టులు నెక్స్ట్ లెవల్లో ఉంటాయి

యువ దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్ పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, ఎం సురేష్ వర్మతో కలిసి అజయ్ భూపతి 'ఎ' క్రియేటివ్ వర్క్స్ సంస్థ చిత్రాన్ని నిర్మించింది. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీ తేజ్, శ్రవణ్ రెడ్డి సినిమాలో ప్రధాన తారాగణం. నవంబర్ 17న నాలుగు భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా అజయ్ భూపతి మీడియాతో మాట్లాడారు. మంగళవారం చిత్రం ఐడియా ఎప్పుడు వచ్చిందనేది పర్టిక్యులర్ గా చెప్పలేను. మైండ్ లో చాలా ఐడియాలు రన్ అవుతూ ఉంటాయి. అయితే... 'మహాసముద్రం' చిత్రీకరణలో ఉండగా, మంగళవారం చేయాలని ఫిక్స్ అయ్యాను. మరొక కథపై మనసు వెళ్ళలేదు. ఇంతకు ముందు రెండు సినిమాల కంటే కథ రాసేటప్పుడు, తీసేటప్పుడు ఎక్కువ టెన్షన్ ఫీలయ్యా. కాంటెంపరరీ కథతో క్యారెక్టర్ బేస్డ్ సినిమాగా కమర్షియల్ విలువలతో తీశా. నెక్స్ట లెవల్ లో ఎండ్ అవుతుంది. ఇటువంటి సినిమాకు దర్శకత్వం వహించడం అంత సులభం కాదు. పాయల్ క్యారెక్టర్ చూసి ప్రేక్షకులందరూ షాక్ అవుతారు. దాంతో పాటు భావోద్వేగాలు కూడా ఉంటాయి. జీవితంలో మళ్ళీ చేయలేనటువంటి పెర్ఫార్మన్స్ ఈ సినిమాలో చేసింది. నటీనటులతో పాటు సాంకేతిక నిపుణులు, మిగతా వాళ్ళు అందరినీ ఒక్క తాటిపైకి తీసుకు రావడానికి నాకు కొంచెం కష్టమైంది. కమర్షియల్ సినిమాలు ఒక మీటర్ మీద వెళతాయి కాబట్టి చేయడం కష్టం కాదు. కానీ, ఇటువంటి సినిమాలు తీయడం కష్టం.



# 'భీమా' దీపావళి స్పెషల్ పోస్టర్

మాచో స్టార్ గోపీచంద్ హీరోగా ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'భీమా'. సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీపావళి పండుగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ హై-బడ్జెట్ చిత్రం నుంచి గోపీచంద్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్లో ఉన్న కొత్త పోస్టర్ను విడుదల చేసారు. మేకర్స్. ఖాకీ దుస్తుల్లో షేడ్స్తో కనిపించారు గోపీచంద్. పోలీసు జీపు బానెట్పై కూర్చున్న గోపీచంద్ గూండాలను తాళ్లతో లాగుతున్నారు. పోలీసు ఆఫీసర్ గెటప్లో డ్యాషింగ్ గా కనిపిస్తున్నారు గోపీచంద్.



# 'పిండం' చిత్రీకరణ సమయంలో వింత అనుభవాలు



సినిమా చిత్రీకరణ ఎలా జరిగిందో తెలుసుకోవాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో ఉంటుంది. ముఖ్యంగా విభిన్న కథాంశంతో రూపొందే చిత్రాల పట్ల ఈ ఆసక్తి ప్రేక్షకుల్లో మరింత ఎక్కువ ఉంటుంది. అప్పట్లో మేకింగ్ వీడియో విడుదల చేసే ట్రెండ్ చిత్ర పరిశ్రమలో ఉండేది. కానీ కొన్నేళ్లుగా ఈ ట్రెండ్ తగ్గుతూ వచ్చింది. ఈమధ్య చిత్ర బృందాలు మేకింగ్ వీడియోలు విడుదల చేయడంలేదు. అయితే ఇప్పుడు 'పిండం' చిత్ర బృందం ఓ కొత్త ట్రెండ్ కి శ్రీకారం చుట్టింది. పిండం కథ ఎలా ఉండబోతుంది, చిత్రీకరణ ఎలా సాగింది అనే విషయాలను తెలుపుతూ 'బిహైండ్ ది సీన్స్' పేరుతో ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటిస్తున్న చిత్రం పిండం. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

## ఫ్యామిలీ స్టార్ నుంచి దీపావళి శుభాకాంక్షలతో పోస్టర్



స్టార్ హీరో విజయ్ దేవరకొండ కొత్త సినిమా ఫ్యామిలీ స్టార్ నుంచి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు మూవీ టీమ్. ఈ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనింగ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 54న సినిమా ఇది. ఫ్యామిలీ స్టార్ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమా నుంచి దీపావళి శుభాకాంక్షలతో కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ క్రాకర్స్ కాల్చుతూ దీపావళిని సెలబ్రేట్ చేసుకుంటున్నారు.

## గాలిపటాల పోటీ నేపథ్యంలో పతంగ్



ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్. ఎక్సాపీ స్టూడియోస్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్స్టాగ్రామ్ సన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు.

# కోట బొమ్మాళి పీఎస్ నుంచి టైటిల్ సాంగ్

కోట బొమ్మాళి పీఎస్ చిత్రం నుంచి విడుదలైన లింగి లింగి లింగిడి అంటూ సాగిన శ్రీకాకుళం మాస్ జానపద పాటకు కొన్ని కోట్ల వ్యూస్ లభించడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ గా మారి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఇటీవలే ఈ పాట 30 మిలియన్స్ వ్యూస్ ను పూర్తి చేసుకుంది. నవంబరు 24న వరల్డ్వైడ్గా విడుదల కానున్న ఈ చిత్రం సన్సేషనల్ చిత్రం నుంచి మరో సన్సేషన్ ల సాంగ్ కోట బొమ్మాళి టైటిల్ సాంగ్ను విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని కోట బొమ్మాళి గ్రామంలోని కోటమతల్లి సన్నిధానంలో ఈ టైటిల్ సాంగ్ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ వేడుకలో చిత్ర హీరో రాహుల్ విజయ్, హీరోయిన్ శివాని రాజశేఖర్, దర్శకుడు తేజ మార్ని,సహ నిర్మాత భాను ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.





# 'బ్రీత్' ట్రైలర్

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు పెద్ద కుమారుడైన నందమూరి జయకృష్ణ... బసవతారక రామ క్రియేషన్స్ పేరుతో నిర్మాణ సంస్థని ఏర్పాటు చేసి, తొలి చిత్రంగా తన తనయుడు చైతన్యకృష్ణని హీరోగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న సీట్ ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్'. వైద్యో నారాయణో హరి అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ళ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'బ్రీత్' టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్'బ్రీత్' ట్రైలర్ ని విడుదల చేశారు. ట్రైలర్.. షాక్, ఎక్సయిటింగ్ ఎలిమెంట్స్ తో సీట్ ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లర్ గా అలరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరుతారు. ఆ తరువాత హాస్పిటల్ లో చోటు చేసుకున్న సంఘటనలు చాలా గ్రిప్పింగ్ గా థ్రిల్లింగ్ గా వున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.